**విలేకరులు కావలెను**

కర్నూలు నుండి వెలువడుతున్న 'విజయ సారథి' తెలుగు దినపత్రికలో పనిచేయుటకు అనుభవం ఉన్న విలేకరులు కావలెను.. తెలుగు రాష్ట్రాలలోని అన్ని జిల్లాలు మరియు అన్ని మండల కేంద్రాలలో స్థానిక సమస్యలపై పోరాడేందుకు ఆసక్తి ఉన్న రిపోర్టర్లు వెంటనే సంప్రదించండి.. సెల్ నెం: 97003 70499

సీనియర్ జర్నలిస్ట్. ఎడిటర్: పి.వెంకటేశ్వర్లు



# విజయ సారథి

RNI / APTEL/2015/64956

తెలుగు దినపత్రిక



**టీవీ రిపోర్టర్లు కావలెను**

రెండు తెలుగు రాష్ట్రాలలో సంచలనం సృష్టిస్తున్న విజన్ టీవీలో రిపోర్టర్లు & వీడియో గ్రాఫర్లు, కెమెరామెన్లు కావలెను. ఆసక్తి ఉన్న వారు వెంటనే సం॥ సెల్ నెం: 97003 70499

యండి. పి.వెంకటేశ్వర్లు



చీఫ్‌ఎడిటర్: పేరపోగు వెంకటేశ్వర్లు | ఆదివారం 08-06-2025 | సంపుటి: 11 | సంచిక: 134 | పేజీలు: 8 | వెల: రూ 3-00

కర్నూలు, నంద్యాల, అనంతపురం, కడప, చిత్తూరు, తిరుపతి, ప్రకాశం, గుంటూరు, నెల్లూరు, విజయవాడ, విజయనగరం, తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి,శ్రీకాకుళం, కాకినాడ, విశాఖపట్నం, హైదరాబాద్.


## టీడీపీ నేతలకు అధినేత చంద్రబాబు కీలక ఆదేశాలు


అమరావతి: తెలుగు దేశం పార్టీ నేతలకు ఆ పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు కీలక ఆదేశాలు జారీ చేశారు. ఈ మేరకు టీడీపీ అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు పేరిట ఓ పత్రికా ప్రకటన విడుదల అయింది. ఇతర పార్టీల వారిని పార్టీలోకి తీసుకునే ముందు పార్టీ కేంద్ర కార్యాలయం



అనుమతి తీసుకోవాలని పల్లా ఆ ప్రకటనలో పేర్కొన్నారు. పార్టీలో చేరే వారి గురించి పూర్తిగా విచారించి.. కేంద్ర కార్యాలయం అనుమతి ఇచ్చిన తరువాత మాత్రమే తీసుకోవాలని స్పష్టం చేశారు. టీడీపీలో అన్ని హోదాల్లో ఉన్న నేతలు ఈ ఆదేశాలను పాటించాలని పల్లా శ్రీనివాస రావు కోరారు. టీడీపీ ఎమ్మెల్యేలకు చంద్రబాబు క్లాస్ టీడీపీ ఎమ్మెల్యేలకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు హెచ్చరికలు జారీ చేశారు. వన్ టైం ఎమ్మెల్యేలుగా మిగిలిపోవద్దని, పనితీరు మెరుగుపరుచుకోవాలని ఆదేశించారు. కూటమిపై ఎన్నో ఆశలతో ప్రజలు గెలిపించారని.. ఎమ్మెల్యేలు అందరూ అందుకు అనుగుణంగా నడుచుకోవాలన్నారు. శనివారం తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు, నేతలు, ఎమ్మెల్యేలతో అమరావతిలోని టీడీపీ కార్యాలయంలో సీఎం చంద్రబాబు టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజల్లో కూటమి ప్రభుత్వంపై నమ్మకాన్నిపెంచే విధంగా ఎమ్మెల్యేలు వ్యవహరించాలని కోరారు.

# కూటమి ప్రభుత్వంపై నమ్మకాన్ని పెంచుదాం

### ఎమ్మెల్యేలకు సీఎం చంద్రబాబు క్లాస్



అమరావతి: కూటమిపై ఎన్నో ఆశలతో ప్రజలు గెలిపించారని.. ఎమ్మెల్యేలు అందరూ అందుకు అనుగుణంగా నడుచుకోవాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి, తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు కోరారు. ప్రజలు అన్నీ గమనిస్తున్నారనే విషయాన్ని ఎమ్మెల్యేలు గుర్తుపెట్టుకోవాలని సీఎం చంద్రబాబు సూచించారు. వన్ టైం ఎమ్మెల్యేలుగా మిగిలిపోవద్దని, పనితీరు మెరుగుపరుచుకోవాలని ఆదేశించారు. ప్రజల్లో కూటమి ప్రభుత్వంపై నమ్మకాన్నిపెంచే విధంగా ఎమ్మెల్యేలు వ్యవహరించాలని కోరారు. ఇవాళ(శనివారం) తెలుగుదేశం కార్యకర్తలు, నేతలు, ఎమ్మెల్యేలతో అమరావతిలోని టీడీపీ కార్యాలయంలో సీఎం చంద్రబాబు టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు.ఎన్డీఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాదైనా సందర్భంగా జూన్ 12వ తేదీన అమరావతిలో 2 వేలమందితో ఓ కార్యక్రమం నిర్వహించాలని నిర్ణయం తీసుకున్నామని సీఎం చంద్రబాబు తెలిపారు. ఆ తర్వాత కూడా ఏపీవ్యాప్తంగా ఇలాంటి కార్యక్రమం చేపట్టాలని సీఎం చంద్రబాబు ఆదేశాలు జారీ చేశారు. ఆయా కార్యక్రమాల్లో ఎన్డీఏ ప్రభుత్వం ఏడాదిలో చేపట్టిన అభివృద్ధి పనుల గురించి ప్రజలకు వివరించాలని సూచించారు. ఎమ్మెల్యేలు ఎవరెవరు ఏం చేస్తున్నారనే సమాచారం తన దగ్గర ఉందని తెలిపారు. పార్టీ కార్యకర్తలు, నేతలు నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉండాలని ఆదేశించారు. ఎన్డీఏ కూటమి అధికారంలోకి వచ్చే నాటికి ఏపీలో ఉన్న పరిస్థితులు కూడా ప్రజలకు తెలియజేయాలని సీఎం చంద్రబాబు ఆదేశాలు జారీ చేశారు. 2024 జూన్‌కి ముందు రాష్ట్రం ఆర్థిక సంక్షోభంలో ఉందని గుర్తుచేశారు. తాను నాలుగోసారి సీఎం అయ్యానని.. కానీ ఇలాంటి పరిస్థితి ఎప్పుడు చూడలేదని వెల్లడించారు సీఎం చంద్రబాబు.అయినా ఏపీ ఆర్థిక పరిస్థితిని చక్కదిద్దే ప్రయత్నం చేస్తున్నామని సీఎం చంద్రబాబు వ్యాఖ్యానించారు. సంక్షేమం, అభివృద్ధిని కొనసాగిస్తున్నామని తెలిపారు. మనం రాష్ట్ర సంక్షేమం కోసం యజ్ఞం చేస్తుంటే రాక్షసులు కొంతమంది భగ్నం చేసేందుకు ప్రయత్నిస్తున్నారని మండిపడ్డారు. ఇలాంటి వారిని కంట్రోల్ చేయాల్సిన అవసరం ఉందని చెప్పుకొచ్చారు. ఏపీలో గతంలో గంజాయి విచ్చలవిడిగా లభ్యం అయ్యేదని.. ఇప్పుడు కంట్రోల్ చేస్తున్నామని అన్నారు. శాంతి భద్రతలు, గంజాయి, రౌడీయిజాన్ని నిర్దాక్షిణ్యంగా అణచి వేస్తామని.. ఎవరిని ఉపేక్షించే ప్రసక్తే లేదని హెచ్చరించారు. మహానాడు ఈసారి బాగా జరిగిందని చెప్పారు. వచ్చే నెల నాటికి అన్ని కమిటీలు, రాష్ట్ర కమిటీలను నియామకం పూర్తి చేస్తామని తెలిపారు. యోగా డేను జయప్రదం చేయాలని కోరారు. కార్యకర్తలు యోగా చేయడం వల్ల ఆరోగ్యం మెరుగవుతుందని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.

# మహిళలను కించపరిస్తే సహించం.. లోకేష్ స్ట్రాంగ్ వార్నింగ్



అమరావతి, జూన్ 7: అమరావతి దేవతల రాజధాని కాదు అది వేశ్యల రాజధాని అంటూ సాక్షి టీవీ జర్నలిస్టు చేసిన వ్యాఖ్యలను మంత్రి నారా లోకేష్ తీవ్రంగా తప్పుబట్టారు. అమరావతి మహిళలను ఉద్దేశించి సాక్షి మీడియాలో వచ్చిన వార్తలపై సామాజిక మాధ్యమం ఎక్స్ వేదికగా మంత్రి స్పందించారు. రాజధాని మహిళలను అవమానిస్తే కాలగర్భంలో కలిసిపోవడం ఖాయమంటూ హెచ్చరించారు. మహిళలను ఇంత ఘోరంగా అవమానిస్తారా అంటూ విరుచుకుపడ్డారు. అమరావతి ముమ్మాటికీ దేవతల రాజధానే అంటూ మంత్రి లోకేష్ స్పష్టం చేశారు.మహిళలను అవమానించిన వారు కాలగర్భంలో కలిసిపోవడం ఖాయమన్నారు. మహిళలను ఇంత ఘోరంగా మీడియా సాక్షిలో అవమానిస్తారా జగన్ అంటూ ప్రశ్నించారు. అమ్మల ఆత్మాభిమానం మీద, అమరావతి మీద విద్వేషంతో చేస్తున్న అసత్య ప్రచారం దిగజారుడుతనానికి పరాకాష్ట అంటూ వ్యాఖ్యలు చేశారు. ఆకాశంపై ఉమ్మేయాలనుకుంటే, అది మీ మీదే పడుతుందన్నారు. అమరావతిపై విషం చిమ్మాలనుకుంటే అది తాడేపల్లి ప్యాలెస్‌లో పడుతుందని తెలిపారు. అమరావతి ముమ్మాటికీ దేవతల రాజధానే అంటూ మరోసారి స్పష్టం చేశారు. భూములను త్యాగాలు చేసిన అమ్మల అమరావతి అని అన్నారు. మూడు రాజధానుల కపట కుట్ర పొత్తిళ్లలో తంతుంటే, జై అమరావతి అని నినదించిన శాంతమూర్తుల పవిత్ర భూమి రాజధాని అని చెప్పుకొచ్చారు.జగన్ అనే సైతాన్‌ను తరిమేసిన అన్ని మతాల దేవతలు, దేవుళ్లు కొలువైన రాజధాని అమరావతి అని అన్నారు. కన్నతల్లిని, సొంత చెల్లిని తరిమేసిన దుర్మార్గుడికి మహిళల త్యాగాలు, గొప్పతనం ఏం తెలుస్తుంది అంటూ ఫైర్ అయ్యారు. మహిళల జోలికి వచ్చినా, ఆడపిల్లలను అల్లరి చేసినా, అఘాయిత్యాలకు పాల్పడినా వారికి అదే చివరి రోజు అని ముఖ్యమంత్రి చంద్రబాబు పదేపదే హెచ్చరిస్తున్నారన్నారు. విద్యార్థి దశ నుంచే మహిళలను గౌరవించేలా పాఠాలు బోధిస్తున్నామని తెలిపారు. మహిళల ఆత్మవిశ్వాసాన్ని దెబ్బతీసేలా మాట్లాడిన వారిని చట్ట ప్రకారం శిక్షిస్తున్నామన్నారు.అమరావతిపై విషం చిమ్మేందుకు జన్మనిచ్చిన అమ్మలను, జన్మంతా మనతో నడిచిన మహిళా లోకాన్ని కించపరిచిన జగన్ రెడ్డి గ్యాంగ్‌ను ఎట్టి పరిస్థితుల్లో క్షమించమన్నారు. మహిళలను కించపరిచేలా చీర, గాజులు పెడతాం.. ఆడపిల్లలా ఏడొద్దు, తామేమి గాజులు తొడుక్కోలేదు.. వంటి మాటలు ఎవ్వరు మాట్లాడినా కూటమి ప్రభుత్వం ఊరుకోదని వార్నింగ్ ఇచ్చారు. రాష్ట్ర మహిళలను అవమానపరుస్తూ క్షమించరాని నేరానికి పాల్పడిన జగన్ రెడ్డి బేషరతుగా మహిళా లోకానికి క్షమాపణ కోరాలని డిమాండ్ చేశారు.

## పోలీసులే ఆర్గనైజ్డ్ క్రైమ్ చేస్తున్నారు: సజ్జల

అమరావతి: ఆంధ్రప్రదేశ్ లో రెడ్ బుక్ పాలన నడుస్తోందని వైసిపి నేత సజ్జల రామకృష్ణా రెడ్డి తెలిపారు. వ్యవస్థలన్నీ నాశనం చేశారని దుయ్యబట్టారు.



ప్రశ్నించే గొంతులను తొక్కేస్తున్నారని, పోలీసులే ఆర్గనైజ్డ్ క్రైమ్ చేస్తున్నారని మండిపడ్డారు. జగన్ పాలనలో ఫ్రెండ్లీ పోలీసింగ్ అమలు చేశామని గుర్తు చేశారు. ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న వైసిపి కార్యకర్త లక్ష్మీ నారాయణను సజ్జల, ఆ పార్టీ నేతలు పరామర్శించారు. ఈ సందర్భంగా సజ్జల మీడియాతో మాట్లాడారు.రక్షించేవారే అరాచక శక్తులుగా మారారని, శాతవాహన కాలేజీని కూల్చేశారని, ఎమ్మెల్సీని కిడ్నాప్ చేసినట్టు వార్తలు వచ్చాయన్నారు. సమర్థులైన అధికారులను విఆర్‌లో ఉంచుతున్నారని తెనాలిలో దాడి చేసిన పోలీసులపై ఎందుకు చర్యలు తీసుకోలేదని సజ్జల ప్రశ్నించారు. పొలిటికల్ బాస్‌లు చెప్పినట్లు పోలీసులు నడుచుకుంటున్నారని దుయ్యబట్టారు. ఎవరైనా పోలీస్ స్టేషన్‌కు రావాలంటే భయపడే పరిస్థితి ఏర్పడిందన్నారు.

# తెలంగాణ ఉప ముఖ్యమంత్రి కి కాంగ్రెస్ నాయకుల ఘన స్వాగతం

కర్నూలు విజయ సారథి):తెలంగాణ ఉప ముఖ్యమంత్రి వర్యులు మల్లు భట్టి విక్రమార్క,ఏఐసీసీ శాశ్వత ఆహ్వానితులు గిడుగు రుద్రరాజు కి నంద్యాల డిసిసి అధ్యక్షులు జే లక్ష్మీ నరసింహ యాదవ్, కర్నూల్ సిటీ కాంగ్రెస్ అధ్యక్షుడు షేక్ జిలాని భాష ఆధ్వర్యంలో ఘన స్వాగతం పలికారు. నంద్యాల జిల్లా పిన్నాపురం సోలార్ పవర్ ప్లాంట్ పర్యవేక్షణకు కర్నూల్ మీదుగా వెళుతున్న భట్టి విక్రమార్క కి ఉమ్మడి కర్నూలు జిల్లా నాయకులు పుల్లూరు టోల్ ప్లాజా వద్ద పూలమాలలతో, శాలువాలతో ఘనంగా స్వాగతం పలికారు. గుండ్రేవుల ప్రాజెక్టును త్వరగా పూర్తిచేస్తే ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలైన తెలంగాణ, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాలకు నీటి కష్టాలు తీరుతాయని ప్రజలకు, రైతులకు ఎంతో ఉపయోగపడుతుందని అనంతరత్నం మాదిగ భట్టి విక్రమార్క కి వినతిపత్రం సమర్పించారు. స్వాగతం పలికిన వారు మాజీ ఎమ్మెల్సీ ఎం సుధాకర్ బాబు, పిసిసి మాజీ ప్రధాన కార్యదర్శి దామోదరం రాధాకృష్ణ, జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మహేంద్ర నాయుడు, నంద్యాల డిసిసి ప్రధాన కార్యదర్శి రజాక్ వలి కోడుమూరు కోఆర్డినేటర్ అనంతరత్నం మాదిగ, జిల్లా కిసాన్ సెల్ మాజీ అధ్యక్షులు పోతుల శేఖర్, ఐ ఎన్ టి యుసి ప్రధాన కార్యదర్శి ఎన్ సుంకన్న, జిల్లా ఎస్సీ సెల్ మాజీ అధ్యక్షులు ఈ లాజరస్, కర్నూల్ మండల కాంగ్రెస్



అధ్యక్షురాలు బి హైమావతి, గోవిందు, తిరుపాలు శ్రీనివాసులు మొదలగు నంద్యాల కర్నూల్ జిల్లా నాయకులు పాల్గొన్నారు.

# ఏపీ గ్రీన్ కో ప్రాజెక్టు ఒక అద్భుతం: తెలంగాణ డిప్యూటీ సీఎం

ఏపీలోని కర్నూలు జిల్లాలో నిర్మితమవుతోన్న పిన్నాపురం గ్రీన్ కో ప్రాజెక్టు దేశానికి, ప్రపంచానికి మార్గదర్శిలా నిలిచిందని తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క చెప్పారు. దీనికి ఏపీని





అభినందిస్తున్నానని ఆయన అన్నారు. తెలంగాణలో సింగరేణి బొగ్గు, థర్మల్ పవర్‌తో పాటు పెద్ద ఎత్తున గ్రీన్ ఎనర్జీ తీసుకోవాలని ఆలోచిస్తున్నామని అందుకోసమే, తెలంగాణ ప్రభుత్వం 2015 న్యూ ఎనర్జీ పాలసీ తెచ్చిందని మల్లు భట్టి విక్రమార్క(తెలంగాణలో 2029-30 నాటికల్లా కనీసం 20 వేల మెగా వాట్స్ గ్రీన్ ఎనర్జీ ఉత్పత్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామని భట్టి తెలిపారు. ఏపీలోని పిన్నాపురం గ్రీన్ కో ప్రాజెక్టును భట్టి ఇవాళ సందర్శించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. పాణ్యం మండలం పిన్నాపురం గ్రీన్ కో ప్రాజెక్టు నిర్మాణం పూర్తయి విద్యుత్ ఉత్పత్తికి సిద్ధంగా ఉందని, రానున్న రోజుల్లో పిన్నాపురం గ్రీన్ కో ప్రాజెక్టు నుంచి వివిధ ప్రాంతాలకు విద్యుత్ సరఫరా చేయవచ్చని ఆయన తెలిపారు. తెలంగాణలో కూడా ఇలాంటి పవర్ ప్రాజెక్టు ఏర్పాటు చేసేందుకు.. పిన్నాపురం గ్రీన్ కో ప్రాజెక్టును సందర్శించానని భట్టి తెలిపారు.పవర్ స్టోరేజ్ కోసం గ్రీన్ కో ప్రాజెక్టు వాడే టెక్నాలజీ అద్భుతంగా ఉందని, 4 వేల మెగా వాట్స్ సోలార్ పవర్, ఒక వెయ్యి మెగా వాట్స్ విండ్ పవర్, 1680 మెగా వాట్స్ జల విద్యుత్ ఉత్పత్తి చేసి పీక్ అవర్‌లో ఇతర రాష్ట్రాలకు సప్లై చేసేందుకు గ్రీన్ కో ప్రాజెక్టు సంసిద్ధంగా ఉందని భట్టి అన్నారు. గ్రీన్ కో ప్రాజెక్టులు దేశంలో ఇంకా రావాలని, వీటివల్ల దేశ జీడీపీ పెరుగుతుందని భట్టి స్పష్టం చేశారు.కాగా, జనవరిలో ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పిన్నాపురంలోని గ్రీన్‌కో ప్రాజెక్టును సందర్శించారు. పనులను సమీక్షించారు. ఈ ప్రాజెక్టు వల్ల రాష్ట్రంతోపాటు దేశానికే మంచిపేరు వస్తుందని అన్నారు. ఇలాంటి సమీకృత ప్రాజెక్టు దేశంలో మరోచోట లేదని పవన్ చెప్పారు.

# భారతీ.. మీ ఆయన్ను అదుపులో పెట్టుకో.. అమరావతి మహిళల వార్నింగ్

అమరావతి, జూన్ 7: తుళ్లూరులో రాజధాని రైతులు, మహిళలు ఆందోళనకు దిగారు. సాక్షి ఛానల్‌లో వైసీపీ నేతలు పని గట్టుకుని అమరావతిపై విష ప్రచారం చేస్తున్నారంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. విష ప్రచారంపై కార్యాచరణ కోసం రైతులు, మహిళలు సమావేశమయ్యారు. అమరావతి దేవతల రాజధాని కాదు అది వేశ్యల రాజధాని అంటూ సాక్షి ఛానల్‌లో జర్నలిస్ట్ కృష్ణంరాజు నోరుపారేసుకున్నారు. ఇటువంటి చర్చ పెట్టినందుకు కొమ్మినేని శ్రీనివాసరావుపై.. అటువంటి వ్యాఖ్యలు ప్రసారం చేసినందుకు సాక్షి యాజమాన్యం మీద చట్టపరంగా కేసు నమోదు చేసి అరెస్ట్ చేయాలని రైతులు, మహిళలు డిమాండ్ చేస్తున్నారు. ఇందులో భాగంగా తుళ్లూరు ఉద్యమ శిబిరం నుంచి పోలీస్‌స్టేషన్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఆపై పోలీస్‌స్టేషన్‌లో కృష్ణంరాజు, సాక్షిపై ఫిర్యాదు చేశారు. రాజధాని ప్రాంత మహిళలను అవమానించిన వారిపై కఠిన చర్య లు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.అనంతరం రాజధాని మహిళలు మాట్లాడుతూ.. అమరావతి రైతులు, మహిళలపై విషం చిమ్ముతారా అంటూ ఫైర్ అయ్యారు. సెక్స్ వర్కర్లు, వేశ్యలు అని నీచంగా మాట్లాడతారా అంటూ మండిపడ్డారు. 'మీరంతా వచ్చి ఇక్కడ నీచమైన పనులు చేసి వెళ్లారా. మీ ఇళ్లల్లో ఆడవాళ్లు లేరా.. మిమ్మలను చెప్పుతో కొట్టాలి. మమ్మల్ని వేశ్యలు అంటారా, ఎయిడ్స్ కేంద్రాలు ఉన్నాయని అంటారా. గత ఐదేళ్లల్లో జగన్ చేసిన పాపాలకు 270 మంది రైతులు చనిపోయారు. ఆడవాళ్లను గౌరవించలేని వాడు అసలు మగాడే కాదు. భారతీ రెడ్డి ... మీ ఆయన్ను అదుపులో పెట్టుకో.. నిన్ను తిట్టినప్పుడు మేమంతా తప్పు అని చెప్పాం. ఇప్పుడు మీ సాక్షిలో మమ్మల్ని తిట్టిస్తావా. ఈ కార్యక్రమంపై భారతీ రెడ్డి మాకు క్షమాపణ చెప్పాలి. మాధ్యమాల్లో నుంచి ఆ వీడియోను తొలగించాలి. 24 గంటల్లో క్షమాపణ చెప్పకపోతే సాక్షి కార్యాలయాలను ముట్టడిస్తాం. కృష్ణం రాజు అనే వాడిని అరెస్టు చేయాలి. లేదంటే వాడి ఇంటికి వెళ్లి చెప్పులతో



కొడతాం. అమరావతి దేవతల రాజధాని కాదా. అసలు కృష్ణం రాజు అనే వాడు జర్నలిస్టా. నీ ఇంట్లో ఆడవాళ్లే నిన్ను చెప్పుతో కొట్టినా తప్పులేదు. సాక్షి డిబేట్‌లో ఇంత దారుణ వ్యాఖ్యలు చేస్తే భారతీ రెడ్డి స్పందించరా. నీవు మహిళగా ఈ ఘటనపై క్షమాపణ చెప్పాలి. నీ భర్తకు ఎలాగు సిగ్గు లేదు... నువ్వు అయినా మహిళగా స్పందించు. పోలీసులు కృష్ణంరాజుపై, కొమ్మినేనిపై చర్యలు తీసుకోవాలి.

# సంపాదకీయం

ఆదివారం 08-06-2025

## జీడీపీ సరే.. జీవన ప్రమాణాల సంగతేంటీ

భారతదేశం 4 ట్రిలియన్ల డాలర్ల జిడిపి మార్క్‌ను దాటి, జపాన్‌ను అధిగమించి ప్రపంచంలో నాల్గవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించింది. ఇది గొప్ప విజయమని వేడుక చేసుకుంటున్నారు. కానీ నిశితంగా పరిశీలిస్తే ఆనందాన్ని తగ్గించే ముఖ్యమైన ఆర్థిక సవాళ్లు వెల్లడవుతాయి. ఈ వృద్ధి చేరిక గురించి ఎన్నో ప్రశ్నలు తలెత్తుతాయి. తక్కువ తలసరి జిడిపి ద్వారా దెబ్బతిన్న మైలురాయి భారతదేశం మొత్తం జిడిపి 1.4 బిలియన్లకు పైగా ఉన్న, అధిక జనాభాను ప్రతిబింబిస్తున్నప్పటికీ, దాని తలసరి జిడిపి వేరే కథను చెబుతుంది. భారతదేశం 2,878 డాలర్ల వద్ద ఉంది. జపాన్ 33,138 డాలర్లు, యుకె 55,000 డాలర్లు కంటే చాలా వెనుకబడి ఉంది. ఈ స్పష్టమైన అసమానత ఆర్థిక వృద్ధి ప్రయోజనాలు సగటు పౌరుడికి చేరడం లేదని, వ్యక్తిగత శ్రేయస్సు కోట్లాది మందికి అందుబాటులో లేదు. రైతాంగం, కార్మికులు, విద్యార్థులు, నిరుద్యోగులు, ఉద్యోగస్థులు దుర్భర పరిస్థితులు ఎదుర్కొంటున్నారుఆర్థికమాంద్యం సంకేతాలు ఇటీవల డేటాని పరిశీలిస్తే ఆందోళనకరమైన చిత్రాన్ని చిత్రీకరిస్తుంది. గృహ పొదుపులు ఫైనాన్షియల్ ఇయర్ 2020లో 11.61 లక్షల కోట్ల నుంచి ఫైనాన్షియల్ ఇయర్ 25లో 6.52 లక్షల కోట్లకు పడిపోయాయి. ఇది తగ్గిన ఆర్థిక భద్రతను సూచిస్తుంది. ఫైనాన్షియల్ ఇయర్ 25 లో బంగారంపై రుణాలు 71% పెరుగుదల చాలా మంది భారతీయులు ప్రాథమిక అవసరాలను తీర్చడానికి ఆస్తులు రద్దు చేస్తున్నారు అని సూచిస్తుంది. వినియోగదారు మార్కెట్ కూడా ఇబ్బందిపడుతున్నాయి. ఫైనాన్షియల్ ఇయర్ 2025లో ఆటో అమ్మకాలు 6% స్వల్పంగా పెరిగాయి. ద్విచక్ర వాహనం, వినియోగ వస్తువులు (ఎఫ్ఎంసిజి) అమ్మకాలలో మందగమనంతోపాటు, బలహీనమైన డిమాండ్‌ను సూచిస్తున్నాయి. ఆర్థిక బాధ, మానవ నష్టం ఈ సవాళ్ల మానవ నష్టం ఆందోళనకరమైనదిఆర్థిక సంక్షోభం రోజుకు 19 ఆత్మహత్యలతో ముడిపడి ఉంది. ప్రతి గంటకు ఇద్దరు రైతులు తమ ప్రాణాలను బలిగొంటారు. ఈ గణాంకాలు వ్యవసాయంలో లోతుగా పాతుకుపోయిన సమస్యలను విస్తృతమైన ఆర్థిక ఒత్తిడిని సూచిస్తున్నాయి. అప్పు, నిరుద్యోగాన్ని పరిష్కరించడానికి లక్ష్యంగా చేసుకున్న జోక్యాల అవసరాన్ని నొక్కిచెబుతున్నాయి. మధ్యతరగతి పోరాటాలు, తక్కువ వేతనాలు భారతదేశ మధ్యతరగతి, తరచుగా ఆర్థిక వృద్ధికి ఇంజిన్‌గా పరిగణించబడుతుంది. తీవ్ర ఒత్తిడిలో ఉంది. సగటు మధ్య తరగతి ఆదాయం సంవత్సరానికి రూ. 2.6 లక్షలు (నెలకు రూ. 22,000). ఇది 1820లో వలస రాజ్యాల ముందు భారతదేశంతో పోల్చదగిన స్థాయి. ద్రవ్యోల్బణంతో కలిసిన ఈ స్తబ్దత కొనుగోలు శక్తిని తగ్గించింది. అదనంగా, భారతదేశం సగటు గంట వేతనం ప్రపంచవ్యాప్తంగా ఐదవ అత్యల్ప స్థానంలో ఉంది. ఇది నైపుణ్యం కలిగిన, నైపుణ్యం లేని కార్మికులను తక్కువ ఆదాయ చక్రంలో బంధిస్తుంది. వ్యవస్థాగత సమస్యలు కఠినమైన ప్రశ్నలను లేవనెత్తుతున్నాయి.ఆర్థిక కథనం వ్యవస్థాగత సవాళ్లతో మరింత క్లిష్టంగా ఉంది. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం కింద ఉద్యోగాలకు పెరుగుతున్న డిమాండ్ గ్రామీణ ప్రాంతాల్లో నిరంతర నిరుద్యోగాన్ని సూచిస్తుంది. జనాభాలో దాదాపు 60% మంది 800 మిలియన్లకు పైగా భారతీయులకు ప్రభుత్వం ఉచిత రేషన్ పంపిణీ విస్తృతమైన పేదరికం, ఆహార అభద్రతను హైలైట్ చేస్తుంది. సమగ్ర వృద్ధికి పిలుపు భారతదేశంలో నాలుగవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఎదగడం గర్వకారణం అయినప్పటికీ, జీవన ప్రమాణాలను మెరుగుపరచకపోతే జిడిపి పరిమాణం మాత్రమే ఖాళీ కొలమానం అని నిపుణులు తెలుపుతున్నారు. ప్రజల శ్రేయస్సులో పురోగతికి సరైన అర్థం ఉండాలి.దేశంలోకోట్లాది మంది ప్రాథమిక అవసరాల కోసం పోరాడుతుంటే, దేశం నాలుగవ పెద్ద ఆర్థిక వ్యవస్థ అయింది అని సంబరపడాల.విధాన నిర్ణేతలు సమగ్ర వృద్ధిని నిర్ధారించడం, నాణ్యమైన ఉద్యోగాలను సృష్టించడం ఆదాయ అసమానతలను పరిష్కరించడం వంటి సవాలును ఎదుర్కొంటున్నారు. ఈ ప్రయత్నాలు లేకుండా, భారతదేశ ఆర్థిక మైలురాయి దాని పౌరుల వాస్తవాల నుండి డిస్‌కనెక్ట్ చేయబడిన గణాంకాలుగా మిగిలిపోయే ప్రమాదం ఉంది. ప్రజలకు విద్య, ఆరోగ్యం, ఆహారం, పర్యావరణం, మెరుగైన జీవనం, సాధికారత వైపు అడుగులు వేయకుండా కేవలం అంకెల గారడీ నమ్ముకొని సంబరపడితే తీవ్ర అనర్థాలకు దారితీస్తుంది. వాపును చూసుకొని బలమనుకుంటే అంతే సంగతి.

# జూలై నెలలో కొత్త మున్సిపాల్టీకి ఎన్నికలు

హైదరాబాద్, జూన్ 7, తెలంగాణ రాష్ట్రంలోని స్థానిక సంస్థలకు ప్రభుత్వం ఈ నెల చివరి వారం లేదా జులై తొలి వారంలో ఎన్నికలు నిర్వహించేందుకు సన్నాహాలు చేస్తోంది. ఈ మేరకు తెలంగాణ క్యాబినెట్ నిర్ణయం తీసుకుంది. దీనికి సంబంధించిన అన్ని ఏర్పాట్లు త్వరితగతిన పూర్తి చేయాలని సీఎం రేవంత్ రెడ్డి అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.గ్రామ పంచాయతీల్లో సర్పంచ్‌లు, వార్డు మెంబర్ల పదవీకాలం 2024 జనవరి 31న ముగిసింది. జిల్లా, మండల పరిషత్తులంటే ఎంపీటీసీల పదవీకాలం జులై 3వ తేదీన, జెడ్పీటీసీల పదవీకాలం జులై 3వ తేదీన ముగిసింది. మున్సిపాలిటీలు, కార్పొరేషన్ల విషయానికి వస్తే చాలా మున్సిపాలిటీలు, కార్పొరేషన్ల పదవీకాలం జనవరి 26, 2025న ముగిసింది. కొన్నింటికి 2021లో ఎన్నికలు జరిగాయి. వాటి పదవీకాలం ఇంకా ఉంది. ఈ పదవీకాలం ముగిసిన స్థానిక సంస్థల్లో ప్రత్యేక అధికారుల ద్వారా పాలన సాగుతోంది. గ్రేటర్ హైదరాబాద్, వరంగల్, ఖమ్మం కార్పొరేషన్లతో పాటు కొన్ని మున్సిపాలిటీలకు 2021లో ఎన్నికలు జరిగాయి. వీటి పదవీకాలం 2026లో ముగియనుంది.తెలంగాణలో 12,991 గ్రామ పంచాయతీలు ఉన్నాయి. కొత్తగా 223 పంచాయతీలను ఏర్పాటు చేశారు. అంతకు ముందు 12,769 పంచాయతీలు ఉండేవి. జిల్లాకో జిల్లా పరిషత్తు ఉంటుంది కాబట్టి, తెలంగాణలోని 33 జిల్లాలకు గాను 33 జిల్లా పరిషత్తులు ఉంటాయి. వీటి పాలనా ప్రతినిధులుగా 33 మంది జెడ్పీటీసీలు ఉన్నారు. తెలంగాణలో 620 మండలాలు ఉన్నాయి. వీటికి మండల పరిషత్తు ఉంటుంది. వీటికి పాలనా ప్రతినిధులుగా 620 ఎంపీటీసీలు ఉన్నారు. తెలంగాణలో కొత్తగా 12 మున్సిపాలిటీలను ఏర్పాటు చేశారు. వీటికి కలుపుకుంటే 153కు పెరుగుతుంది. ప్రస్తుతం 131 మున్సిపాలిటీలు ఉన్నాయి.తెలంగాణలో కొత్తగా ఏర్పడిన/ప్రతిపాదించబడిన మున్సిపల్ కార్పొరేషన్లు మరియు మున్సిపాలిటీల వివరాలు ఇక్కడ ఇవ్వబడ్డాయి. ఈ వివరాలు ఇటీవల వచ్చిన వార్తలు మరియు ప్రభుత్వ ప్రకటనల ఆధారంగా ఉన్నాయి, కొన్నింటికి సంబంధించిన తుది నోటిఫికేషన్లు ఇంకా వెలువడాల్సి ఉండవచ్చు.కొత్త మున్సిపల్ కార్పొరేషన్లు ఇవే

తెలంగాణలో ప్రస్తుతం 13 కార్పొరేషన్లు ఉండగా, కొత్తగా మూడు మున్సిపాలిటీలను కార్పొరేషన్ హోదాకు అప్‌గ్రేడ్ చేశారు. మహబూబ్‌నగర్ మున్సిపాలిటీని కార్పొరేషన్‌గా, మంచిర్యాల మున్సిపాలిటీని కార్పొరేషన్‌గా, కొత్తగూడెం మున్సిపాలిటీని కార్పొరేషన్‌గా అప్‌గ్రేడ్ చేయడం జరిగింది. కొత్తగూడెం కార్పొరేషన్‌గా పాల్వంచ మున్సిపాలిటీ, సుజాత్ నగర్ మండలంలోని కొన్ని పంచాయతీలను విలీనం చేసే ప్రక్రియ కొనసాగుతోంది. కొత్తగూడెం కార్పొరేషన్ ప్రక్రియ దాదాపు పూర్తయినట్లేనని అధికారులు చెబుతున్నారు. ఇక మంచిర్యాల, మహబూబ్‌నగర్ కార్పొరేషన్ల ఏర్పాటు పనులు వేగంగా సాగుతున్నాయి.

కొత్త మున్సిపాలిటీలు ఇవే

..ఖమ్మం జిల్లా ? కల్లూరు
కామారెడ్డి జిల్లా ? బిచ్కుంద
మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా ? ఆలియాబాద్
మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా ? మూడు చింతలపల్లి
మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా ? ఎల్లంపేట
రంగారెడ్డి జిల్లా ? మొయినాబాద్
రంగారెడ్డి జిల్లా ? చేవెళ్ల
మహబూబాబాద్ జిల్లా ? కేసముద్రం
సంగారెడ్డి జిల్లా ? కోహిర్
సంగారెడ్డి జిల్లా ? గడ్డపోతారం
సంగారెడ్డి జిల్లా ? గుమ్మడిదల
సంగారెడ్డి జిల్లా ? ఇస్నాపూర్
మహబూబ్‌నగర్ జిల్లా ? దేవరకద్ర
ఖమ్మం జిల్లా ? ఏదులాపురం
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ? అశ్వరావుపేట
జనగామ జిల్లా ? స్టేషన్ ఘన్‌పూర్
నారాయణపేట జిల్లా ? మద్దూర్
ములుగు జిల్లా ? ములుగు

అయితే స్థానిక సంస్థల ఎన్నికల నాటికి కొత్త మున్సిపాలిటీలకు, కార్పొరేషన్లకు కూడా ఎన్నికలు జరుపుతారా లేదా అన్నది మాత్రం చూడాలి. ఇప్పటికైతే వీటి ఏర్పాటుపై అధికారులు తీవ్రంగా కసరత్తు నిర్వహిస్తున్నారు.

# ఆఫీసులో ఉద్యోగుల ముద్దులు..

వరంగల్, జూన్ 7, ప్రభుత్వం ఉద్యోగం ఇచ్చి, జీతం ఇచ్చి.. పనులు చేయండ్రా అని పంపితే .. వారు చేస్తున్న పనులు మాత్రం వేరే ఉన్నాయి. కుర్చీలో కూర్చుని పని చేయకుండా.. తోటి ఉద్యోగినితో ముద్దు ముచ్చట్లు పెట్టుకుంటున్నాడు. ఇద్దరూ కొత్తగా చేరిన వారే. ప్రేమలో ఉన్నారో.. దోమలు కుడుతున్నాయని కంగారు పడుతున్నారో కానీ.. ఉద్యోగానికి వచ్చినప్పటి నుండి అదే పని. దాంతో చిరాకేసిన కొంత మంది కిటికీ నుంచి వీడియో తీసి.. వారి బాగోతాన్ని సోషల్ మీడియాలో పెట్టారు. గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్యాలయంలో ఈ ఘటన జరిగింది. విధులు నిర్వహించాల్సిన వీరు ముద్దు ముచ్చట తో రాసలీలల్లో మునిగిపోయారు. నిత్యం వేలాది మంది ప్రజలు వివిధ పనులకోసం కార్పొరేషన్ కార్యాలయానికి వస్తూంటారు. వారు అదే పనిగా తిరగడం తప్ప పనులు కావు. ఎందుకంటే.. ఉద్యోగులు ఇలాంటి పనులు చేస్తూంటారు. కార్పొరేషన్ కార్యాలయంలోని ఎకౌంట్స్ విభాగంలో రెగ్యులర్ ఉద్యోగులుగా విధులు నిర్వహిస్తున్నారు. ఆ ఇద్దరూ అకౌంట్స్ సరి చేసుకోవడానికే సమయం ఉండదు. ఇక ఇతర పనులు ఎక్కడ చేస్తారు. బిల్లులు రావాల్సిన వారు.. మంజూరు కావాల్సిన వారు అదేపనిగా కార్యాలయం చుట్టూ తిరుగుతూనే ఉంటారు. పనులు కావు. వీరినిర్వాకాలు చూసి చాలా మంది గుట్టు బయట పెట్టాలనుకున్నారు. రాసలీలల్లో మునిగిపోయిన సమయంలో కార్యాలయానికి వచ్చిన ఎవరో వీడియో చిత్రీకరించారు. అయితే ఈ ఘటన బుధవారం సాయంత్రం చోటు చేసుకోగా ఆలస్యంగా వెలుగు లోకి వచ్చింది. రాసలీలల పై ఇద్దరు ఉద్యోగులను ఉన్నతాధికారులు మందలించారు.ఈ ఉద్యోగుల అనుచిత ప్రవర్తన మొదట ఉన్నతాధికారుల దృష్టికి వచ్చినప్పుడు, వారిని కేవలం మందలించి విడిచిపెట్టినట్లు సమాచారం. అయితే, ఈ హెచ్చరికలను వారు ఏ మాత్రం లెక్కచేయకుండా, తమ తీరును మార్చుకోకపోవడం విస్మయానికి గురిచేస్తోంది. కార్యాలయ ప్రాంగణాన్ని తమ వ్యక్తిగత ప్రవర్తనలకు వేదికగా మార్చుకోవడం పట్ల తోటి ఉద్యోగులు కూడా తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారుల పర్యవేక్షణ లోపం వల్లే ఇలాంటి సంఘటనలు పునరావృతం అవుతున్నాయా అనే సందేహాలు వ్యక్తమవుతున్నాయి. ప్రజా సేవకు అంకితం కావాల్సిన ప్రభుత్వ కార్యాలయాలు ఇలాంటి అసాంఘిక చేష్టలకు కేంద్రంగా మారడం బల్దియా గౌరవానికి భంగం కలిగిస్తుందని నగర ప్రజలు అభిప్రాయపడుతున్నారు.ఈ పరిస్థితిపై ఉన్నతాధికారులు ఇకనైనా కళ్ళు తెరిచి, తక్షణమే కఠిన చర్యలు తీసుకోవాలని తోటి ఉద్యోగులు, నగర ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. అనుచిత ప్రవర్తనకు పాల్పడిన వారిపై క్రమశిక్షణా చర్యలు తీసుకోవడం ద్వారా మాత్రమే ఇలాంటి ఘటనలను అరికట్టవచ్చని, కార్యాలయ వాతావరణంలో వృత్తిపరమైన ప్రమాణాలను పునరుద్ధరించవచ్చని సూచిస్తున్నారు. రాసలీలలు పాల్పడిన ఇద్దరి పై అధికారులు విచారణ చేపట్టారు. విచారణ అనంతరం చర్యలు తీసుకుంటారా.. లేక మందలించి వదిలేస్తారా వేచి చూడాలి.ఈ ఇద్దరూ ఉద్యోగులు కొత్తగా చేరిన వారని చెబుతున్నారు. తాము ప్రేమలో ఉన్నామని వారు సమర్థించుకునే ప్రయత్నం చేసినట్లుగా చెబుతున్నారు. ప్రేమలో ఉంటే ఆపీసులో ముద్దులు పెట్టుకోవడం ఏమిటన్న ప్రశ్నలు వస్తున్నాయి

# చలాన్లు ఎగ్గొట్టి,, బండి వదిలి వెళ్లిపోయాడు

వరంగల్, జూన్ 7,చక్కని బైక్ ఉంది. దూసుకుపోవడానికి రోడ్లున్నాయి. ఇంకేం అనుకున్నాడో కుర్రాడు. కానీ రూల్స్ ప్రకారం వెళ్తే సమస్యలు ఉండేవి కావు. కానీ అడ్డదిడ్డంగా నడపడం అలవాటుగా చేసుకున్నాడు. రోడ్డు మీద సీసీ కెమెరాలు ఉంటాయని.. అవి లేని చోట ట్రాఫిక్ పోలీసులు కెమెరాతో రెడీగా ఉంటారని భయపడలేదు. ఆ వారేం చేస్తారులే అన్నట్లుగా రెచ్చిపోయాడు. బైక్ తో విన్యాసాలు చేశాడు. చివరికి ఇప్పుడు ఆ బైక్ కే ఎసరు వచ్చింది. ఎందుకంటే పోలీసులు సీజ్ చేశారు. వరంగల్‌లో వాహన తనిఖీల్లో భాగంగా సాయంత్రం హన్మకొండ ట్రాఫిక్ ఇన్స్‌స్పెక్టర్ సీతా రెడ్డి ఆధ్వర్యంలో సిబ్బంది అశోక జంక్షన్ వద్ద పెండింగ్ చలాన్లు ద్విచక్ర వాహనాల తనిఖీలు చేశారు. ఈ క్రమంలో ఓ బైక్ ను ఆపి చలాన్లు చెక్ చేశారు. చలాన్ మిషన్ కనీసం ఒక్క నిమిషం పాటు రీడింగ్ తీసుకుంది. డీ మార్ట్ సరుకుల బిల్లుగా అలా ప్రింట్ చేస్తూనే ఉంది. పోలీసులు కూడా ఆ బైక్ డ్రైవర్ వైపు.. ఆ బైక్ వైపు చూస్తూనే ఉన్నారు. ఓ నిమిషం తర్వాతా చాలా పెద్ద చలానా బిల్లుతో ప్రింట్ ఆగిపోయింది. మొత్తం 109 ట్రాఫిక్ చలాన్లు ఉన్నాయి. వాటి విలువ 26 వేల 310 రూపాయలు .ఆ బైకర్ ను హన్మకొండ ప్రాంతానికి చెందిన బిక్షపతి గా గుర్తించారు. ట్రాఫిక్ సిగ్నల్స్ జంపింగ్, హెల్మెట్ లేకుండా వాహనం వంటి చలాన్లు ఉన్నాయి. అన్నింటికీ ఫోటోలు ఉన్నాయి. వాహనదారుడు బిక్షపతి కి పెండింగ్ చలాన్ల రసీదు అందజేశారు. ఫైన్లు చెల్లించేవరకు వాహనాన్ని పోలీస్ కస్టడీలోకి తీసుకొని ట్రాఫిక్ స్టేషన్ కు తరలించారు. ఇక్కడ కొసమెరుపేమిటంటే పోలీసులు తనిఖీలు చేస్తున్నప్పుడు కూడా భిక్షపతికి హెల్మెట్ల లేదు. అలా దూసుకు వచ్చి దొరికిపోయాడు. మామా?లుగా ఆ బైక్ సెకండ్ హ్యాండ్ లో అమ్మితే యాభై వేలు కూడా వస్తాయో రావో కానీ ఇప్పుడు ఇంటికి వెళ్లి ఇరవై ఆరు వేల రూపాయలు తీసుకుని రావాల్సి ఉంటుంది. ఆ భిక్షపతి జులాయిగా తిరుగుతాడని పెద్దగా ఆలోచించి చెప్పాల్సిన పని లేదు. ఎందుకంటే కాస్త కనీస బాధ్యతగా ఏదైనా ఉద్యోగమో.. వ్యాపారమో చేసుకుని బతుకూంటే.. ఇంత నిర్లక్ష్యంగా ఉండదు. వంద కంటే ఎక్కువ సార్లు అది కూడా నాలుగైదు రోజులకోసారి ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించి పోలీసులకు దొరకడు. సాధారణంగా ట్రాఫిక్ రూల్స్ ఉల్లంఘించాలంటే ఎవరైనా .. పోలీసులు లేని చోట.. సీసీ కెమెరాలు లేని చోట చూసుకుని మాత్రమే చేస్తారు. కానీ భిక్షపతి మాత్రం ఇలాంటివి ఏమీ పట్టించుకోలేదు. తన దారి రహదారి అని దూసుకెళ్లాడు. కానీ ఎప్పుడో సారి దొరికిపోకతప్పదు. అలా దొరికిపోయి.. ఇప్పుడు నడుచుకుంటూ ఇంటికి పోవాల్సి వచ్చింది. ట్రాఫిక్స్ రూల్స్ ఉల్లంఘించడం హీరోయిజం కాదు.. చేజేతులా నష్టాన్ని.. వినాశనాన్ని కొని తెచ్చుకోవడమే.

# కాంగ్రెస్ లో కొత్త వర్సెస్ పాత



హైదరాబాద్, జూన్ 7,అక్కడ నేతల మధ్య అంతర్గత కుమ్ములాటలు.. ఇక్కడ క్యాడర్‌లో కన్ఫ్యూజన్. కొత్త నేతలతో పాత నేతల లొల్లి.. వీటికి పరిష్కారం వెతకండి అంటూ సీఎం రేవంత్ రెడ్డికి సూచించారు కాంగ్రెస్ తెలంగాణ వ్యవహారాల ఇంచార్జి మీనాక్షి నటరాజన్. ప్రభుత్వ పథకాలు ప్రజల్లోకి చేరేలా కార్యాచరణ రూపొందించాలన్నారామె. గత పదిరోజులుగా తెలంగాణలో మకాం వేశారు కాంగ్రెస్ రాష్ట్ర వ్యవ హారాల ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్. పార్టీ నేతలతో మీనాక్షి వరుస సమీక్షలు నిర్వహించారు. వారి అభిప్రాయాలను తీసుకున్నారు. ఉమ్మడి జిల్లాలకు కొంతమంది అబ్జర్వర్స్‌ను నియమించి.. పార్లమెంట్, అసెంబ్లీ నియోజకవర్గాల వారీగా మంతనాలు జరిపారు. వారి సమస్యలను, సూచనలను నోట్ చేసుకున్నారు జూబ్లీహిల్స్‌లోని సీఎం రేవంత్ రెడ్డి నివాసానికి వెళ్లిన మీనాక్షి ఆయనతో కీలక విషయాలను చర్చించారు. పదిరోజుల పాటు నేతలతో మాట్లాడిన విషయాలను వివరించారు. చాలా నియోజకవర్గాల్లో నేతలు పరస్పరం ఫిర్యాదులు చేసుకున్నారు. కొత్తగా కాంగ్రెస్ పార్టీలోకి వచ్చిన నేతల వల్ల పాత నేతలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని.. ఆధిపత్యపోరుతో పార్టీ క్యాడర్ ఇబ్బందులు పడుతున్నారని రేవంత్‌కు చెప్పారు మీనాక్షి. చాలా నియోజకవర్గాల్లో కాంగ్రెస్ సోషల్ మీడియా టీమ్ బలహీనంగా ఉందన్నారు నటరాజన్. ప్రభుత్వ పథకాలను నేతలు ప్రజల్లోకి తీసుకెళ్లలేకపోతున్నారన్నారామె. ఈ సమస్యలన్నింటికి పరిష్కార మార్గాలు చూపాలని రేవంత్‌కు తెలిపారు మీనాక్షి.మరోవైపు తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. 15 రోజులకోసారి మంత్రివర్గ సమావేశాలు నిర్వహించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిర్ణయించారు. ప్రతి నెలలో మొదటి, మూడవ శనివారం రోజున మంత్రివర్గ సమావేశం నిర్వహించాలని భావిస్తున్నారు. విధానపరమైన నిర్ణయాల విషయంలో ఆలస్యం కాకుండా ఉండేందుకే ఈ నిర్ణయమన్నారు సీఎం రేవంత్.మీనాక్షి నటరాజన్ సమీక్షల్లో చాలా మంది నేతలు జిల్లాలు, నియోజకవర్గాల్లో ఒక నేతపై మరొక నేత ఫిర్యాదులు చేసుకున్నారు. దాంతో పాటు ఆధిపత్యపోరుకు సంబంధించి ఫిర్యాదులు వచ్చాయి. కాంగ్రెస్ పార్టీకి సంబంధించి జిల్లాలు, నియోజకవర్గాల్లో నేతలు సోషల్ మీడియాలో చాలా వీక్‌గా ఉన్నారని, చాలా మందికి సోషల్ మీడియాపై అవగాహన లేదని, ప్రభుత్వం నిర్వహిస్తున్న కార్యక్రమాలకు సంబంధించి వివరాలు తెలియవని, వాటిపై వారికి అవగాహన లేకపోవవడంతో జనాలకు వివరించలేకపోతున్నారని మీనాక్షికి ఫిర్యాదులు అందాయి. అన్ని విషయాలను ఆమె సీఎం రేవంత్ రెడ్డికి వివరించారు. ఈ సమస్యలన్నింటికి పరిష్కార మార్గాలు చూపవలసిందిగా ఆమె సీఎంను కోరారు. అలాగే కొత్తగా కాంగ్రెస్ పార్టీలోకి వచ్చిన నేతల వల్ల పాత నేతలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని.. ఒకరిపై ఒకరు విమర్శలు చేసుకుంటున్నారని దీనికి చెక్ పెట్టాలని మీనాక్షి నటరాజన్ భావిస్తున్నారు. వీటన్నింటికి సంబంధించిన విషయాలను సీఎం రేవంత్ రెడ్డితో చర్చించి పరిష్కరించే దిశగా చర్యలు తీసుకోవాలని కోరారు.తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఇకపై ప్రతినెలా రెండుసార్లు కేబినెట్ సమావేశాలు నిర్వహించనుంది. 15 రోజులకోసారి మంత్రివర్గ సమావేశాలు నిర్వహించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిర్ణయించారు. విధానపరమైన నిర్ణయాల విషయంలో ఆలస్యం లేకుండా వేగం పెంచాలని.. అందుకే రెండు మూడు నెలలకోసారి కాకుండా క్షేత్రస్థాయిలో అమలవుతున్న ప్రభుత్వ పథకాలు, అభివృద్ధి పనులపై క్రమం తప్పకుండా కేబినేట్‌లో సమీక్ష చేయాలని నిర్ణయించారు. మంత్రులతో ఎప్పటికప్పుడు చర్చించేందుకు వీలుగా రెండు వారాలకోసారి మంత్రి వర్గ సమావేశం ఉండేలా ఏర్పాట్లు చేయాలని సీఎం రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. ప్రతి నెలలో మొదటి, మూడవ శనివారం రోజున మంత్రివర్గ సమావేశం నిర్వహించేందుకు ఆలోచన చేస్తున్నారు. కాగా ప్రజా ప్రభుత్వం అధికారం చేపట్టిన తర్వాత ఇప్పటి వరకు 17 సార్లు కేబినేట్ భేటీలు జరిగాయి.

# భూ భారతిలో భూ మిత్ర ఆప్షన్

నల్గొండ జూన్ 7,తెలంగాణలో భూ భారతి పోర్టల్ అందుబాటులోకి వచ్చిన సంగతి తెలిసిందే. ఇప్పటికే పలు మండలాల్లో సేవలు ప్రారంభమయ్యాయి. అయితే ఈ కొత్త పోర్టల్ లో 'భూమిత్ర' అనే కొత్త సర్వీస్ అందుబాటులోకి వచ్చింది. రైతులు తమ సందేహాలను నివృత్తి చేసుకోవచ్చు.తెలంగాణలో వ్యవసాయ భూముల నిర్వహణకు భూ భారతి పోర్టల్ అందుబాటులోకి వచ్చిన సంగతి తెలిసిందే. ఇప్పటికే పలు మండలాల్లో ఈసేవలు ప్రారంభమయ్యాయి.

దీని ఆధారంగానే రిజిస్ట్రేషన్ల ప్రక్రియతో పాటు పలు సేవలు అందుతున్నాయి.తాజాగా ఈ పోర్టల్ కు సంబంధించి ప్రభుత్వం మరో కొత్త అప్డేట్ ఇచ్చింది. పోర్టల్ లో భూ మిత్ర ఆప్షన్ అందుబాటులోకి వచ్చినట్లు తెలిపింది. ఈ ఆప్షన్ ద్వారా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఆధారిత సేవలను పొందవచ్చు.ఆ ఆప్షన్ ద్వారా? భూ భారతిలో యూజర్లు అడిగే ప్రశ్నలకు అప్పటికప్పుడు సమాధానమిచ్చేలా ఈ చాట్ బాట్ పని చేస్తుందని ప్రభుత్వం తాజాగా వెల్లడించింది.రైతులు ప్రాథమికంగా ఇచ్చే వివరాలతో సరైన సమాచారం ఇవ్వడానికి ఈ భూ మిత్ర ఉపయోగపడుతుందని ప్రభుత్వం వెల్లడించింది. హెల్ప్ డెస్క్ కింద ఈ చాట్‌బాట్(భూ మిత్ర)ను వినియోగించనున్నారు.ప్రాసెస్ ఇలా?.(తెలంగాణ భూ భారతి) వెబ్ సైట్ లోకి వెళ్లాలి. హోం పేజీలో చివర్లో కనిపించే భూమిత్ర ఆప్షన్ పై క్లిక్ చేయాలి. ప్రాథమికంగా ఇక్కడ కొన్ని ప్రశ్నలు ఉంటాయి.

# నేటి నుండి మృగశిర కార్తె ప్రారంభం




( పెండ్యాల రామ్ కుమార్, మంథని )

జూన్ 8 నుంచి మృగశిర కార్తె ప్రారంభం కానుంది. ఈ కార్తె రోజు ప్రతి ఇంట్లో చేపలు తినడం ఆనవాయితీగా వస్తోంది. దీని వెనుక ఆరోగ్య రహస్యం దాగివుంది. రోళ్లు పగిలే ఎండలను మోసుకొచ్చిన రోహిణికార్తె ముగిసి.. చల్లబరిచే మృగశిర మొదలవుతుంది. మృగశిర కార్తె అంటే.. ఆశ్విని మొదలుకుని రేవతి వరకూ మనకున్న 27నక్షత్రాల్లో సూర్యుడి ప్రవేశం ఆధారంగా కార్తె నిర్ణయం జరుగుతుంది. భారతీయ జ్యోతిష సాంప్రదాయం ప్రకారం.. ఒక్కో కార్తెలో ఒక్కో విధంగా ప్రకృతిలో మార్పులు జరుగుతుంటాయి. ఈ క్రమంలో సూర్యుడు మృగశిర నక్షత్రంలోకి ప్రవేశించి నాటి నుంచి నైరుతి రుతుపనాలు వస్తాయి. వాతావరణం ఒక్కసారి చల్లబడటం, ప్రకృతిలో అనేక మార్పులు చోటు చేసుకునే నేపథ్యంలో అనేక రకాల చెడు సూక్ష్మక్రిములు వంటివి పునురుత్పత్తి అవుతాయి. మానవునిలో రోగ నిరోధకశక్తి తగ్గి జ్వరం, దగ్గు, శ్వాస సంబంధ వ్యాధులు వస్తాయి. మృగశిర కార్తెలో చేపలు తినడం వల్ల అనారోగ్య సమస్యల నుంచి కాపాడుకోవచ్చు. ఇది శాస్త్రీయంగా నిరూపించబడింది. చేపలు తినడం వల్ల ముఖ్యంగా గుండె జబ్బులు, ఆస్తమా, మధుమోహ వ్యాధి ఉన్న వారు, గర్భిణులు ఈ సమయంలో చేపలు తింటే ఎంతో ప్రయోజనం ఉంటుంది. ఈ నేపథ్యంలో మనిషి శరీరంలో మార్పులు జరిగి వ్యాధుల బారిన పడే ప్రమాదముంది. గుండెజబ్బులు, ఆస్తమా తదితర ఆనారోగ్యసమస్యలు ఉత్పన్నమవుతాయి. వీటన్నింటికి అడ్డుకట్ట వేయాలంటే చేపలు తినాల్సిందే. అసలు మృగశిర కార్తెకు ఉన్న సంబంధం

## -మృగశిర కార్తె రోజు చేపలు ఎందుకు తింటారో తెలుసా..?
## -అసలు కారణం ఏమిటి..?

ఏమిటి..?వ్యాధుల నియంత్రణకు చేపలు మృగశిర కార్తె రోజు చేపలు ఎందుకు తింటారో తెలుసా..? రోకండ్లను సైతం పగులగొట్టే ఎండలు తగ్గిపోతాయి. వర్షాలు మొదలవుతాయి. 15 రోజుల పాటు ఈ కార్తె ఉంటుంది. మృగశిర కార్తె చేపలు తినడాన్ని మన పూర్వీకుల నుంచి ఆనాదిగా వస్తోంది. ఎండకాలం తర్వాత వాతావరణం చల్లబడటంతో మన శరీరంలో ఉష్ణోగ్రత తగ్గుతుంది. ఈ క్రమంలో వేడి ఉండేందుకు చేపలను తింటారు. దీని వల్ల గుండె జబ్బులు, ఆస్తమా రోగులకు ఉపశమనం కలుగుతుంది. ఇదేకాక ఈ సీజన్‌లోచాలా మందికి జీర్ణశక్తితోపాటు రోగ నిరోధక శక్తి తగ్గిపోతుంటుంది. జ్వరం, దగ్గు బారిన పడతారు. ఇలాంటి నుంచి గట్టెక్కాలంటే చేపలు తినాల్సిందే.పూర్వీకులు శాఖాపరమైన ఇంగువను బెల్లంలో కలుపుకొని ఉండలు.. ఉండలుగా చేసుకుని తినేవారు. మాంసాహారులైతే చేపలను ఇంగువలో, చింత చిరుగులో పెట్టుకుని తినేవారు. ఈ రోజు ఏ ఇంటా చూసినా చేపల పులుసే. చేపల కూర వంటకాలే కనిపిస్తుంటాయి. పులుసో, ఫ్రై చేసుకుని ఖచ్చితంగా తింటుంటారు. చేపలలో పోషకాలు: చేపలలో ఎన్నో పోషకాలున్నాయంటున్నారు వైద్య నిపుణులు. చేపలలో అనేకమైన మాంసకృతులతో పాటు శరీరానికి మేలు చేసే గుణాలు ఎన్నో ఉన్నాయి. కాల్షియం, పాస్పరస్, ఐరన్, మెగ్నీషియం, కాపర్, జింక్ వంటి ఖనిజ పోషకాలు ఎన్నో లభిస్తాయి. చేపలు కొవ్వులు చాలా సులభంగాజీర్ణమై శక్తిని అందిస్తాయి. చిన్న పిల్లల నుంచి వృద్ధుల వరకూ ఎవరైనా తినవచ్చు. చేపల్లో ఉన్న కొవ్వు మన శరీరంలో రక్త పీడనంపై మంచి ప్రభావం చూపుతాయి. ఓమేగా 3 కొవ్వు ఆమ్లాలలో డీహెచ్ఏ, ఈపీఏ వంటివి కంటి చూపునకు ఎంతో మేలు చేస్తాయి. అలాగే జ్ఞాపకశక్తిని కూడా పెంచుతాయి. చేపల్లో బీ12 విటమిన్, రైబోఫ్లవిన్, నియాసిన్, బయెటిక్, థయామిన్ తదితర విటమిన్లు లభిస్తాయి. సముద్ర చేపల కాలేయంలో విటమిన్ఏ,డీ, ఈ వంటి విటమిన్లు పుష్కలంగా లభిస్తాయి. చేపలు గుండెకు సంబంధిత వ్యాధులకు, ఆస్తమా, షూగర్ వ్యాధి గ్రస్తులకు మంచి ఆహారంగా పని చేస్తుంది. ముఖ్యంగా గర్భిణులు, పిల్లల తల్లులకు ఎంతో మేలు. పిల్లల్లో జ్ఞాపకశక్తి, నాడీ వ్యవస్థ అభివృద్ధి చేస్తాయి చేపలు. మన రాష్ట్ర చేపల్లో కొర్రమీనులో లభించే ఆరాఖిడోనిక్ ఆమ్లం ఉంటుంది. ఇది గాయాలైనప్పుడు రక్తం తొందరగా గడ్డకట్టించే స్వభావం ఉంటుంది. దేశీయ మార్పు చేపల్లో ఐరన్, కాపర్ వంటి ఖనిజ పోషకాలు ఎన్నో లభిస్తాయి. మృగశిర కార్తె రోజు చేపలను ఏ రూపంలో తిన్నా మన ఆరోగ్యానికి ఎంతో మేలు జరుగుతుంది. మృగశిర కార్తెలో చేపలు తినడం వల్ల అనారోగ్య సమస్యల నుంచి కాపాడుకోవచ్చు. ఇది శాస్త్రీయంగా నిరూపించబడింది. చేపలు తినడం వల్ల ముఖ్యంగా గుండె జబ్బులు, ఆస్తమా, మధుమోహ వ్యాధి ఉన్న వారు, గర్భిణులు ఈ సమయంలో చేపలు తింటే ఎంతో ప్రయోజనం ఉంటుంది. శాఖాహరులు మాత్రం ఇంగువను బెల్లంలో కలిపి గుండ్రని గోళీలాగ చేసి దేవుని దగ్గర పెట్టి దండం పెట్టుకుని కుటుంబ సభ్యులందరు అన్ని వయస్సులవారు తప్పక తింటారు.ఈ అయుర్వేద ప్రక్రియ వలన శరీరం బలంగా ఉంచుతూ, రోగనిరోధక శక్తిని ప్రసాదిస్తుంది.

# ఢిల్లీని దాటేసిన బైర్నిహాట్

షిల్లాంగ్, జూన్ 7, ప్రపంచంలోనే అత్యంత కలుషిత నగరంగా అందరూ భావించే ఢిల్లీ కాలుష్య నగరాల జాబితాలో రెండో స్థానంలో నిలిచింది. కజకిస్థాన్ లోని కరగండా మూడో స్థానంలో, ముల్లాన్ పూర్ (పంజాబ్) నాలుగో స్థానంలో, లాహోర్ (పాకిస్థాన్) ఐదో స్థానంలో నిలిచాయి.స్విస్ గ్రూప్ ఐక్యూఎయిర్ 2024 వార్షిక కాలుష్య నివేదిక ప్రకారం.. మేఘాలయలోని బైర్నిహాట్ ప్రపంచంలోనే అత్యంత కాలుష్య పట్టణంగా నిలిచింది. అయితే, భారతదేశ రాజధాని ఢిల్లీ ఈ జాబితాలో రెండవ స్థానంలో ఉంది. కేంద్ర కాలుష్య నియంత్రణ మండలి కూడా బైర్నిహాట్ ను వరుసగా రెండవ సంవత్సరం భారతదేశంలో అత్యంత కలుషితమైన పట్టణ ప్రాంతంగా ప్రకటించింది, ఎయిర్ క్వాలిటీ ఇండెక్స్ (ఎక్యూఐ) 302 తో, దీనిని "చాలా పేలవమైన" కేటగిరీలో ఉంచింది.ఢిల్లీ తరచుగా అత్యంత కలుషితమైన నగరంగా భావించబడుతున్నప్పటికీ, ఇది రెండవ స్థానంలో ఉంది, తరువాత కజకిస్తాన్ లోని కరగండ మూడవ స్థానంలో ఉంది. భారతదేశంలోని పంజాబ్ లోని ముల్లాన్ పూర్ నాల్గవ స్థానంలో, పాకిస్తాన్ లోని లాహోర్ ఐదవ స్థానంలో ఉన్నాయి. పాకిస్థాన్ లోని డేరా ఇస్మాయిల్ ఖాన్ ఆరో స్థానంలో, చాద్ లోని నజామెనా ఏడో స్థానంలో, భారత్ లోని ఉత్తరప్రదేశ్ లో ఉన్న లోని పట్టణం ఎనిమిదో స్థానంలో ఉన్నాయి. న్యూఢిల్లీ తొమ్మిదో స్థానంలో, హర్యానాలోని ఫరీదాబాద్ 10వ స్థానంలో నిలిచాయి.2024లో ప్రపంచంలోనే అత్యంత కాలుష్య నగరాల జాబితాలో పాకిస్థాన్ లోని ముల్తాన్ 11వ స్థానంలో, పెషావర్ 12వ స్థానంలో, ఫైసలాబాద్ 13వ స్థానంలో నిలిచాయి. పాకిస్థాన్ లోని సియాల్ కోట్ 14వ స్థానంలో ఉంది. హర్యానాలోని గురుగ్రామ్, రాజస్థాన్లోని శ్రీ గంగానగర్ వరుసగా 15, 16 స్థానాల్లో నిలిచాయి. చైనాలోని హోతాన్ 17వ స్థానంలో నిలవగా, గ్రేటర్ నోయిడా (ఉత్తరప్రదేశ్), భివాడి (రాజస్థాన్) 18, 19 స్థానాల్లో నిలిచాయి. ఉత్తరప్రదేశ్ లోని ముజఫర్ నగర్ 20వ స్థానంలో నిలిచింది.రాజస్థాన్ లోని హనుమాన్ గఢ్ 21వ స్థానంలో, ఉత్తరప్రదేశ్ లోని నోయిడా 22వ స్థానంలో నిలిచాయి. పాకిస్థాన్ లోని పిండి భటియన్ 23వ స్థానంలో, బల్లాబ్ గఢ్ (హర్యానా), మండి గోవింద్ గఢ్ (పంజాబ్ ) వరుసగా 24, 25 స్థానాల్లో నిలిచాయి. బంగ్లాదేశ్ రాజధాని ఢాకా 26వ స్థానంలో, హర్యానాలోని బహదూర్ గఢ్ 27వ స్థానంలో నిలిచాయి. బంగ్లాదేశ్ లోని శ్రీపూర్ 28వ స్థానంలో, పాకిస్థాన్ లోని చార్సద్దా29వ స్థానంలో నిలిచాయి

# రైతులకు అండగా పతంజలి

ముంబై,జూన్ 7, భారతదేశపు ప్రసిద్ధ స్వదేశీ సంస్థ, పతంజలి ఆయుర్వేద్ రైతులకు మద్దతు ఇవ్వడంలో , గ్రామ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయడంలో ప్రధాన పాత్ర పోషిస్తోంది. ఇది సేంద్రీయు వ్యవసాయాన్నిప్రోత్స హించడమేకాకుండా న్యాయమైన వాణిజ్యం ద్వారా రైతుల జీవితాలను మెరుగుపరుస్తోంది. పతంజలి తన 'కిసాన్ సమృద్ధి కార్యక్రమం' రైతులకు సేంద్రీయ ఎరువులు, మంచి నాణ్యమైన విత్తనాలు ,తెగులు నియంత్రణ పద్ధతులను అందిస్తోందని కంపెనీ ప్రకటించింది. ఇది భూమి సారాన్ని పెంచుతుంది. పర్యావరణానికి హాని కలిగించదు. పతంజలి ఆయుర్వేద సంస్థ సేంద్రీయ వ్యవసాయం మరియు న్యాయమైన వాణిజ్యం ద్వారా రైతులకు సాధికారత కల్పిస్తోందని పేర్కొంది. దాని వినూత్న పరిష్కారాలు , డిజిటల్ సాధనాలు గ్రామీణ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేస్తున్నాయని చెబుతున్నారు.పతంజలి వాణిజ్య నమూనా రైతులకు వారి పంటలకు మంచి ధర వచ్చేలా చూస్తుంది. మధ్యవర్తులను తొలగించడం ద్వారా , రైతుల నుండి నేరుగా కొనుగోలు చేయడం ద్వారా, కంపెనీ వారి ఆదాయాన్ని పెంచడంలో సహాయపడుతుంది. అదనంగా, పతంజలి కాంట్రాక్ట్ వ్యవసాయ పథకం రైతులకు ఆర్థిక భద్రతను అందిస్తుంది. ఇది రైతులకు ప్రయోజనం చేకూర్చడమే కాకుండా గ్రామాల్లో ఉపాధి , అభివృద్ధిని కూడా ప్రోత్సహిస్తుంది." అని పతంజలి సంస్థ ప్రకటించింది.పతంజలి టెక్నాలజీ రంగంలోకి కూడా అడుగుపెట్టింది. భూమి, వాతావరణ నవీకరణలు , మార్కెట్ ధరల గురించి సమాచారాన్ని అందించే రైతుల కోసం డిజిటల్ అప్లికేషన్‌లను అభివృద్ధి చేసింది. ఈ సాధనాలు రైతులు తమ వ్యవసాయ పద్ధతులను మెరుగుపరచుకోవడానికి , మార్కెట్‌లో పోటీతత్వాన్ని కొనసాగించడానికి సహాయపడతాయి. పతంజలి జైవిక్ ప్రోమ్ వంటి ఉత్పత్తులు భూసారాన్ని పెంచుతాయి. అన్ని రకాల పంటలకు ఉపయోగపడతాయి." అని కంపెనీ ప్రకటించింది. పతంజలి చేసిన ఈ ప్రయత్నం వ్యవసాయాన్ని మారుస్తోంది. పర్యావరణాన్ని కూడా కాపాడుతోంది. దాని పథకాలు రైతులకు వారి సామాజిక బాధ్యతలను నెరవేరుస్తూనే ఆర్థిక ప్రయోజనాలను అందిస్తున్నాయి. ఈ విధంగా, పతంజలి కొత్త పద్ధతులు , న్యాయమైన వాణిజ్య పద్ధతులు భారతీయ వ్యవసాయాన్ని కొత్త శిఖరాలకు తీసుకెళ్తున్నాయి" అని కంపెనీ పేర్కొంది.

# 7,000 లో ఎర్త్ ఆర్బిట్ శాటిలైట్ లతో స్టార్‌లింక్

న్యూఢిల్లీ జూన్ 7, ఎలాన్ మస్క్ కంపెనీ స్టార్‌లింక్ భారత్ లో ఇంటర్నెట్ సేవలు అందించడానికి అవసరమైన లైసెన్స్ పొందింది. స్పేస్ఎక్స్ ద్వారా అందించే శాటిలైట్ ఇంటర్నెట్ , భారతదేశంలో శాటిలైట్ కమ్యూనికేషన్ (సాట్‌కామ్)సేవలను అందించడానికి భారత ప్రభుత్వం నుండి ఆమోదం పొందింది. స్టార్‌లింక్‌కు భారతదేశ టెలికమ్యూనికేషన్స్ విభాగం నుండి గ్లోబల్ మొబైల్ పర్సనల్ కమ్యూనికేషన్ బై శాటిలైట్ లైసెన్స్ లభించింది. ఇప్పటి వరకు ఇలాంటి లైసెన్స్ యూటెల్‌సాట్ వన్‌వెబ్ , జియో శాటిలైట్ కమ్యూనికేషన్స్ కు మాత్రమే ఉన్నాయి.స్టార్ లింగ్ ఈ లైసెన్స్ పొందిన మూడవ సంస్థ2025 మే 7న ఆనీ స్టార్‌లింక్‌కు లెటర్ ఆఫ్ ఇంటెంట్ జారీ అయింది. భద్రతా నిబంధనలను, డేటా సెక్యూరిటీ, జాతీయ భద్రతా మార్గదర్శకాలను పాటించేందుకు స్టార్‌లింక్ హామీ ఇచ్చింది. మరికొన్ని షరతులను పూర్తి చేయడంతో పాటు ఇండియన్ నేషనల్ స్పేస్ ప్రమోషన్ అండ్ ఆథరైజేషన్ సెంటర్ నుండి అదనపు అనుమతులు స్టార్ లింక్ పొందాల్సి ఉంటుంది. 2025 మార్చిలో, స్టార్‌లింక్ భా రిలయన్స్ జియో, భారతి ఎయిర్‌టెల్ తో వ్యూహాత్మక భాగస్వామ్య ఒప్పందాలు కుదుర్చుకుంది. ఈ భాగస్వామ్యాలు స్టార్‌లింక్ శాటిలైట్ ఇంటర్నెట్ సేవలను పంపిణీ చేయడానికి నగర, గ్రామీణ ప్రాంతాల్లో నెట్‌వర్క్ కవరేజ్‌ను మెరుగుపరచడానికి ఉపయోగపడతాయి. జియో , ఎయిర్‌టెల్ తమ రిటైల్ స్టోర్‌లు , ఆన్‌లైన్ ప్లాట్‌ఫారమ్‌ల ద్వారా స్టార్‌లింక్ సేవలను అందిస్తాయి, వీరి మార్కెట్ వాటా కలిపి భారత టెలికాం మార్కెట్‌లో 70 శాతం కంటే ఎక్కువ.స్టార్‌లింక్ సుమారు 7,000 లో ఎర్త్ ఆర్బిట్ శాటిలైట్‌లను ఉపయోగిస్తుంది. అధిక-వేగం, తక్కువ లేటెన్సీ బ్రాడ్‌బ్యాండ్‌ను అందిస్తుంది. సాంప్రదాయ జియోస్టేషనరీ శాటిలైట్‌లకు భిన్నంగా, ఒఖా శాటిలైట్‌లు 550 కి.మీ ఎత్తులో ఉంటాయి, లేటెన్సీని తగ్గిస్తాయి.మరియు స్ట్రీమింగ్, గేమింగ్, వీడియో కాన్ఫరెన్సింగ్ వంటి వాటికి ఈ ఇంటర్నెట్ బాగా ఉపయోగకరం. ఇది పూర్తి వైర్ లెస్. సాంప్రదాయ బ్రాడ్‌బ్యాండ్ అందుబాటులో ఉండని గ్రామాలకు ఉపయోగపడుతుంది.స్టార్‌లింక్ కిట్ కొంటెనే ఇంటర్నెట్ కనెక్షన్ పెట్టించుకోగలరు. ఇందులో శాటిలైట్ డిష్, వై-ఫై రూటర్, కేబుల్స్, పవర్ సప్లై ఉంటాయి. ఈ కిట్ 30 నుంచి యాభై వేల వరకూ ఉంటుంది. నెలావారీ ఇంటర్నెట్ చార్జీలు కూడా ఎక్కువగా ఉండే అవకాశం ఉంది. వైర్లు లేకుండా చిన్న శాటిలైట్ ద్వారా ఇంటర్నెట్ సేవలు అందుతాయి. మరో ఏడాదిలో అందుబాటులోకి వచ్చే అవకాశం ఉంది దేశంలో స్టార్ లింక్ సేవలు ప్రారంభించేందుకు అవసరమైన ట్రయల్ స్పెక్ట్రమ్‌ను దరఖాస్తు చేసిన 15 నుంచి 20 రోజుల్లోగా మంజూరు చేస్తామని టెలికాం శాఖ తెలిపింది. స్టార్ లింక్ ఇప్పటికే 125 దేశాల్లో సేవలను అందిస్తోంది. ప్రస్తుతం దేశంలో చాలావరకు సంప్రదాయ ఇంటర్నెట్ సేవలు వైర్ లెస్ లేదా ఫైబర్ కేబుల్స్ ఆధారంగా అందుతున్నాయి. ఇవి భూమికి సుదూరంగా భూ స్థిర కక్ష్యలో ఉండే ఉపగ్రహాలపై ఆధారపడి ఉన్నాయి. స్టార్ లింక్ సంస్థ తక్కువ ఎత్తులో ఉండే కక్ష్యలో ఉండే ఉపగ్రహాల ద్వారా ఇంటర్నెట్ సేవలను అందిస్తోంది. ప్రస్తుతం స్టార్‌లింక్‌కు చెందిన 6వేల శాటిలైట్లు భూమికి 550 కిలోమీటర్ల ఎత్తులో పరిభ్రమిస్తున్నాయి. స్టార్‌లింక్ అందించే ఇంటర్నెట్ వేగంకూడా ఎక్కువగా ఉండనుంది. ప్రారంభంలో స్టార్‌లింక్ ఇంటర్నెట్ వేగం 100-200 ఓఃఖూ వరకు ఉంటుందని, భవిష్యత్తులో ఇది 600-700 ఓఃఖూ బ్యాండ్ విడ్త్‌తో అత్యధిక వేగాన్ని అందిస్తుందని మార్కెట్ వర్గాలు అంటున్నాయి.

# సిటీలో మరో 3 ఫ్లైఓవర్లు


హైదరాబాద్, జూన్ 7, హైదరాబాద్‌ని విశ్వ నగరంగా అభివృద్ధి చేసి.. ప్రజలకు మెరుగైన సౌకర్యాలను కల్పించడం కోసం మౌలిక వసతులను డెవలప్ చేయడం కోసం రేవంత్ సర్కార్ కీలక నిర్ణయం తీసుకుంది. అలానే నగరంలో ప్రధాన సమస్య అయిన ట్రాఫిక్ కష్టాలకు చెక్ పెట్టడం కోసం రాష్ట్ర ప్రభుత్వం.. హైదరాబాద్ సిటీ ఇన్నోవేటివ్ ట్రాన్స్‌ఫర్మేటివ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ (హెచ్-సిటీ)ని ప్రారంభించిన సంగతి తెలిసిందేదీనిలో భాగంగా నగరం మొత్తం మీద 16 ప్రాంతాల్లో 20.14 కిలోమీటర్ల మేర రూ.2400 కోట్లతో వంతెనలు, అండర్‌పాస్‌లు, రహదారుల విస్తరణ పనులకు సంబంధించిన ప్రాజెక్టుల నిర్మాణం ప్రారంభించనున్నారు. ఈప్రాజెక్ట్‌లో భాగంగా భాగ్యనరంలో విపరీతంగా రద్దీ ఉండే మూడు ప్రాంతాల్లో ఫ్లైఓవర్‌లు నిర్మించేందుకు రెడీ అవుతోంది. మరి ఆ ప్రాంతాలు ఏవి అంటే..హైదరాబాద్ సిటీలో.. వాహనాల రద్దీతో విపరీతమైన ట్రాఫిక్ ఉండే మూడు జంక్షన్లకు పరిష్కారం లభించబోతోంది. రేవంత్ ప్రభుత్వం హెచ్-సిటీ ప్రాజెక్టు కింద రూ.360 కోట్లతో మూడు ఫ్లైఓవర్‌లు, ఓ అండర్‌పాస్ నిర్మాణానికి అంగీకారం తెలిపింది. ఈక్రమంలో జీహెచ్‌ఎంసీ ఇందుకు ప్రతిపాదనలు సిద్ధం చేసింది. ఇంతకు ఆ ఏరియాలు ఏవి అంటే.. బంజారహిల్స్ రోడ్డు నం.3లోని ది లీలా హోటల్ జంక్షన్, పంజాగుట్ట నాగార్జున సర్కిల్ (ఎన్‌ఎఫ్‌సీఎల్)లో నిర్మాణం చేపట్టబోయే ఫ్లైఓవర్‌ల కోసం రూ.210 కోట్లు కేటాయించింది.అలానే రసూల్‌పుర ఎన్టీఆర్ చౌరస్తాపై.. బేగంపేట మెయిన్ రోడ్డును, మినిస్టర్ రోడ్డును కలుపుతూ నిర్మించబోయే ఫ్లైఓవర్‌కు గాను రూ.150 కోట్ల ఖర్చవతుందని అంచనా వేశారు. దీనికి సంబంధించిన భూసేకరణ ప్రక్రియ పూర్తి కాగానే.. టెండర్లు పిలుస్తామని జీహెచ్‌ఎంసీ చెప్పుకొచ్చింది. ఈ ఫ్లైఓవర్లు అందుబాటులోకి వస్తే.. ఈ మూడు ప్రాంతాల్లో ట్రాఫిక్ సమస్యకు పరిష్కారం లభించనుంది అంటున్నారఎన్‌ఎఫ్‌సీఎల్ చౌరస్తాలో నిర్మించబోయే ఫ్లైఓవర్ పొడవు నిర్మాణం 900 మీటర్లు. ఈ నిర్మాణ పనుల కోసం 13 ఆస్తులను సేకరించాలని ప్రభుత్వం భావిస్తోంది. బంజారహిల్స్ రోడ్డు నం.1 నుంచి నాగార్జున సర్కిల్ మీదుగా రోడ్డు నం.3 వైపు వెళ్లే వాహనాల కోసం రెండు లైన్ల ఫ్లైఓవర్ రానుంది. దీని పొడవు 900మీటర్లు. అలానే పంజాగుట్ట నుంచి బంజారహిల్స్ రోడ్డు నం.3 మీదుగా శ్రీనగర్‌కాలనీకి రెండు లైన్ల అండర్‌పాస్ రాబోతుంది.

# 7500 మందిపై కత్తి...

న్యూయార్క్, జూన్ 7,ఆఫ్ఘనిస్తాన్, ఇరాన్, ఇరాక్, లిబియా, సోమాలియా, సూడాన్, సిరియా, యెమెన్ వంటి ముస్లిం దేశాల పౌరులపై నిషేధం విధించిన తర్వాత, నేపాల్ విషయంలో కూడా అమెరికా సంచలన నిర్ణయం తీసుకుంది.అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ నేపాల్‌కు ఇచ్చిన బహిష్కరణ రక్షణను రద్దు చేశారు. ఈ నిర్ణయం తర్వాత, ఇప్పుడు 7,500 మంది నేపాలీలు వెంటనే అమెరికాను విడిచి వెళ్ళవలసి ఉంటుంది.న్యూస్‌వీక్ కథనం ప్రకారం,నేపాల్‌లో పరిస్థితి ఇప్పుడు 2015లో ఉన్నట్లు లేదని, కాబట్టి దాని బహిష్కరణ రక్షణను రద్దు చేస్తున్నట్లు అమెరికా ప్రభుత్వం చెబుతోంది. నేపాల్‌లో భూకంపం కారణంగా అప్పటి అమెరికా ప్రభుత్వం నేపాలీ పౌరులకు ఈ రక్షణను అందించింది. అమెరికాలో దీనిని తాత్కాలిక రక్షిత స్థితి లేదా టిపిఎస్ అంటారు. దీనిలో, తమ దేశంలోని చెడు పరిస్థితుల దృష్ట్యా అమెరికాలోకి వెళ్లి నివసించాలనుకునే వారికి అమెరికా ప్రభుత్వం రక్షణ హామీ ఇస్తుంది.బహిష్కరణ రక్షణ కింద, ఇతర దేశాల ప్రజలకు పని చేసే హక్కు మాత్రమే ఉంటుంది. అంటే, వారికి పౌరసత్వం లభించదు. అయితే, ట్రంప్ అధికారంలోకి వచ్చిన వెంటనే, ఇప్పుడు ఏ దేశానికీ అలాంటి రక్షణ ఇవ్వబడదని ఆయన సూచించారు. ఇదిలావుంటే, టిపిఎస్ కింద 7500 మంది నేపాల్ పౌరులు అమెరికాలో నివసిస్తున్నారు. దీనిని రద్దు చేసిన తర్వాత, వారు వెంటనే తమ దేశానికి తిరిగి రావాల్సి ఉంటుంది. లేకపోతే, అమెరికా ప్రభుత్వం వారిని బలవంతంగా నేపాల్‌కు తిరిగి పంపవచ్చు.2017లో అధ్యక్షుడైన తర్వాత డొనాల్డ్ ట్రంప్ దానిని అంతం చేయాలని కోరుకున్నారు. కానీ ఇమ్మిగ్రేషన్ విభాగం దానిని వ్యతిరేకించింది. ట్రంప్ చివరి వరకు దీనికి వ్యతిరేకంగా పోరాడుతూనే ఉన్నారు. కానీ విజయం సాధించలేకపోయారు. నేపాల్‌లో పరిస్థితి ఇప్పుడు అలాగే లేదని, కాబట్టి బహిష్కరణ రక్షణకు అర్థం లేదని ట్రంప్ పరిపాలన చెబుతోంది.రెండు రోజుల క్రితమే అమెరికా అధ్యక్షుడు 12 దేశాల ప్రజలను నిషేధించాలని నిర్ణయించారు. ఈ దేశాలలో ఉగ్రవాదం విజృంభిస్తోందని ట్రంప్ సర్కార్ చెబుతోంది. ఆఫ్ఘనిస్తాన్, మయన్మార్ చాడ్ ఖచ్చితంగా దీనికి వ్యతిరేకంగా పెద్ద నిర్ణయం తీసుకుంది.

# కవిత నెక్ట్స్ ఏంటీ...

హైదరాబాద్, జూన్ 7, కొన్ని రోజులుగా తాను అసంతృప్తి వ్యక్తం చేస్తున్నా పట్టించుకోని కేసీఆర్..ఆయనకు మద్దతుగా ధర్నా చేశాక కచ్చితంగా స్పందిస్తారని కవిత భావించారట.ఒక్క లేఖ. బీఆర్ఎస్‌తో ఆమె బంధంపై సస్పెన్స్‌ను కంటిన్యూ చేస్తోంది. కవిత బీఆర్ఎస్‌లో ఉన్నారా.? వీడారా అన్నది తేలని ప్రశ్నగా ఉంది. ఇదే సమయంలో ఆమె పొలిటికల్ ఫ్యూచర్ కూడా డైలమాలో పడిందన్న టాక్ వినిపిస్తోంది. తన అసంతృప్తి గళంతో కేసీఆరే పిలిచి మాట్లాడుతారని ఊహించారట కవిత. కానీ పరిస్థితి అందుకు భిన్నంగా ఉందంటున్నారు. గులాబీ బాస్ కేసీఆర్ కవిత కామెంట్స్ విషయంలో చాలా సీరియస్‌గా ఉన్నారని టాక్. ఏదైనా సమస్య ఉంటే డైరెక్టుగా తన దగ్గరకు వచ్చి చెప్పి ఉంటే బాగుండేదని..లెటర్ రాసి రాద్ధాంతం క్రియేట్ చేసిందనే ఆగ్రహంతో ఉన్నారట గులాబీబాస్ కేసీఆర్.పార్టీలో లోటుపాట్లపై కేసీఆర్‌కు లేఖ రాసిన కవిత..తండ్రి కేసీఆర్ దేవుడని, ఆయన చుట్టూ దెయ్యాలు ఉన్నాయని కామెంట్స్ చేసి పెద్ద చర్చకు దారితీశారు. తాను కేసీఆర్‌కు రాసిన లేఖ ఎలా లీక్ అయ్యిందో తేల్చాలని పట్టుబట్టారు. ఇదే సమయంలో సోదరుడు, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌ను టార్గెట్ చేస్తూ పలు వ్యాఖ్యలు చేసింది కవిత. ఈ క్రమంలో కవిత ఏదో పెద్ద నిర్ణయం తీసుకోబోతున్నారన్న చర్చ జరిగింది. అంతలోనే మళ్లీ రూట్ మార్చిన కవిత? తండ్రి కేసీఆర్‌కు కాళేశ్వరం కమిషన్ నోటీసులిచ్చిన అంశంపై..హైదరాబాద్ ఇందిరా పార్క్ ధర్నా చౌక్ దగ్గర నిరసన తెలిపింది. అయితే ఆ ధర్నా చేయడం వెనుక కవిత ప్లాన్ వేరే ఉందని..ఆ స్ట్రాటజీ వర్కౌట్ అయినట్లు కనిపించడం లేదన్న టాక్ వినిపిస్తోంది.బీఆర్ఎస్‌లో కేసీఆరే సుప్రీం లీడర్. అందులో ఎవరికీ అనుమానాలు లేవు. అలాంటి కేసీఆర్‌కు మద్దతుగా కవిత ధర్నా చేస్తే అక్కడ ఒక్క గులాబీ జెండా కూడా కనిపించలేదు. కవిత ఇన్వైట్ చేశారో లేదో..లేక ఆమె పిలిచినా ఎవరు రాలేదేమో కానీ..ఒక్క బీఆర్ఎస్ లీడర్ కూడా ఆమె



నిర్వహించిన ధర్నా వైపు రాలేదు. గతంలో కవిత ఎప్పుడు కార్యక్రమాలు నిర్వహించినా పోటా పోటీగా వచ్చి అటెండెన్స్ వేయించుకునే గులాబీ పార్టీ నేతలు ఇప్పుడు మాత్రం మొహం చాటేశారు.అయితే కవిత ఇన్ని రోజులు చేసిన కార్యక్రమాలు ఒక ఎత్తు. ఇప్పుడు కేసీఆర్‌కు మద్దతుగా నిర్వహించిన మహాధర్నా మరో ఎత్తని అంటున్నారు పొలిటికల్ ఎనలిస్టులు. తెలంగాణ జాగృతి పేరుతో వందల కార్యక్రమాలు చేసిన కవితకు ప్రతీ సందర్భంలో మద్దతుగా వెంట నడిచింది బీఆర్ఎస్ క్యాడర్. ఎక్కడైనా..ఎప్పుడైనా కవితను నెత్తిన పెట్టుకుని చూసుకున్నారు గులాబీ పార్టీ కార్యకర్తలు. కానీ తండ్రి కేసీఆర్‌కు ఆమె రాసిన లేఖ లీక్ తరువాత సీన్ మొత్తం మారిపోయింది.కేసీఆర్ అంటే బీఆర్ఎస్, బీఆర్ఎస్ అంటే కేసీఆర్. అలాంటి ఆయనకు మద్దతుగా చేసిన ధర్నాలో గులాబీ జెండాలు, కండువాలు పెట్టకపోవడమంటే కవిత తనకు తానుగా పార్టీకి దూరం అవుతున్నారా అన్న సందేహాలు కలుగుతున్నాయి. ఇన్నాళ్లు కవిత ఏం మాట్లాడినా, లేఖలు రాసినా ఆమె ప్రయాణం మాత్రం బీఆర్ఎస్‌తోనే ఉంటుందని అనుకున్నారంతా. కానీ రోజు రోజుకు ఆమె తీరు చూస్తోంటే మాత్రం బీఆర్ఎస్‌తో తెగదెంపులు చేసుకున్నట్టే కనిపిస్తోందన్న చర్చ జరుగుతోంది.కవిత కేసీఆర్‌కు రాసిన లేఖ లీక్ తర్వాత ఆమె అమెరికా నుంచి వచ్చినప్పటి నుంచి ఏ కార్యక్రమంలో పాల్గొన్నా బీఆర్ఎస్ జెండా కానీ, ఆ పార్టీ నేతలు గాని ఆమె కార్యక్రమాల్లో ఎక్కడా కనిపించడం లేదు. దీన్ని బట్టే పార్టీ కవితను దూరం పెట్టేసిందని, ఆమె ఇప్పుడు ఒంటరి అయ్యారనే చర్చ జరుగుతోంది. ఈ క్రమంలోనే బీఆర్ఎస్ నేతలు కనీసం కవిత పేరే ఎత్తడం లేదంటున్నారు.ఎమ్మెల్సీ కవిత జోలికి ఎవ్వరూ వెళ్లొద్దని పార్టీ నేతలకు బీఆర్ఎస్ అధిష్టానం ఆదేశించిందన్న అన్న టాక్ వినిపిస్తోంది. లేదంటే ఎందుకొచ్చిన గొడవ అనుకుంటూ నేతలే ఆమెతో గ్యాప్ మెయింటెన్ చేస్తున్నారా అన్న చర్చ జరుగుతోంది.

# డ్వాక్రా మహిళలకు లక్ష

విజయవాడ, జూన్ 7, ఆంధ్రప్రదేశ్‌లోని డ్వాక్రా మహిళల పిల్లల చదువు కోసం ప్రభుత్వం 'ఎన్టీఆర్ విద్యా సంకల్పం' పేరుతో కొత్త పథకాన్ని ప్రవేశపెట్టింది. స్త్రీనిధి బ్యాంకు ద్వారా 4% వడ్డీకే రూ.10 వేల నుంచి రూ.లక్ష వరకు రుణం అందిస్తారు. కేజీ నుంచి పీజీ వరకు చదివే విద్యార్థులందరూ ఈ పథకం ద్వారా లబ్ది పొందవచ్చు. దీని ద్వారా పేద విద్యార్థులు ఉన్నత విద్యను అభ్యసించవచ్చు.ఆంధ్రప్రదేశ్‌లో డ్వాక్రా మహిళలకు ప్రభుత్వం తీపికబురు చెప్పింది. డ్వాక్రా మహిళల పిల్లల చదువు కోసం ప్రభుత్వం కొత్త పథకం ప్రవేశపెట్టింది. సెర్ప్ ఆధ్వర్యంలోని స్త్రీనిధి బ్యాంకు ద్వారా రుణాలు ఇస్తారు. ఈ పథకానికి ఎన్టీఆర్ విద్యా సంకల్పంగా పేరు పెట్టాలని అధికారులు ప్రతిపాదించారు. ఇది కేజీ నుంచి పీజీ వరకు చదివే విద్యార్థులందరికీ వర్తిస్తుంది. ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, కళాశాలల్లో చదివే విద్యార్థులు కూడా ఈ పథకం ద్వారా లబ్ధి పొందవచ్చు. స్త్రీనిధి నుంచి తీసుకున్న రుణాన్ని పిల్లల చదువు కోసమే ఉపయోగించాలి. ఫీజులు, పుస్తకాలు, యూనిఫాం కొనుగోలు చేయొచ్చు. సాంకేతిక విద్యకు కూడా ఈ డబ్బును ఉపయోగించవచ్చు. ఊరి నుంచి దూరంగా ఉన్న పాఠశాలలకు వెళ్లే విద్యార్థులు సైకిల్ కొనుక్కోవడానికి కూడా అనుమతి ఉంది. డబ్బును దేనికోసం ఖర్చు చేశారో రసీదులు స్త్రీనిధి అధికారులకు ఇవ్వాలి.ఏపీ ప్రభుత్వం డ్వాక్రా మహిళలకు 4% వడ్డీకే రుణాలు ఇవ్వనుంది. స్త్రీనిధి బ్యాంకు ద్వారా రూ.10 వేల నుంచి రూ.లక్ష వరకు రుణం తీసుకోవచ్చు. పిల్లల చదువుకు భరోసా కల్పించడమే ఈ పథకం ముఖ్య ఉద్దేశం. దీని ద్వారా పేద విద్యార్థులు ఉన్నత విద్యను అభ్యసించవచ్చు. త్వరలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు డ్వాక్రా మహిళలకు ఈ పథకాన్ని ప్రారంభించనున్నారు. గ్రామీణ ప్రాంతాల్లోని పేద మహిళలకు ఈ పథకం ఎంతో ఉపయోగపడుతుందని భావిస్తున్నారు. ప్రస్తుతం స్త్రీనిధి డ్వాక్రా సభ్యులకు 11% వడ్డీతో రుణాలు ఇస్తోంది. అయితే, పిల్లల చదువు కోసం వడ్డీ రేటును తగ్గించారు. తల్లిదండ్రులు ఎక్కువ వడ్డీలకు అప్పులు తెచ్చి ఇబ్బంది పడకుండా ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది.డ్వాక్రా మహిళలు రుణాన్ని వాయిదాల రూపంలో చెల్లించవచ్చు. తీసుకున్న మొత్తాన్ని బట్టి కనీసం 24 నెలల నుంచి గరిష్టంగా 36 నెలల వరకు గడువు ఉంటుంది. ఈ పథకం కోసం ఏడాదికి రూ.200 కోట్లు ఖర్చు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. పిల్లలను చదివించేందుకు తల్లిదండ్రుల చేతిలో డబ్బులు లేక బయట ఎక్కువ వడ్డీలకు తెచ్చి అప్పులపాలవుతున్న విషయాన్ని గుర్తించిన ప్రభుత్వం.. వారికి చేయూతగా నిలిచేందుకు కొత్త పథకాన్ని అమలుచేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ పథకం ద్వారా పేద విద్యార్థులకు మంచి భవిష్యత్తు లభిస్తుందని భావిస్తున్నారుమరోవైపు రాష్ట్రంలో 138 అంగన్‌వాడీ కేంద్రాల ఏర్పాటుకు రూ.11.52 కోట్లు విడుదలకు ప్రభుత్వం అనుమతిచ్చింది. పీఎం జన్ మన్ పథకంలో భాగంగా.. ఒక్కో కేంద్రాన్ని రూ.12 లక్షలతో నిర్మించనున్నారు. ఈ మేరకు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. గిరిజన ప్రాంతాల్లో చిన్నారులు, గర్భిణులు, బాలింతలకు మెరుగైన సేవలందించేందుకు ఈ చర్యలు చేపట్టింది.



## శత్రువులు ఎక్కడో ఉండరు...

### టీడీపీ నేతలకు పక్కలో బల్లెంగా నేతలు

గుంటూరు, జూన్ 7, తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చి ఏడాది కావస్తుంది. ఈ ఏడాదిలోనే తెలుగుదేశం పార్టీకి చెందిన అనేక మంది కార్యకర్తలు, నేతలు హత్యకు గురయ్యారు. అయితే అనేకచోట్ల టీడీపీ నేతల మధ్య ఆధిపత్య పోరు ఈ హత్యలకు కారణమని గుర్తించారు. ప్రకాశం జిల్లాలో వీరయ్య చౌదరి హత్య కేసును పరిశీలించినా, తర్వాత జరిగిన పల్నాడు జంట హత్య కేసులను చూసినా.. తర్వాత తాజాగా అనంతపురంలో టీడీపీ నేత సుధాకర్ నాయుడు హత్యకు కుట్ర కోణం పరిశీలించినా వీటి వెనక ఒకే పార్టీకి చెందిన నేతలుండటం విశేషం. ఆధిపత్య పోరు, అనేక విషయాల్లో భాగస్వామ్యం మధ్య తలెత్తిన విభేదాలు వంటివి ఈ ఘటనలకు కారణాలుగా చెబుతున్నారువీరయ్య చౌదరి హత్యను పరిశీలిస్తే మద్యం, ఇసుకతో పాటు అనేక కాంట్రాక్టు పనులకు తమకు అడ్డుతగులుతున్నారని సొంత సామాజికవర్గానికి చెందిన టీడీపీ నేతలే హత్యచేయించారు. పల్నాడు జంట హత్యలు చేసింది కూడా టీడీపీ నేతలే. అయితే దీని వెనక వైసీపీ మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డితో పాటు అతని సోదరుడు ఉన్నారని పోలీసులు చెబుతున్నారు. అయితే ఈ జంట హత్యలకు పాల్పడింది మాత్రం టీడీపీకి చెందిన వారే కావడం విశేషం. ఇక తాజాగా అనంతపురంలో సుధాకర్ నాయుడును హత్య చేయడానికి భారీ స్కెచ్ వేశారు. దీని వెనక ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అనుచరులు ఉన్నారన్న ఆరోపణలు బలంగా వినిపించడంతో అధినాయకత్వం కూడా సీరియస్ అయింది.గత ఎన్నికల్లో ప్రభాకర్ చౌదరిని కాదని దగ్గుబాటి వెంకటేశ్వర ప్రసాద్ కు అధినాయకత్వం టిక్కెట్ ఇచ్చింది. కూటమికి గత ఎన్నికలలో ఫుల్లు హవా రావడంతో దగ్గుబాటి వెంకటేశ్వర ప్రసాద్ ఎన్నికయ్యారు. మొన్నటి ఎన్నికల్లో దగ్గుబాటి వెంకటేశ్వర ప్రసాద్ గెలుపు కోసం సుధాకర్ నాయుడు తీవ్రంగా శ్రమించారు. సుధాకర్ నాయుడుకు కూడా దగ్గుబాటి ప్రసాద్ ఎన్నికల సమయంలో ప్రాధాన్యత ఇచ్చారు. అయితే అధికారంలోకి వచ్చిన తర్వాత ఇద్దరి మధ్య విభేదాలు తలెత్తినట్లు పోలీసులు ప్రాధమికంగా గుర్తించినట్లు తెలిసింది. ఇద్దరూ టీడీపీ నేతలే కావడంతో పెద్దలకు ఈ సమాచారాన్ని పోలీసులు అందించారు. సుధాకర్ నాయుడును ఎస్పీ జగదీశ్ పిలిచి విచారించారు.సుధాకర్ నాయుడును హత్య చేసేందుకు ఎమ్మెల్యే దగ్గుబాటి వెంకటేశ్వర ప్రసాద్ అనుచరులు ప్లాన్ చేశారని పోలీసులు రహస్యంగా విచారణ జరిపి నివేదిక పంపారు. దీంతో ఇద్దరు టీడీపీ నేతలు కావడంతో పాటు ఇద్దరి నేతల అవసరం పార్టీకి ఉండటంతో టీడీపీ నాయకత్వం అమరావతికి రావాలని పిలిచినట్లు తెలిసింది. ఇద్దరిలో ఎవరిది తప్పు అన్నది తేల్చి క్లాస్ పీకే అవకాశాలు కనిపిస్తున్నాయి. ప్రాణాలు తీసుకునేంత స్థాయిలో విభేదాలు ఎందుకు వస్తున్నాయన్న దానిపై ప్రస్తుతం టీడీపీ నాయకత్వం దృష్టి పెట్టింది. ఇసుక, మద్యం వ్యాపారాలతో పాటు మరికొన్ని కాంట్రాక్టు పనుల విషయంలోనే వివాదాలు పెరిగి అవి కక్ష పెంచుకునేందుకు దారి తీస్తున్నాయని భావించిన అధినాయకత్వం రాష్ట్ర వ్యాప్తంగా ఇటువంటి పరిస్థితులు ఉన్న చోట్ల ముందు జాగ్రత్తలు తీసుకుని నేతల మధ్య విభేదాలను తొలగించే బాధ్యతను ఇన్ చార్జి మంత్రులకు అప్పగించే అవకాశముంది.

## బిల్డర్లకు అదిరిపోయే గుడ్ న్యూస్

నెల్లూరు, జూన్ 7,ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది. రాష్ట్రంలో స్థిరాస్తి వ్యాపారాభివృద్ధి కోసం బిల్డర్లకు బంపరాఫర్ ప్రకటించింది. బహుళ అంతస్తులకు సంబంధించిన డెవలప్‌మెంట్, బెటర్‌మెంట్ ఛార్జీలను బిల్డర్లు ఇకపై వాయిదా పద్ధతిలో చెల్లించే అవకాశం కల్పించింది. ఇంపాక్ట్ ఫీజు, లేబర్‌సెస్ వంటివి విడతలవారీగా వసూలు చేస్తున్నారు. ఈ క్రమంలో ప్రభుత్వం డెవలప్‌మెంట్, బెటర్‌మెంట్ ఛార్జీలను కూడా ఇదే పద్ధతిలో చెల్లించేలా వెసులుబాటు కల్పించింది. దీనికి సంబంధించి పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ ముఖ్యకార్యదర్శి సురేష్‌కుమార్ ఉత్తర్వులు జారీ చేశారు.ఏపీ ప్రభుత్వం రూ.15 లక్షలలోపు ఫీజులైతే ఒకేసారి చెల్లించాల్సి ఉంటుంది.. రూ.15 లక్షల నుంచి రూ.75 లక్షలలోపు ఫీజు 12 నెలల్లో నాలుగు విడతలుగా చెల్లించాల్సి ఉంటుంది.. 12% వడ్డీ ఉంటుంది. అలాగే రూ.75 లక్షలపైన ఉంటే 24 నెలల్లో 8 వాయిదాల్లో 12% వడ్డీతో సమాన వాయిదాల్లో చెల్లించాలని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా బహుళ అంతస్తుల నిర్మాణ ప్రాంతంలో ఇప్పటివరకూ 10% పుర, నగరపాలక సంస్థలకు తనఖా పెడుతున్నారు.. ఇకపై 15 శాతానికి పెంచాలని ప్రభుత్వం నిర్ణయించింది.ఒకేసారి ఛార్జీలను చెల్లించాల్సి రావడం తమకు ఆర్థికంగా ఇబ్బంది అవుతోందని.. ఈ రుసుముల్ని వాయిదా పద్ధతిలో జమ చేసే అవకాశం కల్పించాలని ఇటీవల ప్రభుత్వాన్ని బిల్డర్లు రిక్వెస్ట్ చేసింది. వెంటనే ప్రభుత్వం దీనిపై సానుకూలంగా స్పందించి నిర్ణయం తీసుకుంది. ఛార్జీల పెంపుపై ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంపై నరెడ్కో రాష్ట్ర అధ్యక్షుడు గద్దె చక్రధర్ స్వాగతించారు, హర్షం వ్యక్తం చేశారు. ఈ మేరకు ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంతో బహుళ అంతస్థుల యజమానులకు ఊరట దక్కనుంది. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రియల్ ఎస్టేట్, బిల్డర్ల కోసం కీలక నిర్ణయాలు తీసుకుంది.


## అనకాపల్లిలో నేతల ఎత్తులు

కాకినాడ, జూన్ 7, అనకాపల్లిలోనే అసలు కథంతా నడుస్తుంది. ఇక్కడ కూటమి పార్టీలకు చెందిన ముగ్గురు నేతల మధ్య పెద్దగా సఖ్యత లేనట్లు కనిపిస్తుంది. గత ఎన్నికల సమయంలో టీడీపీ, జనసేన, బీజేపీ కలసి ఆంధ్రప్రదేశ్ లో పోటీ చేశాయి. అయితే అనకాపల్లి విషయానికి వచ్చే సరికి శాసనసభకు జనసేన నుంచి సీనియర్ నేత కొణతాల రామకృష్ణ పోటీ చేశారు. ఇక అనకాపల్లి పార్లమెంటు సభ్యుడిగా బీజేపీకి చెందిన సీఎం రమేష్ ఉన్నారు. ఇక టీడీపీ నుంచి కూడా దాడి వీరభద్రరావు వంటి నేత ఉన్నారు. ముగ్గురి నేతల మధ్య మాత్రం సమన్వయం లేనట్లు కనిపిస్తుందంటున్నారు. పార్టీ క్యాడర్ విషయంలోనూ ఒకింత ఇబ్బందులు ఎదుర్కొంటున్నాన్న ఫిర్యాదులు మూడు పార్టీల కేంద్ర కార్యాలయాలకు అందుతున్నట్లు తెలిసింది. విస్తుపోతున్న లీడర్లు ఎంపీగా ఉన్నప్పటికీ... అనకాపల్లి పార్లమెంటు సభ్యుడిగా సీఎం రమేష్ కడప నుంచి వచ్చి ఇక్కడ పోటీ చేసి కూటమికి వీచిన హవాతో గెలుపొందారు. ఆయన అనకాపల్లిలోనే పూర్తి స్థాయి రాజకీయాలు కేంద్రీకరించరు. ఆయన అనుచరులు అక్కడ పెత్తనం చేస్తున్నారని చెబుతున్నారు. సీఎం రమేష్ అప్పుడప్పుడు అనకాపల్లికి వస్తున్నప్పుడు మాత్రం అందరినీ కలుస్తూ ఆయన కూటమి పార్టీల నేతల మధ్య విభేదాలు లేకుండానే చేస్తున్నారు. కానీ ఆయన అనుచరులమని చెప్పుకునే కొందరు మాత్రం సీఎం రమేష్ పేరు చెప్పుకుని కొన్ని పనులు తీసుకోవడంతో పాటు సిఫార్సులు చేయడంలో ముందుండటంతో పాటు పదవుల విషయంలోనూ వారికే ప్రాధాన్యత దక్కుతుందన్న విమర్శలు వినిపిస్తున్నాయి ఇక సీనియర్ నేత కొణతాల రామకృష్ణ అనకాపల్లి నుంచి జనసేన ఎమ్మెల్యేగా గెలిచారు. గత ఎన్నికలకు ముందు ఆయన వైసీపీలో చేరి టిక్కెట్ తెచ్చుకోగలిగారు. తర్వాత ఆయనకు కేబినెట్ లో చోటు దక్కలేదు. కొణతాల రామకృష్ణ అనకాపల్లి ఎమ్మెల్యే అయినప్పటికీ ఉత్తరాంధ్ర సమస్యలపై గతంలో ఎక్కువ ఫోకస్ పెట్టేవారు. ఉత్తరాంధ్రకు సాగు, నీరు అందించే ప్రాజెక్టును తీసుకు రావాలని కొంతకాలం ఉద్యమాన్ని కూడా నిర్వహించిన కొణతాల ఆయన ఎక్కువగా ఆ ప్రాంత సమస్యలపైనే ఫోకస్ పెట్టారట. అయితే కొణతాల రామకృష్ణ ఎక్కువగా విశాఖపట్నంలో ఉండటంతో అనకాపల్లిలో ఆయన ప్రధాన అనుచరులు హవా కొనసాగిస్తున్నారని విమర్శలు వినిపిస్తున్నాయి.

అనేక పార్టీలు మారిన సీనియర్ నేత దాడి వీరభద్రరావు సయితం తనకు కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినా ఎలాంటి పదవులు రాకపోవడంపై అసంతృప్తిగా ఉన్నారని తెలిసింది. అందుకు సీఎం రమేష్, కొణతాల రామకృష్ణ కారణమని ఆయన నమ్ముతున్నారు. సీఎం రమేష్ తో కాకపోయినా కొణతాల తో దాడి వీరభద్రరావు విభేదాలు ఈనాటివి కావు. దాడి వీరభద్రరావు బహిరంగంగానే కొణతాలపై విమర్శలు చేస్తుండటం, పార్టీ పదవులను కూడా టీడీపీ వారికి దక్కకుండా చేస్తున్నారని, చివరకు తమ కుటుంబాన్ని పక్కన పెట్టిన విషయంలోనూ కొణతాల ఉన్నారని దాడి వీరభద్రరావు అనుమానిస్తున్నారు. అందుకే మూడు పార్టీల నేతల మధ్య విభేదాలు అనకాపల్లిలో మూడు ముక్కలాటగాతయారైందంటున్నారు.

## 5 లక్షల మందితో యోగా

విశాఖపట్టణం, జూన్ 7, జూన్ 21వ తేదీన ప్రధాని మోదీ ఆధ్వర్యంలో విశాఖలో అంతర్జాతీయ యోగా దినోత్సవం నిర్వహించనున్నారు. ఇందుకు ఏపీ ప్రభుత్వం విస్తృత ఏర్పాట్లు చేస్తోంది. అక్కడ ఒకేరోజు 5 లక్షల మంది యోగా చేసేలా ఏర్పాట్లు చేస్తున్నామని సీఎం చంద్రబాబు ప్రకటించారు. గిన్నిస్ వరల్డ్ రికార్డ్ లక్ష్యంగా ఈవెంట్ చేపట్టనున్నారు.కార్యక్రమాన్ని విజయవంతం చేసే దిశగా ఏపీ ప్రభుత్వం అడుగులు వేస్తోంది. జూన్ 21న అంతర్జాతీయ యోగా దినోత్సవం రోజును భారీ స్థాయిలో యోగా కార్యక్రమాలను చేపట్టనుంది. విశాఖలో నిర్వహించే కార్యక్రమానికి ప్రధాని మోదీ హాజరుకానున్నాయి. ఒక్క విశాఖలోనే ఒకే రోజు 5 లక్షల మంది యోగా చేసేలా ఏర్పాట్లు చేస్తున్నారు.రాష్ట్రవ్యాప్తంగా 2 కోట్ల మంది లక్ష కేంద్రాల్లో యోగా సాధన చేసి గిన్నిస్ వరల్డ్ రికార్డ్ సృష్టించాలనే లక్ష్యంతో ఏపీ ప్రభుత్వం ఉంది. 25 లక్షల మందికి యోగా సర్టిఫికెట్లు అందజేయాలని భావిస్తోంది. ఇదే విషయాన్ని తాజాగా ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రకటించారు. యోగా మన జీవితంలో భాగం కావాలని? ఆయుష్ ద్వారా యోగాను ప్రతి ఒక్క ఇంటికి చేర్చేందుకు ఆన్‌లైన్, ఆఫ్‌లైన్ ద్వారా శిక్షణ ఇస్తున్నామని చెప్పారు. లక్ష కేంద్రాల్లో యోగా సాధన చేసి గిన్నిస్ వరల్డ్ రికార్డ్ సృష్టించాలని లక్ష్యంగా పెట్టుకున్నామని వివరించారు.యోగాంధ్ర కార్యక్రమంలో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా యోగా అవగాహన కార్యక్రమాలు పెద్ద ఎత్తున కొనసాగిస్తున్నారు. విశాఖపట్నంలోని ఆర్‌కె బీచ్ నుండి భీమిలి బీచ్ వరకు జరిగే యోగా ప్రదర్శనలో భారీ ఎత్తున ప్రజలు భాగస్వాములవుతారని అధికారులు భావిస్తున్నారు. ఈ ప్రధాన కార్యక్రమానికి ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ముఖ్య అతిథిగా హాజరుకానున్నారు.యోగాంధ్ర కార్యక్రమంలో 2 కోట్ల మందిని భాగస్వాములను చేయాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. ఇందుకోసం పేర్ల నమోదు కార్యక్రమాన్ని కూడా ప్రభుత్వం చేపట్టింది. ఇప్పటికే కోటిపైగా రిజిస్ట్రేషన్లు నమోదయ్యాయి. అంతర్జాతీయ యోగా దినోత్సవం జూన్ 21 నాటికి 2 కోట్ల లక్ష్యాన్ని చేరుకుంటామని అధికారులు ధీమాను వ్యక్తం చేస్తున్నారు. యోగాంధ్ర కార్యక్రమంలో భాగమయ్యేందుకు రిజిస్ట్రేషన్ చేసుకోవాలి. ఇందుకోసం ముందుగా ఇక్కడ ఫామ్ అందుబాటులో ఉంటుంది. మీ వివరాలను నమోదు చేయాలి. జూన్ 21న నిర్వహించే యోగా కార్యక్రమంలో ఎక్కడ పాల్గొంటారనేది సెలెక్ట్ చేయాలి. ఓటీపీ ప్రాసెస్ తర్వాత? రిజిస్ట్రేషన్ ప్రక్రియ పూర్తవుతుంది.



## రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్

విజయవాడ, జూన్ 7,ఆంధ్రప్రదేశ్‌లో రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ లను రాష్ట్రంలో ఆవిష్కరణ, స్టార్టప్‌లు, నైపుణ్య అభివృద్ధి, , ఉపాధి సృష్టిని ప్రోత్సహించే లక్ష్యంతో ఏర్పాటు చేస్తున్నారు. ఈ హబ్‌లు రాష్ట్రంలో సిలికాన్ వ్యాలీ తరహా ఇకోసిస్టమ్‌ను సృష్టించడానికి రూపొందించడానికి ప్లాన్ చేశారు. రాజమండ్రి బొమ్మూరు ప్రాంతంలో ఈ ఇన్నోవేషన్ హబ్ నిర్మాణం జరుగుతోంది. విశాఖపట్నం, విజయవాడ, తిరుపతి, అనంతపురం వంటి ఇతర నగరాలతో పాటు రాజమండ్రి ఒక కీలక కేంద్రంగా ఎంపికైంది. ఈ హబ్‌ను ఈ నెలలోనే ప్రారంభించేందుకు ప్రణాళికలు సిద్ధం చేశారు. స్కిల్ డెవలప్‌మెంట్, స్టార్టప్‌ల ప్రోత్సాహం కోసం ఈ హబ్ ఒక కేంద్రంగా పనిచేయనుంది. యువతకు నైపుణ్య శిక్షణ అందించడం, వినూత్న ఆలోచనలను ప్రోత్సహించడం, స్టార్టప్‌లకు మద్దతు ఇవ్వడం , ఉపాధి అవకాశాలను సృష్టించడం ఈ హబ్ ప్రధాన లక్ష్యాలు. ఈ ప్రాజెక్టులో ×× గ్రీన్‌కో ఎనర్జీ , , అవంతి గ్రూప్ వంటి ప్రముఖ సంస్థలు గవర్నింగ్ కమిటీలో భాగస్వాములుగా ఉన్నాయి. స్థానిక యువతకు నైపుణ్య శిక్షణ ద్వారా ఉపాధి అవకాశాలను మెరుగుపరచడం, స్టార్టప్‌లకు మద్దతు ఇవ్వడం ద్వారా ఆర్థిక వృద్ధికి దోహదపడుతుందని భావిస్తున్నారు. రాజమండ్రిని ఒక స్టార్టప్ కేంద్రంగా మార్చడంలో ఈ హబ్ కీలక పాత్ర పోషిస్తుందని భావిస్తున్నారు. సెంటర్ నిర్వహణ కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సామాజిక బాధ్యత కింద దిగ్గజ పారిశ్రామిక సంస్థలు నిధులు సమకూరుస్తాయి. వ్యక్తిత్వ వికాసం, నైపుణ్యాభివృద్ధి, పోటీతత్వం వంటి వాటిలో ట్రైనింగ్ ఇ ఇస్తారు. పౌర సేవలందించే ప్రభుత్వ కార్యక్రమాలలోనూ ఆర్‌టీఐహెచ్ భాగస్వామ్యం అవుతుంది. భవిష్యత్తు టెక్నాలజీలైన క్వాంటమ్, ఆర్టిఫిషియల్ జనరల్ ఇంటెలిజెన్స్ వంటి వాటిల్లో స్టార్టప్‌లకు సహకారం అందిస్తుంది. వ్యవసాయం, అనుబంధ రంగాల్లోనూ, ఆక్వా, మెరైన్ రంగాల్లోనూ సేవలు అందిస్తుంది. టెక్స్‌టైల్ ఇన్నోవేషన్, అపెరల్, ప్రత్యామ్నాయ ఫైబర్, ఇంధనం, క్లీన్‌టెక్, పునరుత్పాదక ఇంధన రంగాలు, లైఫ్‌సైన్స్, ఫార్మా అండ్ హెల్త్ రంగాలలో నూతన ఆవిష్కరణలను ప్రోత్సహిస్తుందని ప్రభుతవం చెబుతోంది. పట్టణ రవాణా, సముద్ర రవాణా, సామాజిక వ్యాపారం, గ్రామీణ ఔత్సాహిక మహిళా పారిశ్రామిక, వాణిజ్యవేత్తలకు శిక్షణను ఇస్తుంది. ఏపీలో ఐదు సంవత్సరాల్లో 20,000 స్టార్టప్‌లను ఏర్పాటు చేస్తారు. ఇందులో తయారీ, సాంకేతిక వ్యవసాయం, టెక్స్‌టైల్స్, డిజిటల్, క్లీన్ ఎనర్జీ, ఆరోగ్య రంగాల్లో యువతకు ఉపాధి అవకాశాలు కల్పిస్తారు. ఒక్కో స్టార్టప్‌లోనూ రూ. 10 లక్షల నుంచి కోటి రూపాయల దాకా మొత్తంగా రూ. 1,000 కోట్ల పెట్టుబడులు సమీకరిస్తారు. ఈ స్టార్టప్‌ల్లో మహిళలకు, యువత, నైపుణ్యం కలిగినవారికి ప్రాధాన్యం ఇస్తారు. స్టార్టప్‌లతో వచ్చే ఐదేళ్లలో లక్ష ఉద్యోగాలను కల్పించాలని లక్ష్యంగా ప్రభుత్వం నిర్దేశించుకుంది.

## ఆ పది మంది నేతలేనా....

విజయవాడ, జూన్ 7,అధికారంలో లేనప్పుడు గుర్తింపును నేతలు కోరుకుంటారు. ఈసారి అధికారంలోకి వస్తే ఖచ్చితంగా మంత్రి పదవి దక్కుతుందని భావిస్తారు. గతంలో తెలుగుదేశం పార్టీ ప్రతిపక్షంలో ఉండగా యాక్టివ్ గా ఉన్న నేతలకు ఈసారి చంద్రబాబు కేబినెట్ లో ఎక్కువ మందికి అవకాశం దక్కిందంటారు. నిమ్మల రామానాయుడు, సవిత, హోంమంత్రి వంగలపూడి అనిత, డోలా బాల వీరాంజనేయ స్వామి, అచ్చెన్నాయుడు, కొల్లు రవీంద్ర, గొట్టిపాటి రవికుమార్, టీజీ భరత్ లాంటి వారికి చంద్రబాబు మంత్రివర్గంలో అవకాశం ఇచ్చారు. వీరంతా కేవలం గతంలో ప్రతిపక్షంలో ఉన్నప్పుడు యాక్టివ్ గా ఉండి, అనేక కేసులు ఎదుర్కొనడమే కాకుండా తెగించి పోరాటం చేయడమే కాకుండా పార్టీ కార్యకర్తలకు అండగా నిలబడాలనే ఈ అవకాశం ఇచ్చారు.. జర జాగ్రత్త పోరాడిన వారికి... సామాజికవర్గాలను కొంత తూకం పాటించినా ప్రతిపక్షంలో ఉన్నప్పుడు పోరాడిన వారికి ఖచ్చితంగా అధికారంలోకి వస్తే ప్రాధాన్యత దక్కుతుంది. అది రాజకీయాలను గమనిస్తున్న వారికి ఎవరికైనా తెలుసు. కానీ వైసీపీలో మాత్రం నేతలు అలా యాక్టివ్ గా ఉండేందుకు ఎవరూ ప్రయత్నించడం లేదు. అధికారంలోకి వచ్చినా తమకు మంత్రి పదవి అవసరం లేదన్న భావనలో ఉన్నట్లుంది. కొందరు మాత్రమే యాక్టివ్ గా ఉంటున్నారు. ఆర్కే రోజా, అంబటి రాంబాబు, పేర్ని నాని, కారుమూరి నాగేశ్వరరావు, గుడివాడ అమర్ నాథ్, భూమన కరుణాకర్ రెడ్డి లాంటి వాళ్లు మాత్రమే యాక్టివ్ గా ఉంటున్నారు. మిగిలిన వారు పెద్దగా కనిపించడం లేదు. అంతే కాదు పార్టీ పిలుపు నిచ్చిన పార్టీ కార్యక్రమాల్లో పాల్గొనడం మినహా వారి భాగస్వామ్యం అంతగా లేదు. నేతల పెర్ ఫార్మెన్స్ చూసి... ఇప్పుడ వైసీపీ అధినేత జగన్ ఈ విషయంలో ఒకింత సీరియస్ గానే ఉన్నారని తెలిసింది. అన్ని నియోజకవర్గాల నుంచి నేతల పెర్ ఫార్మెన్స్ పై నివేదికలను తెప్పించుకుంటున్నట్లు సమాచారం. ఇటీవల అంటే జూన్ 4వ తేదీన వైఎస్ జగన్ ఏపీ వ్యాప్తంగా వెన్నుపోటు దినంగా నిర్వహించాలని పిలుపు నిచ్చారు. కానీ అందులో కొందరు నేతలు అలా వచ్చి ఇలా వెళ్లారని తెలిసింది. కేవలం పది మంది వరకూ నేతలు మాత్రమే బాగా కష్టపడి కార్యకర్తలను సమీకరించడంలో కానీ, జనంలోకి తమ కార్యక్రమాన్ని తీసుకెళ్లడంలో సక్సెస్ అయ్యారని వైఎస్ జగన్ కు నివేదికలు అందినట్లు తెలిసింది. మిగిలిన వారు కొందరు అసలు కార్యక్రమంలో పాల్గొనకుండా తమ ముఖ్య అనుచరులచేత మమ అనిపించి ఫొటోలు కేంద్ర కార్యాలయానికి పంపినట్లు పసిగట్టారు.. దీంతో మరోసారి వైసీపీ అధికారంలోకి వస్తే ఈసారి కష్టపడిన నేతలకు మాత్రమే కేబినెట్ లో స్థానం కల్పించే అవకాశముందన్న ప్రచారం ఊపందుకుంది. అయినా నేతలు మాత్రం కేసులకు భయపడి బయటకు రావడం లేదు. 175 నియోజకవర్గాల్లో కేవలం ఇరవై నుంచి పాతిక నియోజకవర్గాల్లోనే నేతలు యాక్టివ్ గా ఉన్నట్లు వైసీపీ అధినేతజగన్ కు అందిన నివేదికలలో తేలిందని తెలిసింది.

## నేడు ప్రపంచ సముద్ర దినోత్సవం

( పెండ్యాల రామ్ కుమార్, మంథని )

ప్రతి సంవత్సరం జూన్ 8న ప్రపంచవ్యాప్తంగా సముద్ర దినోత్సవాన్ని నిర్వహిస్తారు. సముద్ర రక్షణ గురించి ప్రజల్లో అవగాహన పెంచడంకోసం ఈ దినోత్సవాన్ని జరుపుకుంటున్నారు.1992లో కూడా అవగాహన పెంచడంకోసం ప్రతి ఏటా సముద్ర దినోత్సవం జరపాలని కెనడా ప్రతిపాదించగా, దాని ప్రకారం కొన్ని ఐరోపా దేశాలు నామమాత్రంగానే సాగర దినోత్సవాన్ని నిర్వహించాయి. 2005లో సునామీ వచ్చినపుడు జరిగిన అనర్థాలను దృష్టిలో ఉంచుకొని ఐక్యరాజ్యసమితి 2008, జూన్ 8న తొలిసారిగా ప్రపంచ సముద్ర దినోత్సవాన్ని నిర్వహించింది. సముద్రంలో దొరికే వివిధ రకాల వస్తువుల సేకరణ, బీచ్, ఒడ్డును కాపాడుకోవడం, స్నేహితులు, కుటుంబ సభ్యులతో కలిసి బీచ్‌ను శుభ్రం చేయడం ఈ దినోత్సవ ముఖ్య ఉద్దేశం, ప్రతి ఒక్క దేశం, ప్రతి ఒక్కరూ సాగరశాస్త్రానికి సంబంధించిన పరిజ్ఞానాన్ని పెంచుకోవడం,సముద్రాలను కాపాడుకునే దిశగా ప్రపంచ దేశాలు తమ విధానాలు నిర్ణయించుకోవడం లాంటి కార్యక్రమాలను నిర్వహిస్తారు.

# మద్యం సేవిస్తే నిద్ర బాగా పడుతుందా?



చాలా మందికి మద్యం సేవించిన వెంటనే నిద్ర పట్టినట్లు అనిపిస్తుంది కానీ అది నిజమైన, నాణ్యమైన నిద్ర కాదు. వాస్తవానికి మద్యం దీర్ఘకాలంలో నిద్ర నాణ్యతను దెబ్బతీయడంతోపాటు అనేక నిద్ర సంబంధిత సమస్యలకు దారితీస్తుంది. మద్యం ఒక సెడేటివ్ పదార్థం. ఇది కేంద్ర నాడీ వ్యవస్థను నిదానపరిచి మెదడు కార్యకలాపాలను తగ్గిస్తుంది. దీనివల్ల త్వరగా నిద్రలోకి జారుకున్నట్లు అనిపిస్తుంది. ఆల్కహాల్ మెదడులో ఆల్ఫా తరంగాలను పెంచుతుంది. ఇవి సాధారణంగా విశ్రాంతి తీసుకునే సమయంలో ఉత్పత్తి అవుతాయి. నిద్రించే చక్రానికి భంగం నిద్రలో  అనే దశలు ఉంటాయి.  నిద్ర అనేది అత్యంత గాఢమైన, పునరుత్తేజకరమైన నిద్ర దశ. ఆల్కహాల్ ఖీఇఓ నిద్రను తగ్గిస్తుంది. నిద్ర తక్కువగా ఉండటం వల్ల ఉదయం నిద్రలేచిన తర్వాత అలసిపోయినట్లు, నీరసంగా అనిపిస్తుంది.మొదట్లో త్వరగా నిద్రపట్టినప్పటికీ, ఆల్కహాల్ శరీరంలో జీర్ణమవుతున్న కొద్దీ, నిద్రకు భంగం కలుగుతుంది. అంతేకాకుండా మధ్య రాత్రిలో తరుచుగా మెలకువ వస్తుంది. ంశ్రీబనీ " తరచుగా నిద్ర లేస్తుంటారు ఆల్కహాల్ ఒక డైయూరిటిక్ గా పనిచేస్తుంది. ఇది మూత్రాశయం నుండి నీటిని తొలగించడాన్ని ప్రోత్సహిస్తుంది. దీంతో రాత్రిపూట తరచుగా మూత్ర విసర్జన కోసం లేవాల్సి రాడంతో నిద్రకు ఆటంకం కలుగుతుంది. ఇలా ఆటంకం కలిగి నిద్రలేమికి దారితీస్తుంది. శరీరం ఆల్కహాల్ స్థాయిలు తగ్గినప్పుడు మెదడు మరింత చురుకుగా మారుతుంది. దీనివల్లే నిద్రలేమి కలుగుతుంది. మద్యం గొంతులోని కండరాలను సడలగొడుతుంది.  దీనివల్ల గురక ఎక్కువగా రావడం, లేదా స్లీప్ అప్నియా (నిద్రలో శ్వాస తీసుకోవడంలో ఆటంకం) ఉన్నవారిలో ఆ సమస్య మరింత తీవ్రమవడం జరుగుతుంది. ఇది శ్వాసనాళాన్ని అడ్డుకోవడంతో ఆక్సిజన్ అందక నిద్రకు భంగం కలుగుతుంది. ఆల్కహాల్ గుండె స్పందన రేటును పెంచి నిద్రకు అంతరాయం కలిగిస్తుంది. తర్వాత రోజు నిద్ర లేచినా తలనొప్పి, ఏకాగ్రత లోపించడం జరుగుతుంది. దీర్ఘకాలంలో నిద్ర కోసం మద్యంపై ఆధారపడటం వల్ల గుండె జబ్బులు, కాలేయ సమస్యలు, మధుమేహం వంటివి వస్తాయి.

# ఎండు చేపలు తింటే కలిగే ఆరోగ్య ప్రయోజనాలు తెలిస్తే వెతికి తెచ్చుకు తింటారు!

కొందరు ఎండు చేపలను తినడం అస్సలు ఇష్టపడరు. ఎండు చేపలను చూస్తేనే చిరాకు పడతారు. బాగా వాసన వస్తాయని, వాటిని తినాలంటేనే అనహ్యాంగా ఫీలవుతారు. అయితే పచ్చి చేపల కంటే ఎండు చేపలలోనే, బోలెడన్ని పోషకాలు ఉంటాయని వాటిని గురించి తెలిసిన ప్రతి ఒక్కరు చెబుతారు. ఎండు చేపలలో బోలెడన్ని ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయని అవి ప్రతి ఒక్కరు తెలుసుకోవలసిన అవసరం ఉందని చెబుతున్నారు. ఎండు చేపలలో ఫుల్ పోషకాలు ఎండు చేపలలో ప్రోటీన్లు, విటమిన్లు, మినరల్స్, యాంటీ ఆక్సిడెంట్లు, మన శరీరానికి కావలసిన బోలెడన్ని పోషకాలు ఉంటాయని, ఎండు చేపలలో ఉన్న పోషకాలు తెలిసిన ప్రతి ఒక్కరు కచ్చితంగా వాటిని తప్పనిసరిగా తింటారని చెబుతున్నారు. ఇక ఎండు చేపలతో కలిగే ఆరోగ్య ప్రయోజనాలను గురించి చెబుతూ, మన శరీరంలో రోగనిరోధక శక్తిని పెంపొందించడానికి ఎండు చేపలు దోహదం చేస్తాయని చెపుతున్నారు. ఎండు చేపలతో బోలెడు ఆరోగ్య ప్రయోజనాలు మన ఎముకల బలాన్ని పెంపొందించడానికి, కండరాల నిర్మాణానికి ఎండుచేపలలో ఉండే ప్రోటీన్లు సహకరిస్తాయని చెబుతున్నారు.



ఎండు చేపలలో ఒమేగా 3 ఫ్యాటీయాసిడ్లు పుష్కలంగా ఉండటం వల్ల అది మన గుండె ఆరోగ్యాన్ని కాపాడతాయని చెబుతున్నారు. అంతేకాదు విటమిన్ బి12చేపలలో ఎక్కువగా ఉండటం వల్ల అవి మన మెదడు పనితీరును మెరుగుపరుస్తాయి అని, పొటాషియం ఎక్కువగా ఉండడం వల్ల మన నాడీవ్యవస్థను బలోపేతం చేయడానికి దోహదం చేస్తాయని చెబుతున్నారు. ఎండు చేపలు తింటే ఇమ్యూనిటీ ఎండు చేపలలో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు మన ఇమ్యూనిటీని బలపరుస్తుంది అని చెబుతున్నారు. ఎండు చేపలలో క్యాల్షియం, ఫాస్ఫరస్ అధికంగా ఉండడం వల్ల మన దంతాలు బలోపేతం అవుతాయని, మన శరీరంలో రోగనిరోధక శక్తి పెరగడం వల్ల జలుబు, దగ్గు వంటి సాధారణ వ్యాధుల నుండి మన శరీరానికి రక్షణ కల్పిస్తాయని చెబుతున్నారు, ఎండు చేపలు మహిళల ఆరోగ్యానికి ఎంతగానో దోహదం చేస్తాయని, మహిళలకు వచ్చే మూత్రాశయ సంబంధిత సమస్యలను తగ్గించడంలో దోహదం చేస్తాయని చెబుతున్నారు. కీళ్ళనొప్పులు మాయం పాలిచ్చే తల్లులు ఎండు చేపలను తినడం వల్ల వారిలో పాల ఉత్పత్తి మెరుగుపడుతుందని చెబుతున్నారు. ఎండు చేపలలో ఉండే విటమిన్ బి12 కారణంగా ఎర్ర రక్త కణాల పెరుగుదలకు ఎంతగానో దోహదం చేస్తాయని చెబుతున్నారు. ఎండు చేపలలో లభించే పోషకాలు క్రమం తప్పకుండా తీసుకుంటే కీళ్ల నొప్పుల సమస్య కూడా దూరమవుతుందని చెబుతున్నారు. ఎండు చేపలతో బోలెడు ఆరోగ్య ప్రయోజనాలు కలుగుతాయని చెబుతున్నారు.  ప్రయోజనాలు తెలిస్తే అసలే వదిలిపెట్టరు! వీళ్ళు ఎండు చేపలు తినకుంటేనే మంచిది అయితే కొన్ని రకాల అనారోగ్య సమస్యలతో బాధపడేవారు ఎండు చేపలను తినకుండా ఉంటేనే మంచిదని కూడా సూచిస్తున్నారు. మూత్రపిండాల వ్యాధులు, రక్తపోటు సమస్యలతో బాధపడేవారు, గుండె జబ్బులతో ఇబ్బంది పడుతున్న వారు, చర్మ వ్యాధులతో బాధపడుతున్న వారు, వైద్యుని సంప్రదించిన తర్వాత వైద్యుని సూచన మేరకు మాత్రమే ఎండు చేపలను తినవచ్చని చెబుతున్నారు.

# పురుషులు స్త్రీల కంటే ఎందుకు ఎత్తుగా ఉంటారు?

సాధారణంగా పురుషులు స్త్రీల కంటే ఎత్తుగా ఉండటానికి అనేక కారణాలు ఉన్నాయి. ఇవి జన్యుపరమైన, హార్మోన్ల ప్రభావాలు, పర్యావరణ కారకాల కలయిక లాంటివి ఉన్నాయి. పురుషులలో చీజ క్రోమోజోమ్‌లు ఉండగా, స్త్రీలలో చీచీ క్రోమోజోమ్‌లు ఉంటాయి. ఎత్తును ప్రభావితం చేసే ాఉఊాచీ అనే జన్యువు చీ, జ క్రోమోజోమ్‌లు రెండింటిపై ఉంటుంది. స్త్రీలలో ఒక చీ క్రోమోజోమ్ ఎక్కువగా నిద్రాణంగా ఉన్నప్పటికీ, ాఉఊాచీ జన్యువు కొంతవరకు



పనిచేస్తుంది. ాఉఊాచీ జన్యువు ముఖ్య పాత్ర పురుషులలో చీ, జ క్రోమోజోమ్‌లు రెండూ చురుకుగా ఉంటాయి, ాఉఊాచీ జన్యువు మరింత ఎక్కువగా వ్యక్తమవుతుంది. దీనివల్ల పురుషులలో ఎముకల పెరుగుదల ఎక్కువగా ఉండి ఎత్తు పెరుగుతారు. శాస్త్రవేత్తల అంచనా ప్రకారం ఈ ాఉఊాచీ జన్యువు పురుషుల ఎత్తులో దాదాపు 25% పెరుగుదలకు కారణం. ఎత్తును ప్రభావితం చేసే 700 కంటే ఎక్కువ జన్యువులు ఉన్నాయని శాస్త్రవేత్తలు గుర్తించారు. వీటిలో కొన్ని జన్యువులు స్త్రీలు, పురుషులలో వేర్వేరుగా వ్యక్తమవుతాయి. ఈ అంశం కూడా ఎత్తులో తేడాలకు దారితీస్తుంది. టెస్టోస్టెరాన్ హార్మోన్ కీలక పాత్ర పురుషులలో టెస్టోస్టెరాన్ హార్మోన్ స్థాయిలు ఎక్కువగా ఉంటాయి. ముఖ్యంగా యుక్తవయస్సులో ఈ హార్మోన్ ఎముకల పెరుగుదలను, కండరాల అభివృద్ధిని ప్రోత్సహిస్తుంది. ఇది పురుషుల ఎత్తు పెరుగుదలకు దోహదపడుతుంది. స్త్రీలలో ఈస్ట్రోజెన్ హార్మోన్ స్థాయిలు ఎక్కువగా ఉంటాయి. యుక్తవయస్సులో ఈస్ట్రోజెన్ స్థాయిలు పెరిగినప్పుడు ఎముకల పెరుగుదల ప్లేట్లు త్వరగా మూసుకుపోతాయ. దీనివల్ల స్త్రీల పెరుగుదల పురుషుల కంటే ముందుగా ఆగిపోతుంది. బాల్యంలో మంచి పోషకాహారం ఉండాలి బాల్యంలో మంచి పోషకాహారం లభించడం ఎత్తు పెరుగుదలకు చాలా ముఖ్యం. సరైన పోషకాలు లేకపోవడం వల్ల పెరుగుదల కుంటుపడవచ్చు. బాల్యంలో తీవ్రమైన వ్యాధులు లేదా దీర్ఘకాలిక ఆరోగ్య సమస్యలు ఉన్నట్లయితే అవి కూడా ఎత్తును ప్రభావితం చేస్తాయి. సరైన వ్యాయామం, తగినంత నిద్ర కూడా పెరుగుదలకు సహాయపడతాయి. ఈ కారణాలన్నీ కలిసి పురుషులు సాధారణంగా స్త్రీల కంటే ఎత్తుగా ఉండటానికి దారితీస్తాయి. అయితే ప్రతి వ్యక్తి ఎత్తు వారి తల్లిదండ్రుల నుండి సంక్రమించే జన్యువులు, వారి జీవనశైలి, ఆరోగ్య పరిస్థితులపై ఆధారపడి ఉంటుంది. అందుకే కొంతమంది స్త్రీలు పురుషుల కంటే ఎత్తుగా ఉండటం కూడా మనం గమనించవచ్చు.


# చింతపండును నెల రోజులు పక్కన పెడితే .. శరీరంలో కలిగే అద్భుత మార్పులు ఇవే!

మన తెలుగు వంటకాలలో చింతపండుది ఓ ప్రత్యేక స్థానం. పులుసు, పచ్చడి, పులిహోర, సాంబార్... ఇలా చెప్పుకుంటూ పోతే చింతపండు లేని వంటగదిని ఊహించుకోవడం కష్టమే. ఆ పుల్లపుల్లని రుచి మన నాలుకకు ఎంతగానో నచ్చుతుంది. మరి అలాంటి చింతపండును ఒక్క నెల రోజులు పూర్తిగా పక్కన పెడితే మన శరీరంలో ఎలాంటి మార్పులు చోటు చేసుకుంటాయి? ఇది మంచిదా, కాదా? తెలుసుకోవాలనే ఆసక్తి మీకు కూడా ఉందా? అయితే చదివేయండి.చింతపండును నెల రోజుల పాటు తినడం మానేయడం వల్ల కొన్ని సానుకూల, మరికొన్ని గమనించదగ్గ మార్పులు శరీరంలో కనిపించే అవకాశం ఉంది. అవేంటో చూద్దాం:జీర్ణవ్యవస్థలో మార్పులు:ఎసిడిటీ తగ్గుదల: చాలా మందికి చింతపండు ఎక్కువగా తింటే కడుపులో మంట, గ్యాస్, తేన్పులు వంటి సమస్యలు వస్తుంటాయి. ఇందులో ఉండే ఆమ్ల గుణాలే దీనికి కారణం. ఒక నెలపాటు చింతపండును పూర్తిగా మానేయడం వల్ల, ముఖ్యంగా ఎసిడిటీ సమస్యతో బాధపడేవారికి, ఈ సమస్యల నుంచి గణనీయమైన ఉపశమనం లభించవచ్చు. కడుపు ఉబ్బరం కూడా తగ్గే అవకాశం ఉంది.మలబద్ధకంపై ప్రభావం: చింతపండులో ఉండే సహజ గుణాలు కొంతవరకు మలబద్ధకాన్ని నివారించడానికి సహాయపడతాయి. దీన్ని పూర్తిగా మానేయడం వల్ల కొందరిలో జీర్ణక్రియ వేగం కొద్దిగా తగ్గి, మలబద్ధకం సమస్య తలెత్తే అవకాశం లేకపోలేదు. అయితే, ఇది వ్యక్తిగత జీర్ణశక్తిపై ఆధారపడి ఉంటుంది. పీచుపదార్థాలు ఎక్కువగా ఉండే ఇతర ఆహారాలను తీసుకోవడం ద్వారా దీన్ని అధిగమించవచ్చు.రక్తంలో చక్కెర స్థాయిలపై ప్రభావం:చింతపండును తరచుగా బెల్లం లేదా చక్కెరతో కలిపి వంటకాల్లో వాడతాం (ఉదా: పానకం, కొన్ని పచ్చళ్లు). ఇలా చక్కెరతో కలిపి తీసుకున్నప్పుడు రక్తంలో చక్కెర స్థాయిలు పెరిగే అవకాశం ఉంటుంది. చింతపండుతో పాటు ఈ చక్కెరలను కూడా మానేయడం వల్ల రక్తంలో చక్కెర స్థాయిలపై కొంత సానుకూల ప్రభావం చూపవచ్చు, ముఖ్యంగా మధుమేహం నియంత్రణలో ఉన్నవారికి ఇది మేలు చేయవచ్చు. అయితే, కేవలం చింతపండు మానేయడం వల్ల మాత్రమే భారీ మార్పులు వస్తాయని చెప్పలేం.దంత ఆరోగ్యం మెరుగుపడే అవకాశం:చింతపండులోని ఆమ్ల గుణం (టార్టారిక్ యాసిడ్) దంతాలపై ఉండే ఎనామిల్‌ను కొద్దిగా దెబ్బతీసే అవకాశం ఉంది. తరచుగా, ఎక్కువగా చింతపండు తినేవారిలో దంతాల సున్నితత్వం పెరగవచ్చు. నెల రోజుల పాటు దీన్ని మానేయడం వల్ల దంతాలపై ఈ ఆమ్ల దాడి తగ్గి, దంత ఆరోగ్యం కొంత మెరుగుపడే ఆస్కారం ఉంది.రుచిలో మార్పు:ప్రతిరోజూ చింతపండు రుచికి అలవాటు పడిన నాలుక, దాన్ని మానేయగానే ఆ పుల్లని రుచిని కోరుకోవచ్చు. ఇతర పుల్లని పదార్థాల వైపు మనసు మళ్లే అవకాశం ఉంది. కొంతకాలం తర్వాత, రుచి మొగ్గలు ఈ మార్పుకు అలవాటు పడవచ్చు.శరీరంలో నీటి శాతం:చింతపండులో పొటాషియం వంటి ఖనిజాలు ఉంటాయి. ఇవి శరీరంలో ద్రవాల సమతుల్యతను కాపాడటంలో సహాయపడతాయి. అయితే, సాధారణంగా మనం తీసుకునే చింతపండు పరిమాణం తక్కువే కాబట్టి, దీన్ని మానేయడం వల్ల శరీరంలోని నీటి శాతంలో పెద్దగా తేడాలు రాకపోవచ్చు.అయితే ఈ మార్పులన్నీ అందరిలోనూ ఒకేలా ఉండవని గుర్తుంచుకోవాలి. మీ జీవనశైలి, ఇతర ఆహారపు అలవాట్లు, ఆరోగ్య పరిస్థితిపై ఆధారపడి ఫలితాలు మారవచ్చు. చింతపండు పూర్తిగా అనారోగ్యకరమైనది కాదు. మితంగా తీసుకుంటే దానిలో యాంటీఆక్సిడెంట్లు, ఫైబర్ వంటి ప్రయోజనాలు కూడా ఉన్నాయి. నెల రోజుల పాటు చింతపండు మానేయాలనుకుంటే, మీ ఆహారంలో ఇతర పోషకభరితమైన పదార్థాలు ఉండేలా చూసుకోవడం ముఖ్యం. ఏదైనా ఆహార మార్పులు చేసే ముందు, ముఖ్యంగా మీకు ఏవైనా ఆరోగ్య సమస్యలు ఉంటే, వైద్యుడిని లేదా పోషకాహార నిపుణుడిని సంప్రదించడం అత్యంత శ్రేయస్కరం.ఒక నెల చింతపండు మానేయడం వల్ల కలిగే ప్రభావాలు వ్యక్తిని బట్టి మారుతూ ఉంటాయి. ముఖ్యంగా ఎసిడిటీ సమస్యలు ఉన్నవారికి ఇది కొంత ఉపశమనాన్ని ఇవ్వొచ్చు. అయితే, చింతపండు మన సంప్రదాయ ఆహారంలో ఒక భాగం. దాన్ని పూర్తిగా దూరం పెట్టాలా వద్దా అనేది వ్యక్తిగత నిర్ణయం మరియు ఆరోగ్యంపై ఆధారపడి ఉంటుంది. మీ శరీరం ఎలా స్పందిస్తుందో గమనించడం ఒక ఆసక్తికరమైన ప్రయోగం కావచ్చు, కానీ సమతుల్య ఆహారం, మితమైన వినియోగం ఎల్లప్పుడూ ఆరోగ్యానికి కీలకం అని మర్చిపోకూడదు.



# విపరీతమైన అలసట, కాళ్ళ మంటలు.. మీకీ సమస్య ఉన్నట్టే... జాగ్రత్త!

చాలామంది చిన్న పని చేసినా అలసిపోతుంటారు. అరికాళ్ళు మంటలు, నొప్పులు అంటూ తెగ బాధ పడుతూ ఉంటారు. చేతులు, కాళ్లు తిమ్మిరి వచ్చిందని, విపరీతంగా మరిచిపోతున్నాం అని తెగ బాధపడుతూ ఉంటారు. అయితే అటువంటి వారు ఖచ్చితంగా కొన్ని విషయాలలో జాగ్రత్తలు తీసుకోవాలి. తీసుకునే ఆహారంలో ఉన్న లోపాలను తెలుసుకొని, మన శరీరంలో విటమిన్ లోపాలు అర్థం చేసుకుని అందుకు తగినట్లుగా ఆహారాన్ని ప్లాన్ చేసుకోవాలి. ఈ లక్షణాలు ఉంటే జాగ్రత్త చాలామందికి కాళ్లు చేతులు తిమ్మిర్లు గా ఉండడం, సూదులతో పొడిచినట్టు నొప్పులుగా ఉండటం వంటి లక్షణాలు కనిపిస్తాయి. అయితే ఈ సమస్య విటమిన్ బి 12 లోపం వల్ల వస్తుందని వైద్య నిపుణులు చెబుతున్నారు. డయాబెటిస్ కంట్రోల్ లో లేనివారిలోనూ ఈ సమస్య వస్తుంది. ఈ సమస్య ప్రధానంగా నరాలకు సంబంధించిన సమస్యను కలిగి ఉంటుందని చెబుతున్నారు.  ప్రతీదానికి అలసట ఫీల్ అవుతున్నారా? ఎవరైనా అరికాళ్ళలో, చేతులలో మండుతున్నట్టు అనిపిస్తే దానిని విస్మరించకూడదు అని వైద్యులకు చూపించవలసిన అవసరం ఉందని హెచ్చరిస్తున్నారు. చేతులకు, కాళ్లకు ఎటువంటి గాయాలు కాకుండా మంటగా అనిపిస్తే డాక్టర్లను సంప్రదించాలని చెబుతున్నారు. అంతేకాదు విటమిన్ బి12 లోపం కారణంగా చాలామంది నడుస్తున్నప్పుడు తడబడతారని చెబుతారు. కంటి నిండా నిద్ర పోయినా కూడా ఇంకా అలసటగానే ఉంటుందని, చిన్న చిన్న పనులు చేసి కూడా అలసిపోయినట్లు ఫీలవుతారని చెబుతున్నారు. బలహీనంగా, పాదాలు చల్లబడుతూ ఈ లక్షణాలు ఉంటేసమస్య అదే ఈ పరిస్థితులు దీర్ఘకాలికంగా కొనసాగితే ఇబ్బందులు పడాల్సి వస్తుందని చెబుతున్నారు. విటమిన్ బి12 లోపం ఉన్నవారిలో శరీరంలో రక్తప్రసరణ సరిగా లేకపోవడం వల్ల పాదాలు చల్లగా ఉంటాయని చెబుతున్నారు. చాలా బలహీనంగా ఉండడం, శ్వాస ఆడకపోవడం, తల తిరగడం, కళ్లు తిరగడం, చర్మ సమస్యలు, అలసట, గుండె దడ, ఏకాగ్రత లేకపోవడం వంటి అనేక సమస్యలు విటమిన్ బి12 లోపం వల్ల వస్తుందని చెబుతున్నారు. ఖనీలివతీవట ఃఎ " విటమిన్ బీ 12 లోపాన్ని అసలే నిర్లక్ష్యం చెయ్యొద్దు విటమిన్ బి 12 లోపం ఉంటే పాదాలు పసుపు రంగులోకి మారుతాయని చెబుతున్నారు. పాదాలలో రక్త ప్రవాహం నిదానిస్తుందని ఫలితంగా నొప్పులు, సూదులతో గుచ్చినట్టు పోటు ఇబ్బంది పెడతాయని చెబుతున్నారు. కనుక విటమిన్ బీ 12 లోపాన్ని అసలే నిర్లక్ష్యం చెయ్యకూడదు. ఆహారంలో పుష్కలంగా విటమిన్ బీ 12 ఉండేలా చూసుకోవాలి, సమస్య తీవ్రమైతే వైద్యులను సంప్రదించాలి.




# వీరమల్లు : జనాలు అసూయ పడుతున్నారట!



పవన్ కళ్యాణ్ 'హరి హర వీరమల్లు' సినిమా ఈనెలలో విడుదల కావాల్సి ఉన్నా వీఎఫ్ఎక్స్ వర్క్ ఆలస్యం కావడంతో వాయిదా పడ్డ విషయం తెల్సిందే. ఈ నెల చివరి వరకు విడుదల చేయాలని భావించినప్పటికీ అది సాధ్యం కాదని తేలిపోయింది. అన్ని అనుకున్నట్లుగా జరిగితే జులైలో సినిమా విడుదల ఉండే అవకాశం ఉంది. థియేట్రికల్ బిజినెస్ కాలేదు అంటూ పుకార్లు వినిపిస్తున్న నేపథ్యంలో చిత్ర యూనిట్ సభ్యులు కొట్టి పారేశారు. సినిమాకు మంచి స్పందన వస్తుందనే విశ్వాసంను దర్శకుడు జ్యోతికృష్ణ చెప్పుకొచ్చాడు. తాజాగా ఈ సినిమా ప్రమోషన్ కార్యక్రమంలో దర్శకుడు జ్యోతికృష్ణ మాట్లాడుతూ ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. మచిలీపట్నంలో బీచ్ ఫెస్టివల్‌ను నిర్వహించారు. ప్రభుత్వం తరపున మంత్రులతో పాటు, పలువురు ఎమ్మెల్యేలు ఈ వేడుకలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా హరిహర వీరమల్లు సినిమా టీం సైతం అక్కడ సందడి చేశారు. హీరోయిన్ నిధి అగర్వాల్ చిత్ర యూనిట్ సభ్యులతో కలిసి ప్రేక్షకులను అలరించింది. ముఖ్యంగా ఆమె వేసిన స్టెప్స్ అందరి దృష్టిని ఆకర్షించాయి. అంతే కాకుండా పలువురు ప్రముఖులు పవన్ కళ్యాణ్ గురించి, ఆ సినిమాల గురించి వ్యాఖ్యలు చేశారు. క్రిష్ హరిహర వీరమల్లు సినిమా నుంచి తప్పుకోవడంతో జ్యోతికృష్ణ ఈ సినిమా దర్శకత్వ బాధ్యతలను తీసుకున్న విషయం తెల్సిందే. బీచ్ ఫెస్టివల్‌లో ఆయన మాట్లాడుతూ సినిమాపై అంచనాలు పెంచారు. . పవన్ కళ్యాణ్ గారితో వర్క్ చేయడం అదృష్టంగా భావిస్తున్నాను. నేను పవన్ కళ్యాణ్ సర్‌ను డైరెక్ట్ చేయడం చూసి చాలా మంది అసూయ పడుతున్నారు. నాకు పవన్ సర్‌తో కలిసి వర్క్ చేసే అవకాశం రావడంను చూసి చాలా మంది అసూయ పడుతున్న విషయంను నేను గుర్తించాను. ఎంతో అదృష్టం ఉంటే తప్ప ఇలాంటి అవకాశం దక్కదు అనే ఉద్దేశంతో జ్యోతికృష్ణ ఈ వ్యాఖ్యలు చేశారు. పవన్ కళ్యాణ్ గారు నాకు అప్పగించిన పనికి పూర్తి న్యాయం చేశాను అని భావిస్తున్నాను. సినిమాను చూసిన తర్వాత పవన్ సర్ నాతో మాట్లాడారు. దాదాపు గంట సమయం నాతో సినిమా గురించి మాట్లాడుతూ ప్రశంసించారు. మరోసారి నాతో కలిసి సినిమా చేయాలని కోరికను ఆయన వ్యక్తం చేశారు. నాకు ఎప్పటికీ ఆయన మాటలు గుర్తుండి పోతాయి. హరిహర వీరమల్లు సినిమా పీరియాడిక్ డ్రామాగా రూపొందింది. ఈ సినిమాలో పవన్ గతంలో ఎప్పుడూ లేని విధంగా విభిన్నమైన గెటప్‌లో కనిపించబోతున్నాడు. ఈ సినిమాలో నిధి అగర్వాల్ హీరోయిన్‌గా నటించగా, కీలక పాత్రలో బాలీవుడ్ బ్యూటీ నటించినట్లు తెలుస్తోంది. ఈ సినిమాకు ఆస్కార్ అవార్డ్ గ్రహీత కీరవాణి సంగీతాన్ని అందించారు. భారీ అంచనాల నడుమ రూపొందిన ఈ సినిమాను ఏఎం రత్నం నిర్మించారు. పవన్ కళ్యాణ్ రాజకీయాలతో బిజీగా ఉన్న కారణంగా దాదాపుగా ఈ సినిమా మూడు ఏళ్లు ఆలస్యం అయింది. ఈ మూడు ఏళ్ల ఎదురుచూపులకు తగ్గట్లుగా ఈ సినిమా ఉంటుందా అనేది వచ్చే నెలలో విడుదల తర్వాత క్లారిటీ వచ్చే అవకాశాలు ఉన్నాయి.

# స్పిరిట్ మూవీ.. దీపిక అండ్ టీమ్ అసలు బాధ అదా?

బాలీవుడ్ స్టార్ హీరోయిన్ దీపికా పదుకొణె కొద్ది రోజులుగా వార్తల్లో నిలుస్తూనే ఉంది. ముఖ్యంగా స్పిరిట్ మూవీతో హాట్ టాపిక్ గా మారింది. పాన్ ఇండియా స్టార్ ప్రభాస్, టాలెంటెడ్ డైరెక్టర్ సందీప్ రెడ్డి వంగా కాంబోలో రూపొందుతున్న ఆ సినిమాలో దీపికను హీరోయిన్ గా ఫిక్స్ చేసినట్లు ఎప్పటి నుంచి టాక్ వచ్చింది. కానీ ఆమెను తప్పించి యంగ్ అండ్ క్రేజీ బ్యూటీ త్రిప్తి డిమ్రిని రంగంలోకి దించారు సందీప్ వంగా. ఆ సమయంలో మూవీ స్టోరీ లీక్ చేస్తున్నారని ఆయన సోషల్ మీడియాలో మండిపడ్డారు. డర్టీ పీఆర్ గేమ్స్ అని కామెంట్ చేశారు. ఇదేనా ఫెమినిజమ్ అని దీపికను ఇండైరెక్ట్ గా క్వశ్చన్ చేశారు. ఏం చేసుకున్నా పర్లేదు.. మొత్తం స్టోరీ లీక్ చేసుకోమని వార్నింగ్ ఇచ్చారు. సందీప్ వంగా పోస్ట్ తర్వాత అసలేం జరిగిందోనని అంతా మాట్లాడుకున్నారు. అయితే దీపిక అనేక కండిషన్స్ పెట్టిందని టాక్ వినిపించింది. ఒక బిడ్డకు ఇటీవల తల్లి అయిన దీపిక రోజుకు తక్కువ గంటలు మాత్రమే పనిచేస్తాననడం, ఎక్కువ పారితోషికం కూడా అడగడంతో సందీప్ ను ఆమెను తప్పించారని వార్తలు వచ్చాయి. అయితే దీపిక కండీషన్స్ పై డిస్కస్ చేయొచ్చని, అంతే గానీ స్టోరీ లీక్ చేయడం కరెక్ట్ కాదని అనేక మంది అభిప్రాయపడ్డారు. అదే సమయంలో ఇప్పుడు మరో వార్త సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. స్టోరీ లీక్ చేయడం వెనుక అసలు కారణం.. త్రిప్తి డిమ్రిని ఫీమేల్ లీడ్ గా ఫిక్స్ చేయడమేనని అంతా డిస్కస్ చేసుకుంటున్నారు. ప్రభాస్ తో యంగ్ బ్యూటీ స్క్రీన్ ను పంచుకుంటుందని ఆమె అంగీకరించలేకపోవడమే ప్రధాన కారణంగా తెలుస్తోంది. ఇప్పుడు ఆ విషయం వైరల్ గా మారడంతో.. ఇది అస్సలు కరెక్ట్ కాదని నెటిజన్లు కామెంట్లు పెడుతున్నారు. యంగ్ బ్యూటీస్ ను ఎంకరేజ్ చేయాలని.. అంతే గానీ ఇలా అస్సలు అంగీకరించకుండా ఉండకూడదని అభిప్రాయపడుతున్నారు. ఇక సినిమా విషయానికొస్తే.. ప్రభాస్ పవర్ ఫుల్ పోలీస్ ఆఫీసర్ పాత్రలో కనిపించనున్నారు. త్రిప్తి డిమ్రితోపాటు మరో ఇద్దరు ముద్దుగుమ్మలు కూడా నటిస్తున్నారని తెలుస్తోంది. హర్షవర్ధన్ రామేశ్వర్ మ్యూజిక్ అందిస్తున్నారు. బాలీవుడ్ బడా నిర్మాత భూషణ్ కుమార్ రూ.300 కోట్ల బడ్జెట్ తో నిర్మించనున్నారు. మరి సినిమా ఎప్పుడు స్టార్ట్ అవుతుందో వేచి చూడాలి.



# రణబీర్ రామాయణం.. రంగంలోకి మరో అగ్ర నటుడు!

నితేష్ తివారి దర్శకత్వంలో రూపొందుతున్న 'రామాయణం' సినిమా భారతీయ సినిమా పరిశ్రమలో భారీ హైప్‌ను సృష్టిస్తోంది. నమిత్ మల్హోత్రా, హీరో యష్ సంయుక్తంగా నిర్మిస్తున్న ఈ చిత్రం రెండు భాగాలుగా విడుదల కానుంది, మొదటి భాగం దీపావళి 2026లో, రెండవ భాగం 2027లో వచ్చే అవకాశం ఉంది. రణబీర్ కపూర్ రాముడిగా, సాయి పల్లవి సీతగా, యష్ రావణుడిగా నటిస్తున్న ఈ సినిమా భారీ ఎఈచీ, భారతీయ సంస్కృతి ఆధారంగా రూపొందుతోంది. ఇక సన్నీ డియోల్ హనుమంతుడిగా, లారా దత్తా కైకేయిగా కనిపించనున్న ఈ సినిమా ఇప్పటికే క్యాస్టింగ్ తో అభిమానులను ఆకర్షించింది.



ఈ సినిమా షూటింగ్ ఇప్పుడు ముంబైలో భారీ సెట్‌లో జరుగుతోంది, హాలీవుడ్ స్టంట్ డైరెక్టర్ గై నారిస్ యాక్షన్ సీక్వెన్స్‌లను డిజైన్ చేస్తున్నాడు. ఈ సినిమా రూ. 850 కోట్ల బడ్జెట్‌తో భారతీయ సినిమా చరిత్రలో అత్యంత ఖరీదైన చిత్రాల్లో ఒకటిగా నిలిచింది. రణబీర్ కపూర్ లార్డ్ రాముడిగా ఇంటెన్స్ లుక్‌తో, యష్ రావణుడిగా భారీ లుక్‌లో కనిపించనున్నాడు. ఇక సినిమా భారతీయ పురాణాన్ని గ్లోబల్ స్థాయిలో చూపించేలా రూపొందుతోందని టీమ్ ప్రకటించింది. తాజా సమాచారం ప్రకారం, 'రామాయణం' సినిమా ఇప్పుడు మరింత పెద్దదిగా మారింది, బాలీవుడ్ నటుడు వివేక్ ఓబరాయ్ ఈ చిత్రంలో చేరనున్నాడట. విద్యుజ్జిహ్వా అనే డెమన్ ప్రిన్స్ పాత్రలో నటిస్తాడని తెలుస్తోంది. ఈ పాత్ర సూర్పనఖ భర్తగా కనిపించనుంది. రకుల్ ప్రీత్ సింగ్ సూర్పనఖల పాత్రలో నటిస్తోంది. విద్యుజ్జిహ్వా రావణుడితో (యష్) పలు సన్నివేశాల్లో కనిపించే అవకాశం ఉందని, ఈ పాత్ర సినిమాకు కొత్త ఆకర్షణను జోడిస్తుందని అభిమానులు అంటున్నారు. ఇక వివేక్ ఓబరాయ్ 'కంపెనీ', 'ఓమ్కారా', 'క్రిష్ 3'లాంటి సినిమాలతో తన నటనతో మెప్పించాడు. ఈ సినిమాలో ఆయన డెమన్ ప్రిన్స్‌గా నటించడం ఈ చిత్రాన్ని మరింత ఆసక్తికరంగా మార్చనుంది. రకుల్ ప్రీత్ సింగ్ రూపంలో సూర్పనఖల పాత్ర గురించి ఇప్పటికే చర్చలు జరుగుతున్నాయి, ఈ జంట కథలో కీలకమైన భాగంగా నిలవచ్చని అంటున్నారు. ఈ సినిమా షూటింగ్ 2025 చివరి నాటికి ఫినిష్ కానుందట. ఇక, ఈ కొత్త జోడీ ఎలా పనిచేస్తుందో అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. 'రామాయణం' సినిమా భారీ ఎఈచీ, హాలీవుడ్ టెక్నాలజీతో రూపొందుతోంది. ఇక సినిమా బాక్సాఫీస్ వద్ద ఎలాంటి ఫలితాన్ని అందుకుంటుందో చూడాలి.



# రహస్య శక్తులతో 'శంబాల' టీజర్

తెలుగు సినిమాల్లో విభిన్న కంటెంట్‌కు ఎల్లప్పుడూ మంచి ఆదరణ ఉంటుంది. ఇక ఈసారి యువ హీరో ఆది సాయి కుమార్ కూడా అదే తరహాలో విభిన్నమైన కథతో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నాడు. 'శంబాల: ఎ మిస్టికల్ వరల్డ్' అనే సినిమాను ఎనౌన్స్ చేసినప్పుడే మంచి పాజిటివ్ వైబ్ క్రియేట్ చేసింది. ఇక టైటిల్‌కి తగినట్లుగానే టీజర్ తో మరింత హైప్ క్రియేట్ చేశారు. మిస్టరీ, మేజిక్, మరియు మానవ విపత్తుల సన్నివేశాలతో టీజర్ హైలెట్ అయ్యింది. యుగంధర్ ముని దర్శకత్వం వహిస్తున్న ఈ సినిమాను షైనింగ్ పిక్చర్స్ బ్యానర్ పై రాజశేఖర్ అన్నభీమోజు, మహీధర్ రెడ్డి నిర్మిస్తున్నారు. ఇక యంగ్ హీరో ఆది సాయికుమార్‌కు ఇది పూర్తిగా డిఫరెంట్ అవతార్ అనే చెప్పాలి. ఇప్పటి వరకూ అతనిలో చూడని లుక్, యాక్షన్ మరియు ఇంటెన్సిటీ ఈ టీజర్‌తో బయటకు వచ్చింది. ఇందులో మొదట వినిపించిన వాయిస్ ఓవర్ "ఈ విశ్వంలో అంతు పట్టని రహస్యాలెన్నో ఉన్నాయి?" అనే లైనే సినిమాపై ఆసక్తిని కలిగించేసింది. "పంచభూతాల్ని శాసించగల శక్తి" అనే డైలాగ్స్ తో కథలో ఉన్న గంభీరతను తెలియజేస్తోంది. శాస్త్రానికి మించిన శక్తులను గుర్తించే ప్రయత్నంగా ఈ కథ ఉందనిపిస్తోంది. టీజర్‌లో చూపించిన విజువల్స్ నిజంగా కొత్తగా ఉన్నాయి. ప్రవీణ్ కె. బంగారి సినిమాటోగ్రఫీకి టాప్ లెవెల్ అనిపించేంత స్థాయిలో బిజీ నైరేటివ్‌ని బలంగా అందించాయి. మరోవైపు శ్రీచరణ్ పాకాల అందించిన బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ టీజర్‌కు బూస్ట్ ఇచ్చింది. విజువల్ ట్రీట్‌తో పాటుగా ఆడియో వాతావరణం కూడా అదిరిపోయేలా ఉంది. కథలో ఊరి మీద పడిన ఒక ఉల్క రూప శక్తి కారణంగా ప్రజలు చనిపోవడం, మానసికంగా ఇబ్బంది పడడం వంటి అంశాలు కథలో ఉన్నట్లు తెలుస్తోంది. అయితే ఇది కేవలం హారర్ కాదు... సైంటిఫిక్ థ్రిల్లర్ కూడా కాదనిపిస్తోంది. ఇది రెండు కోణాల్లో నడిచే మిస్టిక్ డ్రామా అని అనిపిస్తోంది. ఆ శక్తిని ఛేదించేందుకు వచ్చిన హీరో పాత్రలో ఆది సాయి కుమార్ కొత్తగా కనిపించాడు. సీరియస్ పోలీస్ లుక్కులో నటనలో కొత్త లోయర్స్‌ని టచ్ చేశాడు. ఇంతవరకూ ఫ్యామిలీ డ్రామా, కమర్షియల్ ఫార్ములాల్లో కనిపించిన ఆది... ఇప్పుడు మిస్టరీ థ్రిల్లర్‌కి తగ్గ యాక్టింగ్ స్కోప్ ఉన్న పాత్రలో మెప్పించనున్నాడన్న నమ్మకం కలుగుతోంది. టీజర్‌లో విలన్స్, మిస్టిక్ ఎలిమెంట్స్, భయానక వాతావరణం అన్నీ పర్ఫెక్ట్ గా బ్యాలెన్స్ అయి ఉన్నాయి. ఈ రోజుల్లో ఆడియెన్స్ రేంజ్ కు తగ్గ స్కేల్‌కు తగిన సినిమాగా శంభాలా నిలవబోతుందన్న ఆశ ఉత్పన్నమవుతోంది. ఈ టీజర్‌కు వచ్చిన స్పందన చూస్తే సినిమా మీద బజ్ ఒక్కసారిగా పెరిగిపోయింది. ఇదివరకే మేకింగ్ వీడియోలతో అంచనాలు పెంచిన చిత్రబృందం, ఇప్పుడు టీజర్‌తో మరింత క్యూరియాసిటీ క్రియేట్ చేసింది. ఇక త్వరలోనే సినిమాకు సంబంధించిన మరిన్ని అప్డేట్స్ రానున్నాయి.



## పొగాకు రైతులను రోడ్డున పడేసిన కూటమి

**కొనుగోళ్లు లేక అల్లాడుతున్న రైతులు**

**పొగాకు రైతులకు అండగా 11న పొదిలికి జగన్**

**మాజీ మంత్రి కారుమూరి నాగేశ్వరరావు**

అమరావతి,జూన్7(ఆర్ఎన్ఎ): రాష్ట్రంలో పొగాకు పండించిన రైతుల గోడు వర్ణనాతీతంగా ఉందని మాజీ మంత్రి, వైఎస్సార్‌సీపీ రీజనల్ కోఆర్డినేటర్ కారుమూరి నాగేశ్వరరావు మండిపడ్డారు. తాడేపల్లిలోని ఆ పార్టీ కేంద్ర కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ కొనుగోలు చేసే వారు లేక పొగాకు రైతులు అల్లాడుతుంటే కూటమి ప్రభుత్వం నిమ్మకునీరెత్తినట్లు-వ్యవహరిస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. పొగాకు రైతులకు అండగా నిలిచేందుకు ఈనెల 11న ప్రకాశం జిల్లా పొదిలికి మాజీ సీఎం, వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు వైఎస్ జగన్ వెడుతున్నారని వెల్లడించారు. ఒక్క పొగాకే కాకుండా రాష్ట్రంలో కోకో, మామిడి, మిర్చి ఇలా ఏ పంట చూసినా రైతుల కష్టాలను ఆదుకునే వారే కనిపించడం లేదని ధ్వజమెత్తారు. వ్యవసాయం దండుగ అనే రీతిలోనే సీఎం చంద్రబాబు వ్యవహరిస్తున్నారని అన్నారు. పొగాకు రైతుల కష్టాల గురించి తెలుసుకుని, వారికి అండగా ఉండేందుకు మాజీ సీఎం వైఎస్ జగన్ పొదిలి వెడుతున్నారని ప్రకటించగానే, కూటమి ప్రభుత్వం స్పందించి హడావుడిగా పొగాకు కొనుగోళ్ళ విషయంలో చర్యలు తీసుకుంటు-న్నామని ప్రకటించి, చేతులు దులుపుకుంది. వర్షాల వల్ల వైఎస్ జగన్ ముందుగా ప్రకటించిన తేదీకి బదులుగా ఈ నెల 11వ తేదీన వెళ్ళేందుకు సిద్ధపడ్డారు. ఈ విషయం తెలియగానే మళ్లీ మంత్రులు ప్రెస్‌మీట్ పెట్టి రైతులను ఆదుకునేందుకు చర్యలు తీసుకుంటు-న్నామంటూ హామీలు గుప్పిస్తున్నారు. కేవలం మాటలకే తప్ప చేతల పరంగా ఎటు-వంటి చర్యలు కనిపించడం లేదని రైతులు తీవ్ర ఆగ్రహంతో ఉన్నారు. కూటమి ప్రభుత్వం వందల కోట్ల రూపాయలతో కొత్త హెలికాప్టర్‌లను కొనుగోలు చేసేందుకు చూపే శ్రద్ధలో కనీసం రైతులను ఆదుకునేందుకు రూ.1000 కోట్లతో అయినా స్థిరీకరణ నిధిని ఏర్పాటు- చేయలేరా అని రైతులే ప్రశ్నిస్తున్నారు. రాష్ట్రంలో పొగాకు సాగు చేసిన రైతులు కొనుగోలు చేసేవారు లేక అల్లాడిపోతున్నారు. బర్లీ పొగాకును ప్రోత్సహించిన పలు కంపెనీలు తరువాత ఆ పొగాకును కొనుగోలు చేయకుండా మోసం చేస్తున్నా ప్రభుత్వం తమకు పట్టనట్లుగా వ్యవహరిస్తోంది. రెండుమూడు బేళ్ళు కొనుగోలు చేసి, మిగిలిన దానిని వదిలిస్తుండటంతో రైతులు అన్యాయమైపోతున్నారు. మొత్తం ఏడు కంపెనీలు సిండికేట్‌గా మారి రేటు- పెరగకుండా రైతులను దగా చేస్తున్నాయి. ఈ రోజు రైతుల వద్ద మొత్తం 55 మెట్రిక్ టన్నుల పొగాకు నిల్వలు ఉంటే, ఇప్పటి వరకు కేవలం 25 మెట్రిక్ టన్నులు మాత్రమే కొనుగోళ్ళు చేశారు. మిగిలిన పొగాకును దాచుకునేందుకు కూడా అవకాశం లేకపోవడం వల్ల రైతులు ఆందోళన చెందుతున్నారు. ఎకరానికి రూ.1.50 లక్షలు పెట్టు-బడులు పెట్టిన వారికి కనీసం పెట్టిన వ్యయం కూడా గిట్టు-బాటు- కావడం లేదు. తక్షణం మార్క్‌ఫెడ్‌ను రంగంలోకి దింపి పొగాకు కొనుగోళ్ళు జరిపించాలి. గతంలో వైఎస్ జగన్ పాలనలో పొగాకు రైతులు ఇలాంటి పరిస్థితినే ఎదుర్కొంటే ఏకంగా రూ.100 కోట్లు- కేటాయించి కొనుగోళ్ళు చేయించేందుకు చర్యలు తీసుకున్నారు. గతంలో ఈక్రాప్, ఇన్సూరెన్స్ కట్టించి, రైతులకు అండగా నిలిచారు. గతంలో ఒంగోలులో కందులు పండకపోతే ఈ-క్రాప్, ఇన్సూరెన్స్ వల్ల నష్టపోయిన రైతులకు ఎకరానికి రూ.12000 పరిహారం అందింది. రాష్ట్రంలో రైతుల వేదన అరణ్య రోదనగా మిగిలిపోతోంది. రాష్ట్రంలో కోకో రైతులు రూ.900 రేటు- కావాలంటే రూ.450 కొంటు-న్నారు. అదనగా రూ.50 కల్పిస్తామని చెప్పారే తప్ప అది కూడా కల్పించడం లేదు. గత ప్రభుత్వంలో రేటు- పడిపోయిన సందర్భంలో రూ.3000 కోట్లతో ధరల స్థిరీకరణ నిధిని ఏర్పాటు- చేసి, అవసరమైతే మార్క్‌ఫెడ్‌తో కూడా కొనుగోళ్ళు చేయించి రైతులను ఆదుకున్నాం. మిర్చి రైతులను ఆదుకున్న పరిస్థితి కనిపించడం లేదు. అమ్మబోతో అడవి, ప్రజలు కొనబోతే కొరివిలా తయారైందన్నారు. రాష్ట్రంలో దళారీ వ్యవస్థను పెంచిపోషిస్తున్నారు. మామిడి, కోకో, పొగాకు పంటలకు గిట్టు-బాటు- రేటు- కోసం ప్రభుత్వం ఎటు-వంటి చర్యలు తీసుకోవడం లేదు. ధాన్యానికి మద్దతు ధర ఇస్తామని, 24 గంటల్లో సొమ్ము రైతుకు చెల్లిస్తామని చెప్పారు. ఏప్రిల్ 6న ధాన్యం కొనుగోలు చేసి, నేటికీ చెల్లింపులు చేయలేదు. మంత్రి దుర్గేష్‌ను రైతులు నిలదీసిన విషయం వాస్తవం కాదా? సివిల్ సప్లయిస్ మంత్రి నాదెండ్ల మనోహర్ ఏం చేస్తున్నారు? పదిలక్షల మెట్రిక్ టన్నులకు కానూ, 7 లక్షల మెట్రిక్ టన్నులకే పశ్చిమ గోదావరిజిల్లాలో కొనుగోలుకు అనుమతి ఇచ్చారు. మిగలిన ధాన్యంను ఎవరికి అమ్ముకోవాలి? తూర్పు గోదావరి, కృష్ణా, గుంటూరు జిల్లాలోనూ ధాన్యం రైతుల పరిస్థితి ఇలాగే ఉందని కారుమూరి అన్నారు. ఎండీయు వాహనాల వల్లే రేషన్ బియ్యం అక్రమ రవాణా జరుగుతోందని ఆరోపించిన ప్రభుత్వం, ఇప్పుడు ఆ వాహనాలను రద్దు చేసిన తరువాత కూడా అక్రమంగా బియ్యం రవాణా ఎలా జరుగుతోందో చెప్పాలన్నారు.

## సర్వాయి పాపన్న ఆశయాలు నెరవేర్చాలి : శంకర్‌గౌడ్

అనంతగిరి, జూన్ 07 : బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ ఎనలేని కృషి చేశారని ఇంటర్నేషనల్ హ్యూమన్ రైట్స్ తెలంగాణ డైరెక్టర్ మారగాని శంకర్ గౌడ్ అన్నారు. కోదాడ మండలంలోని ఎర్రవరం గ్రామంలో శనివారం సర్వాయి పాపన్న విగ్రహాన్ని ఆవిష్కరించి మాట్లాడారు. మొగలుల పాలనకు వ్యతిరేకంగా, అక్రమ శిస్తు వసూళ్లను అరికట్టాలంటూ గెరిల్లా సైన్యంతో మొగలు చక్రవర్తుల మీద పాపన్న దాడి చేశారన్నారు. గోల్కొండ కోటను ఆక్రమించి పాలించిన ఘనుడు పాపన్న అని కొనియాడారు. ఆయన ఆశయ సాధనకు అంతా కృషి చేయాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘ అధ్యక్షుడు పెండెం శ్రీనివాస్ గౌడ్, ఉపాధ్యక్షుడు బెల్లంకొండ నాగేశ్వరరావు గౌడ్, మాజీ సర్పంచ్ బూర శ్రీనివాసరావు గౌడ్, పీఏసీఎస్ మాజీ ఉపాధ్యక్షుడు బెల్లంకొండ ఉపేందర్ గౌడ్, గౌడ పెద్దలు పాల్గొన్నారు.

## నిత్యజీవితంలో యోగాను భాగం చేసుకోవడం ద్వారా మానసిక ప్రశాంతత

కాకినాడ,వివిధ వృత్తులలో పని చేస్తున్న ప్రతి ఒక్కరు నిత్యజీవితంలో యోగాను భాగం చేసుకోవడం ద్వారా మానసిక ప్రశాంతతతో సమర్థవంతంగా విధులు నిర్వర్తించవచ్చని కాకినాడ జిల్లా కలెక్టర్ షన్మోహన్ పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న యోగాంధ్ర కార్యక్రమంలో భాగంగా జిల్లా అధికార యంత్రాంగం చేపట్టిన 5000 మందితో ప్రత్యేక యోగా కార్యక్రమం శనివారము కాకినాడ మెయిన్ రోడ్డు టూ టౌన్ పోలీస్ నుంచి ఎల్ఐసీ బిల్డింగ్ సెంటర్ వరకు నిర్వహించారు. ఈయోగ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా కలెక్టర్ షణ్మోహన్, ఎమ్మెల్సీలు పేరాబత్తుల రాజశేఖరం, కర్రి పద్మశ్రీ, కాకినాడ సిటీ ఎమ్మెల్యే వనమాడి కొండబాబు, జాయింట్ కలెక్టర్ రాహుల్ మీనా, కాకినాడ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ భావన, అడిషనల్ ఎస్పీ మానిష్ పాటిల్ దేవరాజ్, జిల్లా రెవెన్యూ అధికారి జె. వెంకట్రావు, పాడా పీడీ చైత్ర వర్షిణి, కాకినాడ ఆర్డీవోఎస్.మల్లి బాబు తదితరులు యోగాసనాలు సాధన చేశారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... అంతర్జాతీయ యోగా దినోత్సవం పురస్కరించుకుని రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న యోగాంధ్ర కార్యక్రమాలను జిల్లాలో గత నెల మే 21 నుంచి ఈ నెల 21 వరకు నిర్వహించేందుకు ప్రణాళిక ప్రకారం పనిచేస్తున్నమన్నారు. జూన్ 21న విశాఖపట్నంలో నిర్వహించే అంతర్జాతీయ యోగా దినోత్సవానికి సంబంధించి ఇప్పటివరకు 8.5 లక్షల మంది రిజిస్ట్రేషన్ చేయించుకున్నారని ఆయన తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం సూచించిన మార్గదర్శకాలు ప్రకారం జిల్లాలో శనివారం ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, జూనియర్ కళాశాల ఉపాధ్యాయులతో భారీ స్థాయిలో యోగా కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమానికి జిల్లా వ్యాప్తంగా సుమారుగా 7 వేల మంది హాజరయ్యారని ఆయన తెలిపారు. ఈ యోగ సాధన కేవలం అంతర్జాతీయ యోగా దినోత్సవం రోజు వరకు మాత్రమే పరిమితం కాకుండా నిత్య జీవితాల్లో యోగాను ఒక భాగం చేసుకోవాలన్నారు. యోగాను రోజు సాధన చేయడం ద్వారా మానసిక ప్రశాంతతతోపాటు వివిధ వృత్తుల్లో పనిచేస్తున్న వారు మరింత సమర్థతతో విధులు నిర్వర్తించేందుకు యోగ దోహద పడుతుందని ఆయన తెలిపారు. జిల్లా అంతటా ఈ యోగాంధ్ర కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతొందని తెలిపారు. జూన్ 21న జిల్లా, మండల, గ్రామ స్థాయిలలో యోగా ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో అన్ని వర్గాల ప్రజలను, ప్రజా ప్రతినిధులను భాగస్వామ్యం చేసుకుని నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ రోజు జరిగిన యోగా కార్యక్రమం విజయవంతంగా నిర్వహించడానికి సహకరించిన ప్రజా ప్రతినిధులు, జిల్లా అధికార యంత్రాంగానికి జిల్లా కలెక్టర్ ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. భవిష్యత్తులను ఇదే స్ఫూర్తిని కొనసాగిస్తూ జిల్లా అధికార యంత్రాంగానికి పూర్తి సహకారాన్ని అందించాలని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ కోరారు. ఎమ్మెల్సీ పేరా బత్తుల రాజశేఖరం మాట్లాడుతూ..మే 21 నుంచి జూన్ 21వ తేదీ వరకు అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న యోగాంధ్ర కార్యక్రమంల్లో భాగస్వామ్యం చాలా సంతోషంగా ఉందన్నారు. ప్రతి ఒక్క పౌరుడికి ఆరోగ్యం చాలా అవసరమని, నిత్యం వివిధ రకాల మందులు వాడుతూ ఆరోగ్యం పాడు చేసుకోకుండా యోగ సాధన చేయడం ద్వారా మన ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చు అని తెలిపారు. గౌరవ దేశ ప్రధానమంత్రి, ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు జిల్లాలో దృఢ సంకల్పంతో యోగ కార్యక్రమాలు నిర్వహించుకోవడం శుభ పరిణామని ఆయన తెలిపారు. యోగ ఆంధ్ర కార్యక్రమాలను జిల్లాలో అత్యంత ప్రతిష్టంగా నిర్వహిస్తున్న జిల్లా అధికార యంత్రాంగాన్ని ఎమ్మెల్సీ పేరాబత్తుల రాజశేఖరం అభినందనలు తెలియజేశారు. ఎమ్మెల్సీ కర్రి పద్మశ్రీ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు రాష్ట్ర మంతట పండుగ వాతావరణంలో యోగాంధ్ర కార్యక్రమాలు జరుపుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. గౌరవ రాష్ట్ర ముఖ్యమంత్రి.. పరిశుభ్రత, పచ్చదనం వంటి కార్యక్రమాలతో పాటు అందరి ఆరోగ్యంపైన కూడా ప్రత్యేక శ్రద్ధ చూపిస్తు యోగాంధ్ర

కార్యక్రమం కార్యక్రమాన్ని ప్రణాళిక ప్రకారం నిర్వహిస్తున్నారని ఆమె తెలిపారు. ప్రాచీన కాలం నుంచి భారతదేశంలో యోగాకు ప్రత్యేక స్థానం ఉందని ఈ సందర్భంగా ఎమ్మెల్సీ కర్రి పద్మశ్రీ గుర్తు చేశారు. మన పూర్వీకులు యోగాను సాధన చేయడం ద్వారానే ప్రశాంతమైన జీవనాన్ని గడిపారన్నారు. వారందరినీ స్ఫూర్తిగా తీసుకుని మనం కూడా యోగా సాధనపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆమె తెలిపారు. కాకినాడ స్మార్ట్ సిటీ ఎమ్మెల్యే వనమాడి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ జూన్ 21వ తేదీ అంతర్జాతీయ యోగ డే సందర్భంగా మే 21 నుంచి జూన్ 21 వరకు యోగా గురించి గ్రామస్థాయి వరకు తీసుకెళ్లాలనేది గౌరవ ముఖ్యమంత్రి ఉద్దేశమని ఆయన తెలిపారు. రోజువారి దైనందిన జీవితంలో ప్రతి ఒక్కరు మానసిక ఒత్తిడికి గురి అవుతున్నారని దాని నుంచి బయటపడడానికి యోగ తప్పనిసరి అన్నారు. రాష్ట్రం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు 40 సంవత్సరాలుగా చేస్తున్న యోగవల్ల 80 సంవత్సరాలు అయిన కూడా ఇంకా ఎంతో ఎనర్జిటిక్ గా పనిచేస్తున్నారని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు. రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యానికి అనుగుణంగా యోగాంధ్ర కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహించడం ద్వారా ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ దిశగా అడుగులు వేసేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో భాగంగా యోగా శిక్షకులు రామానంద అందరిచేత ప్రజలు, అధికారులు, యువత మహిళలతో ఆసనాలు సాధన చేయించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, ఆయుష్ వైద్య అధికారి అలీ ఇతర శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఈ ఏడాది నుంచే విద్యార్థులకు అందుబాటులోకి రానున్న బాలుర గురుకుల పాఠశాల

**గురుకుల పాఠశాలను సందర్శించిన అధికారులు,**

**టిడిపి మండల అధ్యక్షుడు చెన్నుపల్లి సుబ్బారెడ్డి**

బ్రహ్మంగారిమఠంఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ కృషితో ఈ విద్యా సంవత్సరం నుంచే విద్యార్థులకు తొట్లపల్లె నందలి బాలుర గురుకుల పాఠశాల అందుబాటులోకి రానున్నట్లు తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు చెన్నుపల్లి సుబ్బారెడ్డి తెలిపారు శనివారం పలు శాఖలకు సంబంధించిన అధికారులతో కలిసి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ మహా గురుకులం బాలుర పాఠశాలలో సందర్శించారు ఈ సందర్భంగా సుబ్బారెడ్డి మాట్లాడుతూ మా ప్రియతమ నేతమైదుకూరు ఎమ్మెల్యే శ్రీ పుట్టా సుధాకర్ యాదవ్ గారి ఆదేశాల మేరకు బ్రహ్మంగారిమఠం మండలం తొట్లపల్లె నందలి డాక్టర్.బి. ఆర్. అంబేద్కర్ మహా గురుకులం బాలురు స్కూల్ ను సందర్శించి అక్కడ చేపట్టవలసిన అభివృద్ధి పనుల కొరకు సంబంధిత అధికారులతో చర్చించామని మండల అధ్యక్షులు చెన్నుపల్లె సుబ్బా రెడ్డితెలిపారు పాఠశాల నందు కావాల్సినటువంటి విద్యుత్ సరఫరా, రోడ్లు, క్రీడా మైదానం మరియు నీటి సౌకర్యం తదితర పనులు వెంటనే ప్రారంభించి ఈ నెల 12 వ తేదీలోపు పూర్తి చేయవలసినదిగా సంబంధిత అధికారులకు ఎమ్మెల్యే గారు ఆదేశించారని ఆయన తెలిపారు ఈకార్యక్రమంలోవిద్యుత్ శాఖ ఉన్నతాధికారులు మైదుకూరు ౦ఆ శ్రీకాంత్, బద్వేల్ ౦ఆ కుళాయప్ప , పంచాయతీరాజ్ ఆఇ మధు, కాంట్రాక్టర్ సందీప్, ప్రిన్సిపాల్ ఉమ మహేష్ మరియు టీడీపీ నాయకులు నాగయ్య, సురేంద్ర తదితరులు పాల్గొన్నారు

# జూలై నెలలో కొత్త మున్సిపాల్టీకి ఎన్నికలు

హైదరాబాద్, జూన్ 7, తెలంగాణ రాష్ట్రంలోని స్థానిక సంస్థలకు ప్రభుత్వం ఈ నెల చివరి వారం లేదా జులై తొలి వారంలో ఎన్నికలు నిర్వహించేందుకు సన్నాహాలు చేస్తోంది. ఈ మేరకు తెలంగాణ క్యాబినెట్ నిర్ణయం తీసుకుంది. దీనికి సంబంధించిన అన్ని ఏర్పాట్లు త్వరితగతిన పూర్తి చేయాలని సీఎం రేవంత్ రెడ్డి అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. గ్రామ పంచాయతీల్లో సర్పంచ్‌లు, వార్డు మెంబర్ల పదవీకాలం 2024 జనవరి 31న ముగిసింది. జిల్లా, మండల పరిషత్తులంటే ఎంపీటీసీల పదవీకాలం జులై 3వ తేదీన, జెడ్పీటీసీల పదవీకాలం జులై 3వ తేదీన ముగిసింది. మున్సిపాలిటీలు, కార్పొరేషన్ల విషయానికి వస్తే చాలా మున్సిపాలిటీలు, కార్పొరేషన్ల పదవీకాలం జనవరి 26, 2025న ముగిసింది. కొన్నింటికి 2021లో ఎన్నికలు జరిగాయి. వాటి పదవీకాలం ఇంకా ఉంది. ఈ పదవీకాలం ముగిసిన స్థానిక సంస్థల్లో ప్రత్యేక అధికారుల ద్వారా పాలన సాగుతోంది. గ్రేటర్ హైదరాబాద్, వరంగల్, ఖమ్మం కార్పొరేషన్లతో పాటు కొన్ని మున్సిపాలిటీలకు 2021లో ఎన్నికలు జరిగాయి. వీటి పదవీకాలం 2026లో ముగియనుంది. తెలంగాణలో 12,991 గ్రామ పంచాయతీలు ఉన్నాయి. కొత్తగా 223 పంచాయతీలను ఏర్పాటు చేశారు. అంతకు ముందు 12,769 పంచాయతీలు ఉండేవి. జిల్లాకో జిల్లా పరిషత్తు ఉంటుంది కాబట్టి, తెలంగాణలోని 33 జిల్లాలకు గాను 33 జిల్లా పరిషత్తులు ఉంటాయి. వీటి పాలనా ప్రతినిధులుగా 33 మంది జెడ్పీటీసీలు ఉన్నారు. తెలంగాణలో 620 మండలాలు ఉన్నాయి. వీటికి మండల పరిషత్తు ఉంటుంది. వీటికి పాలనా ప్రతినిధులుగా 620 ఎంపీటీసీలు ఉన్నారు. తెలంగాణలో కొత్తగా 12 మున్సిపాలిటీలను ఏర్పాటు చేశారు. వీటికి కలుపుకుంటే 153కు పెరుగుతుంది. ప్రస్తుతం 131 మున్సిపాలిటీలు ఉన్నాయి. తెలంగాణలో కొత్తగా ఏర్పడిన/ప్రతిపాదించబడిన మున్సిపల్ కార్పొరేషన్లు మరియు మున్సిపాలిటీల వివరాలు ఇక్కడ ఇవ్వబడ్డాయి. ఈ వివరాలు ఇటీవల వచ్చిన వార్తలు మరియు ప్రభుత్వ ప్రకటనల ఆధారంగా ఉన్నాయి, కొన్నింటికి సంబంధించిన తుది నోటిఫికేషన్లు ఇంకా వెలువడాల్సి ఉండవచ్చు. కొత్త మున్సిపల్ కార్పొరేషన్లు ఇవే

తెలంగాణలో ప్రస్తుతం 13 కార్పొరేషన్లు ఉండగా, కొత్తగా మూడు మున్సిపాలిటీలను కార్పొరేషన్ హోదాకు అప్‌గ్రేడ్ చేశారు. మహబూబ్‌నగర్ మున్సిపాలిటీని కార్పొరేషన్‌గా, మంచిర్యాల మున్సిపాలిటీని కార్పొరేషన్‌గా, కొత్తగూడెం మున్సిపాలిటీని కార్పొరేషన్‌గా అప్‌గ్రేడ్ చేయడం జరిగింది. కొత్తగూడెం కార్పొరేషన్‌గా పాల్వంచ మున్సిపాలిటీ, సుజాత్ నగర్ మండలంలోని కొన్ని పంచాయతీలను విలీనం చేసే ప్రక్రియ కొనసాగుతోంది. కొత్తగూడెం కార్పొరేషన్ ప్రక్రియ దాదాపు పూర్తయినట్లేనని అధికారులు చెబుతున్నారు. ఇక మంచిర్యాల, మహబూబ్‌నగర్ కార్పొరేషన్ల ఏర్పాటు పనులు వేగంగా సాగుతున్నాయి.

కొత్త మున్సిపాలిటీలు ఇవే

..ఖమ్మం జిల్లా ? కల్లూరు

కామారెడ్డి జిల్లా ? బిచ్కుంద

మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా ? ఆలియాబాద్

మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా ? మూడు చింతలపల్లి

మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా ? ఎల్లంపేట

రంగారెడ్డి జిల్లా ? మొయినాబాద్

రంగారెడ్డి జిల్లా ? చేవెళ్ల

మహబూబాబాద్ జిల్లా ? కేసముద్రం

సంగారెడ్డి జిల్లా ? కోహిర్

సంగారెడ్డి జిల్లా ? గడ్డపోతారం

సంగారెడ్డి జిల్లా ? గుమ్మడిదల

సంగారెడ్డి జిల్లా ? ఇస్నాపూర్

మహబూబ్‌నగర్ జిల్లా ? దేవరకద్ర

ఖమ్మం జిల్లా ? ఏదులాపురం

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ? అశ్వరావుపేట

జనగామ జిల్లా ? స్టేషన్ ఘన్‌పూర్

నారాయణపేట జిల్లా ? మద్దూర్

ములుగు జిల్లా ? ములుగు

అయితే స్థానిక సంస్థల ఎన్నికల నాటికి కొత్త మున్సిపాలిటీలకు, కార్పొరేషన్లకు కూడా ఎన్నికలు జరుపుతారా లేదా అన్నది మాత్రం చూడాలి. ఇప్పటికైతే వీటి ఏర్పాటుపై అధికారులు తీవ్రంగా కసరత్తు నిర్వహిస్తున్నారు.

## రైల్వే జోన్ ఉపాధి అవకాశాలు

విశాఖపట్నం,దక్షిణ కోస్తా రైల్వే జోన్ జనర ల్ మేనేజర్ గా సందీప్ మధుర్ నియమిం చారని,ఈ దక్షిణ కొస్తా రైల్వే జోన్ రావడం వల్ల మన రాష్ట్ర యువతకు మెరుగైన ఉపా ధి అవ కాశాలు వస్తాయని రాష్ట్ర కో-ఆపరే టివ్ ఆయిల్ సీడ్స్ గ్రోవర్స్ ఫెడరే షన్ చైర్మన్ విశాఖ జిల్లా తెలుగుదే శం పార్టీ అధ్యక్షులు గండి బాబ్జి చెప్పారు. దక్షిణ కొస్తా రైల్వే జోన్ ఏర్పాటు కావడం వల్ల స్థానిక అవ సరాలు తగినట్టు గా రైల్ తెప్పించు కోవచ్చు ఇక్కడ ఉన్న వ్యవసా యుదారు లకు జోన్ ఏర్పాటు కావడం వల్ల వ్యవసాయ,మత్స్య ఉత్పత్తు లు రవాణా కు అద్భుత అవకాశాలు వస్తా యని తెలిపారు. దక్షిణ కొస్తా రైల్వే జోన్ ఏర్పాటు వల్ల డి అర్ ఎం వ్యవస్థలు ఏర్పడతాయి అని అన్నారు. ఈ సందర్భం గా కేంద్ర ప్రభుత్వానికి ధన్య వాదాలు తెలిపారు. త్వరలో దక్షిణ కొస్తా రైల్వే జోన్ గెజిట్ నోటిఫికేషన్ వస్తోందని, విశాఖ లో ఐటి కంపెనీ లు వస్తున్నాయని,త్వరలో విశాఖ కు మెట్రో వస్తోందని,విశాఖలో ఒక రీజినల్ రింగ్ వస్తుందని అన్నారు.

## వైభవంగా స్వామివారి స్వర్ణ తులసీదళార్చన

సింహాచలం ఆలయ వైదిక సిబ్బంది, ఆలయ అధికారులు ఆధ్వర్యంలో శాస్త్రోక్తముగా శ్రీ స్వామివారికి 108 బంగారు తులసి దళాలతో అత్యంత వైభవంగా స్వర్ణ తులసీదళార్చన నిర్వహించారు. స్వర్ణపుష్పార్చనలో భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై స్వర్ణ తులసీదళార్చన అత్యంత వైభవంగా, సింహాచల పుణ్య క్షేత్రములో దేవస్థాన వేదపండితుల వేదమంత్రాల, నాదస్వర మంగళ వాయిద్యాలతో శాస్త్రోక్తంగా స్వర్ణ తులసీదళార్చన వైభవంగా నిర్వహించారు. అర్చకులు వేకువ జామున స్వామిని సుప్రభాత సేవతో మేల్కొలిపి ప్రాతఃకాల పూజలు సాంప్రదాయ బద్ధంగా నిర్వహించారు. శ్రీ దేవి, భూదేవి సమేత శ్రీ గోవింద రాజు స్వామి వారిని సర్వాంగ సుందరంగా అలంకరించి ఆలయ కల్యాణ మండపములో వేదికపై అధీష్టింప జేసి వేద మంత్రాలు నాధ స్వర మంగళ వాయిద్యాల నడుమ శ్రీ స్వామి వారి స్వర్ణ తులసీదళార్చన , సేవ వైభవంగా నిర్వహించారు. ప్రత్యక్షంగా భక్తులు శ్రీ స్వామి వారి ఆర్జిత సేవలలో పాల్గొని తరించారు

## మహిళతో భర్త అక్రమ సంబంధం

చితకబాదిన భార్య మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో వోయో లాడ్జిలో మాజీ కౌన్సిలర్ గోగుల రాజు, మరో మాజీ కౌన్సిలర్ జయశ్రీ తో కలసి వివాహేతర సంబంధం కొనసాగిస్తుండగా భార్య అనురాధ రెడ్ హ్యాండ్ గా పట్టుకొని భర్త, జయశ్రీ లను చితకబాదింది. పట్టణంలోని గోగుల బజార్ కు చెందిన బీఆర్ఎస్ మాజీ కౌన్సిలర్ గోగుల అనురాధ కథనం ప్రకారం భర్త రాజుతో 13 వ వార్డుకు చెందిన మాజీ కౌన్సిలర్ జయశ్రీ తో కొన్ని సంవత్సరాలుగా వివాహేతర సంబంధం కొనసాగుతుంది. ఈ విషయం పై రెండు సార్లు గొడవ జరిగి పోలీస్ స్టేషన్ వరకు వెళ్లింది..కొన్ని సంవత్సరాల నుండి జయశ్రీ రాజు దంపతులకు భరోసా సెంటర్ లో కౌన్సిలింగ్ ఇస్తుంది..దీన్ని అడ్డు పెట్టుకొని గోగుల రాజుతో పరిచయం పెంచుకుని ని పోలీస్ అండదండలు తనకు ఉన్నాయని నమ్మించి వివాహేతర సంబంధం కొనసాగిస్తుంది. ఇటీవలే ప్రారంభమైన వోయో నీ లాడ్జిలో ఉన్న వీరిని వెంబడించిన అనురాధ ఆగ్రహావేశానికి గురై భర్త తో పాటు జయశ్రీ లపై దాడి చేసింది.

## చంద్రపల్లిలో బడిబాట కార్యక్రమం

**ప్రైవేట్ కు దీటుగా ప్రభుత్వ బడులు**

**ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన బోధన**

**పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పద్మ**

తాండూర్‌తాండూర్ మండలంలోని చంద్రపల్లి గ్రామంలో ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శనివారం బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఇంటింటికీ తిరిగి, 5 సంవత్సరాలు పైబడిన పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని తల్లిదండ్రులను కోరారు. అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పద్మ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో ఉచిత పాఠ్యపుస్తకాలు, నాణ్యమైన విద్య, మరియు మధ్యాహ్న భోజనం వంటి సౌకర్యాలు అందుబాటులో ఉన్నాయని వారు తల్లిదండ్రులకు వివరించారు.

## చింతలపూడి మండలంలో,ఎమ్మెల్యే పల్లె నిద్ర

ఏలూరు,చింతలపూడి మండలంలో నాగిరెడ్డిగూడెం గ్రామంలో శుక్రవారం రాత్రి కూటమి తలపెట్టిన పల్లె వెలుగు- స్వర్ణగ్రామం పథకంలో భాగంగా గ్రామాభివృద్ధిని ప్రోత్సహించేందుకు చేపట్టిన పల్లెనిద్ర కార్యక్రమంలో చింతలపూడి ఎమ్మెల్యే సొంగా రోషన్ కుమార్ పాల్గొన్నారు. ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. గ్రామంలో మౌలిక వసతుల కల్పనకు తీసుకోవాల్సిన చర్యలపై సుదీర్ఘంగా చర్చించారు.

# భవిష్యత్‌ను తీర్చిదిద్దు కోవాలి !

(ఆధ్యాత్మికం )

తిరుమల,జూన్7: భవిష్యత్తు గురించి ముందుగా ప్రణాళికలు వేసుకుని పనిచేసే సామర్థ్యం చాలామందికి ఉండదు. అలా చేస్తేనే విజయం సాధిస్తాం. ఏదైనా ప్రణాళిక, పద్ధతి అవసరం. భగవంతుడి మీద భారం వేసి మిన్నకుంటే కుదరదు. ఎందుకంటే మనం వర్తమానానికి మనమంతా బందీలం అని గుర్తించాలి. పక్కనేఉన్న ప్రమాదాలను, సంతోషాలను అధిగమించి పనిచెయ్యడం ఒక గొప్ప శక్తి. వెనక్కి తగ్గే స్వభావాన్ని విడిచిపెట్టాలి. కళ్లకు కనిపించేదానికన్నా భవిష్యత్తులో గొప్పవి జరగబోతున్నాయని ఊహించడం నేర్చుకోవాలి. మున్ముందు అంతా మంచే జరుగుతందని ఊహించాలి. అందుకు అనుగుణంగా అడుగులు వేయాలి. సాధారణంగా మనం తప్పులు చెయ్యడానికి కారణం- మన దగ్గరగా ఉన్న ప్రమాదాలకు భయపడటం, దూరంగాఉన్న ప్రమాదాలను పట్టించుకోకపోవడం! వాటినిగాని మనం ముందుగా ఊహించి అంచనా వెయ్యగలిగితే చాలా పొరపాట్లు నివారించవచ్చు.ఒకవేళ అనుకోని ప్రమాదం ఏదైనా ఎదురైతే, దాన్ని తెలివిగా మనకు అనుకూలంగా మార్చుకోవాలి. ఆంజనేయుడి తోకకు రావణాసురుడు నిప్పుపెట్టాడు. లంకలో రాక్షసులంతా తెగ ఆనందపడిపోయారు, హనుమంతుడు కాలి బూడిదైపోతాడని. అలా జరగలేదు. లంకనే తన తోకతో తగలబెట్టాడు హనుమంతుడు. ప్రమాదాన్ని తనకు అవకాశంగా ఉపయోగించుకుని చరిత్రలో ఒక గొప్ప రసవత్తరమైన ఘట్టంగా మలిచాడు ఆయన.పనులు ప్రారంభించేటప్పుడు వ్యవహారం నడిపేది మనం. వాటిని ఒక పద్ధతిలో నడిపించేది మనమే. ఒకసారి అవి ప్రారంభమయ్యాక, చాలాసార్లు అవే మనకు దారి చూపిస్తాయి. మన లక్ష్యాన్ని నెరవేరుస్తాయి!

# ఉక్కు పరిశ్రమల ఏర్పాటుతోనే భవిష్యత్

## ఉద్యోగ,ఉపాధి రంగాలను ప్రోత్సహించాలి

కడప,జూన్7: దేశంలో పరిశ్రమలు స్థాపించి నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించడం ముఖ్యం. అలాగే ఈ విషయంలో కొంత నష్టం లేదా కష్టం కలిగిన యువతకు ఉపాధి లక్ష్యంగా ముందుకు సాగాలి. అంతేగానీ వీటి ఏర్పాటు సాధ్యం కాదనుకుంటే దేశంలో లక్షలాదిగా ఉన్న నిరుద్యోగ యువతకు ఉపాధి దక్కదు. కడప, బయ్యారం ఉక్కు కర్మాగారాల ఏర్పాటు సాధ్యం కాదని పక్కన పెట్టరాదు. అలాగే స్థానకంగా లభ్యమవుతున్న ముడిసరుకుని విదేశాలకు తరలిస్తున్న తీరును అడ్డుకునేలా లేదు. కడప, బయ్యారం ఉక్కు కర్మాగారాల ఏర్పాటు సాధ్యం కాదంటూ సెయిల్ గతంలో నివేదిక ఇచ్చినా..దేశం కోసం వీటిని నిర్మించాల్సిందే. కేంద్రప్రభుత్వ దగా స్పష్టమవుతోంది. ఈ అంశంపై ఇరు రాష్ట్ర ప్రభుత్వాలు, ఆర్‌ఐఎన్‌ఎల్, ఎంఎంటిసి, మెకాన్ సంస్థల ప్రతినిధులతో ఒక టాస్క్‌ఫోర్స్‌ను 2016 అక్టోబర్‌లో నియమించారు. అనంతపురం, కడప, కర్నూలు జిల్లాల్లో అపారమైన ఇనుప ఖనిజ నిల్వలున్నాయనీ, అనంతపురం గనుల ఖనిజం నాణ్యత ఎక్కువనీ మెకాన్ సంస్థ నిర్ధారించింది. కడప ఉక్కు కర్మాగారానికి ఆ ఖనిజ నిక్షేపాలను కేటాయిస్తామని రాష్ట్ర ప్రభుత్వం సంసిద్ధతనూ తెలిపింది. వీటన్నిటి ఆధారంగా కడప ఉక్కు కర్మాగార ఏర్పాటు సాధ్యమేనని మెకాన్ సంస్థ సమర్పించిన ప్రాథమిక నివేదికలో పేర్కొంది. ఇలాంటి విషయాల్లో కాలయాపన చేసి చేతులెత్తేయడం ద్వారా బృహత్తర లక్ష్యాన్ని దెబ్బతీయడం కాక మరోటి కాదు. ఇలా చేయడం ద్వారా నిరుద్యోగ యువతకు ఉన్న అవకాశాలను దెబ్బతీయడం తప్ప మరోటి కాదు. కడప ఉక్కు విషయంలో మోసాన్ని రాష్ట్ర ప్రజలు ముక్త కంఠంతో నిరసించాలి. మెకాన్ సంస్థ సమర్పించిన ప్రాథమిక నివేదికను గురించి ప్రస్తావించలేదంటేనే కడప ఉక్కుపట్ల కేంద్రం ఎంత ప్రతికూలంగా వుందో స్పష్టమవుతోంది.. రైల్వే జోన్ ఏర్పాటుపైనా ఎన్‌డిఎ ప్రభుత్వం దోబూచులాడింది. గిరిజన విశ్వవిద్యాలయ స్థాపనలో కాలయాపన చేసింది. ఉద్దేశపూర్వకంగానే జాప్యం చేస్తోంది. వెనుకబడిన రాయలసీమ, ఉత్తరాంధ్ర జిల్లాలకు ప్రత్యేక నిధులు మూడేళ్లు మాత్రమే ఇచ్చి, తర్వాత నిలిపివేసింది. పోర్టు ఏర్పాటుకూ తిలోదకాలిచ్చింది. ఇలా అనేక అంశాల్లో తెలుగు ప్రజలపట్ల మోడీ సర్కారు ద్వేషపూరితంగా వ్యవహరిస్తోంది. సంకుచిత స్వార్థ రాజకీయ ప్రయోజనాలకు విరుద్ధంగా అభివృద్ధి సాగాలి. అప్పుడే ఉక్కు పరిశ్రమల ఏర్పాటు సాకారం కాగలదు.

# అధికారులు స్పందించండి

.. ఆత్మకూరు : నంద్యాల జిల్లా పాములపాడు మండలం ఎర్ర గూడూరు గ్రామం నందు గల వాటర్ స్కీము పంప్ హౌస్ నుండి పంపిణీ అవుతున్న నీళ్లు పశువులు సహితం త్రాగటానికి పనికిరాని నీళ్లు వీటిని గత మూడు నెలలుగా ఈ ప్రాంతపు ఆర్ డబ్ల్యూ ఎస్ అధికారులు ఈ నీటిని ఆయా గ్రామాలకు పంపిణీ చేయడం ద్వారా కొందరు వాడు కోవటానికి ఉపయోగించుకుంటున్నారు చేతకాని వారు ముసలివారు వీటినే త్రాగటానికి కూడా ఉపయోగించుకుంటున్నారు దీని ద్వారా అనేకులు ఆయా జబ్బులకు గురవుతున్నారు ప్రజల యొక్క మంచినీటి అవసరతను చూసే అధికారులు పశువులు కూడా తాగని మంచి నీటిని అందించాల్సిన అవసరం ఎంతైనా ఉంది ఈ శాఖకు సంబంధించిన అధికారులు జీతాల కోసం చేస్తున్న హైరానా కనీసం కొంచెమైనా ప్రజల గురించి ఆలోచించాల్సిన బాధ్యత ఉంది ఈ పంప్ హౌస్ ను నిర్వహించడానికి ఏ ఈ, డి ఈ, మరియు పై అధికారులు కింది సిబ్బంది ఉన్నారు కానీ కనీసం ఒకసారైనా మనం వదులుతున్న నీరు ఎలాంటివి అనే ఆలోచన లేకుండా ఉన్నారు. పరిసర గ్రామాలలోని బర్రెగొడ్లను సైతం ఆ నీటిలో కడుక్కొని వస్తూ ఉంటే చూస్తూ కూడా అదే నీటిని ఆయా గ్రామాలకు వదలడం ఎంతవరకు సబబు ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్న ఈ అధికారులపై చర్యలు తీసుకోవాలని ఆయా గ్రామాల ప్రజలు , దళిత బీసీ సంఘం నాయకులు రాజు, విజయ్, గిరి, తదితరులు కోరుతున్నారు

# గాజాలో బిస్కెట్ ప్యాకెట్ ధర 2400 రూపాయలు!

ద్రవ్యోల్బణం దుస్థితిపై సోషల్ మీడియా పోస్టు వైరల్ఈ ద్రవ్యోల్బణం సమయంలో భారతదేశంలో 5 రూపాయల బిస్కెట్ ప్రజల ఆకలిని తీరుస్తుంది. అయితే, ప్రపంచంలో 5 రూపాయల బిస్కెట్ ధర 2400 రూపాయలకు చేరుకున్న ప్రదేశం కూడా ఉంది. గాజాకు చెందిన మహ్మద్ జవాద్ సోషల్ మీడియాలో ఈ విషయాన్ని చెప్పడం ఇప్పుడు వైరల్ అవుతోంది.

# షైనింగ్ స్టార్స్ కార్యక్రమం కోసం అన్ని ఏర్పాట్లు చేపట్టాలి

## ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం పూర్తవుతున్న సందర్భంగా చేపట్టాల్సిన కార్యక్రమాలపై దృష్టి పెట్టాలి

## వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్.



అనంతపురం(విజయ సారథి):ఈనెల 9వ తేదీన ప్రతిష్టాత్మకంగా నిర్వహించే షైనింగ్ స్టార్స్ కార్యక్రమం కోసం అన్ని ఏర్పాట్లు చేపట్టాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. శనివారం అనంతపురం నగరంలోని జిల్లా కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుంచి యోగాంధ్ర కార్యక్రమం, షైనింగ్ స్టార్స్ కార్యక్రమం, ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం పూర్తవుతున్న సందర్భంగా చేపట్టాల్సిన కార్యక్రమాలు, తదితర అంశాలపై డిఆర్ఓ, వివిధ శాఖల జిల్లా అధికారులు, ఆర్డీవోలు, నియోజకవర్గ ప్రత్యేక అధికారులు, మండల స్థాయి అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈనెల 9వ తేదీన షైనింగ్ స్టార్స్ కార్యక్రమం కింద 184 మంది 10వ తరగతి విద్యార్థులకు, 35 మంది ఇంటర్ విద్యార్థినీ విద్యార్థులకు ఒక్కొక్కరికి ఒక మెడల్, సర్టిఫికెట్, 20 వేల రూపాయల నగదు చొప్పున అందజేయాలని ఆదేశించారు. జిల్లా కార్యక్రమానికి సంబంధించి వెన్యూ గుర్తించాలని, ఈ కార్యక్రమం కోసం అన్ని రకాల ఏర్పాట్లు చేపట్టాలన్నారు. ఈనెల 8వతేదీన ఆదివారం నగరంలోని శిల్పారామంలో చేపట్టే యోగాంధ్ర కార్యక్రమం కోసం లోటుపాట్లు లేకుండా ఏర్పాట్లు చేసి విజయవంతం చేయాలన్నారు. ఈనెల 12వ తేదీ కొత్త ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం పూర్తవుతున్న సందర్భంగా ఈ నెల 11వ తేదీన వివిధ మౌలిక సదుపాయాలకు సంబంధించిన ప్రారంభోత్సవాలు చేయాలన్నారు. పలు అభివృద్ధి కార్యక్రమాలకు కొత్తగా మంజూరులు ఇచ్చి ప్రారంభోత్సవాలు చేయాలని ఆదేశించారు. స్థానిక ప్రజాప్రతినిధులతో మాట్లాడి ఈ కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. ఆయా శాఖల అధికారులు వారి శాఖల పరిధిలో వివిధ రకాల అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలని, పీఆర్, ఇంజనీరింగ్, ఇతర శాఖల వారు మౌలిక సదుపాయాల ప్రారంభోత్సవంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని, పలు రకాల ఆస్తులను కూడా పంపిణీ చేయాలన్నారు. నియోజకవర్గ ప్రత్యేక అధికారులు ఆయా మండలాలలోని గ్రామాలలో ఫారంపాండ్లు, ఇతర అభివృద్ధి పనులు ప్రారంభించాలని, ప్రాధాన్యత ప్రకారం పనులు చేపట్టాలని ఆదేశించారు. నియోజకవర్గ ప్రత్యేక అధికారులు మీ నియోజకవర్గ స్థాయిలో మండల అధికారులతో సమావేశం ఏర్పాటు చేసుకోవాలని, నియోజకవర్గ స్థాయిలో ఒక కార్యక్రమాన్ని నిర్వహించాలన్నారు. అలాగే ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం పూర్తవుతున్న సందర్భంగా ఈనెల 12వ తేదీ సాయంత్రం 5 నుంచి 8:30 వరకు అమరావతిలో ఒక కార్యక్రమం ఉంటుందని, మంత్రులు, ప్రజా ప్రతినిధులు, డైరెక్టర్లు, జిల్లా అధికారులు అందులో పాల్గొనాలని, ఈ విషయం వారికి తెలియజేయాలన్నారు. జిల్లా అధికారులు టీం అప్రోచ్ తో సమన్వయం చేసుకొని ఆయా కార్యక్రమాలు చేపట్టాలన్నారు. నియోజకవర్గ ప్రత్యేక అధికారులకు మండల స్థాయి అధికారులు సంపూర్ణ సహకారాన్ని అందించాలని ఆదేశించారు.

# ఎమ్మార్పీఎస్,ఎంఎస్పి అనుబంధ సంఘాల నూతన కమిటీలను పూర్తి చెయ్యండి

## పులికుంట్ల గోపి మాదిగ ఎమ్మార్పీఎస్,ఎంఎస్పి,





కర్నూలు జిల్లా ఇన్చార్జ్.వెల్దుర్తి(విజయ సారథి):వెల్దుర్తి మండలంలోని స్థానిక ఎమ్మార్పీఎస్ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు ఈ సమావేశం ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు రెడ్డి పోగు భాస్కర్ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది ఈ విలేకరుల ముఖ్యఅతిథిగా కర్నూలు జిల్లా ఇన్చార్జి పులిగుంట్ల గోపి మాదిగ పాల్గొని మాట్లాడుతూ పద్మశ్రీ అవార్డు గ్రహీత మాన్యశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు మాదిగ రిజర్వేషన్ పోరాట సమితిని స్థాపించి 31 సంవత్సరం పూర్తి చేసుకున్న సందర్భంలో మండలంలోని ప్రతి ఒక్క గ్రామంలో జులై 6వ తేదీ లోపల ప్రతి ఒక్క మాదిగ పల్లెలో జెండా దిమ్మెలను ఏర్పాటు చేసి 7వ తేదీన ఎమ్మార్పీఎస్ జెండా అన్నవిష్కరింపజేసి అనంతరం సభను ఏర్పాటు చేసి ఆ సభకు మన ఉద్యమానికి సహకరించిన ప్రతి ఒక్క కులానికి ధన్యవాదాలు తెలియజేస్తూ ఆ గ్రామ సర్పంచులను ఎంపీటీసీలను ఆహ్వానించి వారికి సన్మానం చేసి గత 30 సంవత్సరాల నుండి ఎమ్మార్పీఎస్ వర్గీకరణ సాధన తోపాటు ఎన్నో హక్కుల కోసం పోరాటం చేస్తూ ఆరోగ్యశ్రీ, వికలాంగుల వితంతువుల పెన్షన్ పెంపు కొరకు చేసిన పోరాటాలను గుర్తు చేసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు.సమాజంలో అట్టడుగు వర్గాల అభివృద్ధి కై మహాజనత పద్మ శ్రీ మందకృష్ణ మాదిగసూచనలతో భవిష్యత్తు కార్యాచరణ మొదలవుతాయని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో కర్నూలు జిల్లా ఇన్చార్జి దుమ్ము వెంకటేశ్వర్లు మాదిగ, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు మాసపోగు బజార్ మాదిగ, ఎం ఈ ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నాయకంటి మద్దయ్య మాదిగ, ఎం ఇ ఎఫ్ సీనియర్ నాయకులు ప్రకాష్ రాజు మాదిగ, ఎం ఈ ఎఫ్ ఉమ్మడి జిల్లా ఇన్చార్జి జి.సుబ్బరాయుడు మాదిగ, ప్రొఫెసర్ మధు మాదిగ, ఎం ఈ ఎఫ్ జనరల్ సెక్రెటరీ శ్రీరాములు మాదిగ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా పినాక ఉచిత శిక్షణ తరగతుల ముగింపు వేడుక

## కార్యక్రమంలో పాల్గొని ప్రసంగించిన కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజు,కల్లూరు తహసీల్దార్ కె.ఆంజనేయులు

కర్నూలు:రాయలసీమలోని 10కేంద్రాలలో ప్రతి సంవత్సరం ఐఆర్ఎస్ అధికారి బి.యాదగిరి గారు మరియు కర్నూలు జిల్లాలో అమిలియో హాస్పిటల్ అధినేత డాక్టర్ లక్ష్మి ప్రసాద్ చాపే గారి ఆధ్వర్యంలో 21రోజులపాటు పూర్తి ఉచితంగా పినాక ఉచిత శిక్షణ తరగతులు గత ఏడు సంవత్సరాలుగా విజయవంతంగా నడుపబడుతున్నాయి అందులో భాగంగా కర్నూలు పినాక సెంటర్(శ్రీలక్ష్మి హైస్కూల్)లో 21రోజులు పూర్తిచేసుకుని శుక్రవారం సాయంత్రం ముగింపు వేడుక కార్యక్రమం ఘనంగా జరిగింది పినాక కోర్స్ డైరెక్టర్,రాయలసీమ విద్యార్థి పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు రవికుమార్ ఆహ్వానం మేరకు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కర్నూలు పార్లమెంటు సభ్యులు శ్రీ.బస్తిపాటి నాగరాజు గారు, కల్లూరు తహసీల్దార్ శ్రీ కె.ఆంజనేయులు గారు పాల్గొని విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు ఈ సందర్భంగా ఎంపీ బస్తిపాటి నాగరాజు గారు మాట్లాడుతూ అనేక ప్రతికూల పరిస్థితుల్లో కూడా మొక్కవోని దీక్షతో సంపూర్ణ ఆత్మవిశ్వాసంతో కర్నూలు ఎంపీ స్థానానికి ప్రయత్నించి పార్టీ జాతీయ అధ్యక్షులు చంద్రబాబు నాయుడు గారి ఆశీస్సులతో ఎంపీ టికెట్ పొందడమేగాక అఖండ విజయం సాధించామని దీనంతటికీ ఆత్మవిశ్వాసం,క్రమశిక్షణ కారణాలని వాటిని పినాకలో విద్యార్థులకు శిక్షణ ఉచితంగా ఇవ్వడమేగాక భోజనం,వసతి సదుపాయాలు కల్పించిన ఐఆర్ఎస్ అధికారి బి.యాదగిరి గారు,డాక్టర్ లక్ష్మి ప్రసాద్ గారు ఆదర్శనీయులని అన్నారు పినాకలో శిక్షణ పొందిన విద్యార్థులు భవిష్యత్తులో గొప్ప స్థాయిలలో ఉండాలని ఆకాంక్షిం చారు.కల్లూరు తహసీల్దార్ కె.ఆంజనేయులు గారు మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో కృషిచేస్తే తప్పకుండా విజేతలవుతారని తమలాంటి పరిస్థితి ఏ విద్యార్థికి రాకూడదన్న ఉద్దేశంతో పదిమందికి విద్యను, జ్ఞానాన్ని పంచుతున్న ఐఆర్ఎస్ అధికారి బి.యాదగిరి గారు,డాక్టర్ లక్ష్మి ప్రసాద్ గారు గొప్ప వ్యక్తులన్నారు.అనంతరం పినాక బృందం ఎంపీ బస్తిపాటి నాగరాజు గారిని, కల్లూరు తహసీల్దార్ ఆంజనేయులు గారిని ఘనంగా సత్కరించారు ఈ కార్యక్రమంలో శ్రీలక్ష్మి హైస్కూల్ డైరెక్టర్ పీ.దీక్షిత్, ప్రజా పరిరక్షణ సమితి వ్యవస్థాపక అధ్యక్షులు అడ్వకేట్ బలరాం,కురువ సంఘం ప్రధాన కార్యదర్శి రంగస్వామి,కె.రామకృష్ణ,గణిత అధ్యాపకులు ఈశ్వరయ్య,మదాసిమదారి కురువ హక్కుల వ్యవస్థాపక అధ్యక్షులు మదాసికురువ సుంకన్న,మదాసి మదారి కురువ సంఘం రాష్ట్ర నాయకులు,గొర్రెల సొసైటి డైరెక్టర్ డాక్టర్ మద్దిలేటి,పినాక అధ్యాపకులు సునితా రోజ్, జాయిస్, స్వర్ణ విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



# జూన్ 09 వ తేదీ ( సోమవారం) ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సల్ సిస్టం)కార్యక్రమం...

## అర్జీల పరిష్కారం సమాచారం కోసం కాల్ సెంటర్ నంబర్ 1100 కు ఫోన్ చేసి కనుక్కోవచ్చు జిల్లా కలెక్టర్ పి రంజిత్ బాషా...

కర్నూలు ,జూన్,07 :- జూన్ 09 వ తేదీ సోమవారం ఉదయం 10 గంటలకు కర్నూలు కలెక్టరేట్ లోని సునయన ఆడిటోరియంలో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సల్ సిస్టం)కార్యక్రమం ద్వారా ప్రజల నుండి వినతులు స్వీకరించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ పి రంజిత్ బాషా శనివారం ఒక ప్రకటనలో తెలిపారు..జిల్లా కేంద్రంతో పాటు అన్ని మండల కేంద్రాల్లో, మునిసిపల్ కార్యాలయాల్లో, డివిజన్ స్థాయిలో కూడ ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సల్ సిస్టం)కార్యక్రమం జరుగుతుందని, ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కలెక్టర్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. అర్జీల పరిష్కారం సమాచారం కోసం 1100 కు ఫోన్ చేయవచ్చుఅర్జీదారులు తమ దరఖాస్తు పరిష్కారం కాకున్నా, పరిష్కారం ఏ దశలో ఉందో సమాచారం తెలుసుకోవడం కోసం కాల్ సెంటర్ నంబర్ 1100 కు ఫోన్ చేసి తెలుసుకోవచ్చని కలెక్టర్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.. అలాగే అర్జీదారులు ఓవవనీబజీఎ.జీజూ.ఐనీల.తిని (మీకోసం డాట్ ఏపీ డాట్ జివో వి డాట్ ఇన్) వెబ్సైట్ లో వారి అర్జీలు నమోదు చేసుకోవచ్చని కలెక్టర్ తెలిపారు.

# కూటమి పాలనలో ఆర్థికస్థితి ఆందోళనకరం

## కాగ్ నివేదికలే ఇందుకు నిదర్శనం

## వైఎస్సార్‌సీపీ అధినేత వైఎస్ జగన్

అమరావతి,జూన్7: చంద్రబాబు కూటమి పాలనలో రాష్ట్ర ఆర్థిక పరిస్థితి తీవ్ర ఆందోళనకరంగా మారిందని వైఎస్సార్‌సీపీ అధినేత వైఎస్ జగన్ అన్నారు. కాగ్ నివేదికలే ఈ విషయాన్ని స్పష్టం చేస్తున్నాయని వైఎస్ జగన్ తెలిపారు. కూటమి ప్రభుత్వం చెప్పేదానికి పూర్తి విరుద్ధంగా కాగ్ నివేదికలు వాస్తవాలను వెల్లడి చేస్తున్నాయని చెప్పారు. వైఎస్సార్‌సీపీ అధినేత వైఎస్ జగన్ తాజాగా కాగ్ నివేదికలను బయటపెట్టారు. వైఎస్ జగన్ ట్విట్టర్ వేదికగా..'రాష్ట్ర ఆర్థిక పరిస్థితి తీవ్ర ఆందోళనకరంగా మారింది. కాగ్ నివేదికలే ఈ విషయాన్ని స్పష్టం చేస్తున్నాయి. గత ఏప్రిల్ నెలలో జీఎస్టీ వసూళ్లు అత్యధికంగా రూ.3,354 కోట్లు- ఉన్నట్లు-గా ప్రభుత్వం ప్రకటన చేసింది. కానీ, ఇది అబద్ధమని కాగ్ నివేదిక వాస్తవ లెక్కలను ప్రకటించింది. 2024 ఏప్రిల్‌తో పోల్చితే 2025 ఏప్రిల్‌లో ప్రభుత్వ ఆదాయం ఏకంగా 24.20 శాతం తగ్గింది.ఈ వాస్తవాలను కాగ్ నివేదిక బయట పెట్టగానే ప్రభుత్వం కుట్రపూరితంగా వ్యవహరించింది. ఏప్రిల్ విషయాలు చెప్పకుండా మే నెలలో జీఎస్టీ ఆదాయాలు రికార్డు స్థాయిలో పెరుగుతాయంటూ ప్రభుత్వం ప్రకటనలు చేస్తుంది. సర్దుబాటు- కారణంగా కేంద్రం నుంచి రావాల్సిన రూ.796 కోట్లు- తగ్గిందనీ, అందువలన జీఎస్టీ ఆదాయాలు తగ్గాయని ప్రకటించింది. నిజానికి సర్దుబాట్లన్నీ లెక్కించిన తర్వాతనే నికర జీఎస్టీని లెక్కగడతారు. కానీ, జీఎస్టీ ఆదాయాల గురించి కాగ్ నిజాలను వెలుగులోకి తేగానే దాన్ని కప్పిపుచ్చేందుకు ప్రభుత్వం ఇలాంటి ప్రకటనలను చేస్తోంది. టీడీపీ ప్రభుత్వం చెప్పేదానికి పూర్తి విరుద్ధంగా కాగ్ నివేదికలు వాస్తవాలను వెల్లడి చేస్తున్నాయి. దాన్ని బట్టి చూస్తే రాష్ట్ర ఆర్థిక పరిస్థితి మందగమనంలో ఉంది. గతేడాదితో పోల్చితే పన్ను ఆదాయాలు 12.21 శాతం తగ్గాయి. పన్నేతర ఆదాయాలు 22.01 శాతం తగ్గాయి. ఇది రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై మరింత ఆందోళన కలిగించే అంశం' అని చెప్పుకొచ్చారు.



PRINTED, EDITED, PUBLISHED AND OWNED BY P.VENKATESWARLU, PRINTED AT PRAVEEN OFFSET PRINTERS, OLD BUSTAND, KURNOOL-518001 AP, PUBLISHED FROM HO.NO.45/403- 10, BHAGATSING NAGAR, KURNOOL AP, Cell : 9700370499, Email : vijayasarathi2010@gmail.com